www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం
12- 8 - 2024

సంపుటి : 20 సంచిక : 332

పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Hyderabad, Vijayawada, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## విషాదం..

Sad News



- ట్రైన్ కింద పడి రైల్వే లైన్‌మెన్.. అతడి ఇద్దరు కూతులు మృతి

**మేడ్చల్, నినాదం:**


మేడ్చల్ జిల్లా మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌడవెల్లిలో అత్యంత విషాదకరమైన ఘటన వెలుగుచూసింది. రైలు ఢీకొని రైల్వే లైన్‌మెన్, అతడి ఇద్దరు కూతుళ్లు ప్రాణాలు కోల్పోయారు. మృతుడి పేరు చెందిన కృష్ణ. మేడ్చల్ పట్టణంలోని రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందినవాడని తెలిసింది. ఇక పిల్లల పేర్లు వర్షిత, వరుణి.వీరిద్దరి రైల్వే ట్రాక్‌పై కూర్చోబెట్టి పనిచేస్తుండగా అదే ట్రాక్ మీదకు ట్రైన్ వచ్చింది.

2

## ప్రభుత్వ భూమిని అమ్మారట... కొన్నారట....

# మెట్‌పల్లిలో బద్దం మాయాజాలం

అన్ని తెలిసినా అధికారుల నిర్లక్ష్యం.



ఆ ప్రభుత్వ స్థలంలో ఓ పెద్ద ఫ్యాక్టరీ కడుతున్నామంటూ గతంలో అక్కడి ప్రజలను పాలకులు నమ్మించారు. దాంతోపాటు మరో కంపెనీ వస్తుందంటూ ప్రజలను ఆశపెట్టారు. అందులో గతంలో చాలావరకు ప్రజలకు స్థలాలను ఇచ్చారు. తీరా ఇప్పుడు ఆ భూమిని ఎవరో అమ్మేశారు.... మరెవరో కొన్నారు.. ప్రస్తుతం ఆ భూమి లో తాజా మాజీ సర్పంచ్ చదును చేస్తున్నాడు. ప్రభుత్వ భూమిని అమ్మిందెవరు.. కొన్నదెవరు.. చదును చేస్తున్నదెవరు? అసలేం జరుగుతున్నది.

**కోరుట్ల, నినాదం న్యూస్**

మెట్‌పల్లి మండలం మెట్లచిట్టాపూర్ గ్రామ శివారులో సర్వే నంబరు 506 లో మెట్టచెరువు ప్రాంతంలో 3.20 ఎకరాల ప్రభుత్వ భూమిని రెండేళ్ల క్రితం ఇథనాల్ కంపెనీ పేరుతో డ్రామాలాడి ఇక్కడ హెలీప్యాడ్ ఏర్పాటు చేస్తారని బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేసారు. భూమి అసలు హక్కుదారులు ఈ భూమి మాది, మా పూర్వీకులది అని చెప్పి వారు సాగు చేసుకోవడానికి ప్రయత్నం చేస్తే అప్పటి గ్రామ సర్పంచ్ , కార్యదర్శి కలిసి మెట్ పల్లి ఎమ్మార్వో, ఎస్సై కి ప్రభుత్వ భూమిని కాపాడండి అని పిర్యాదు చేసారు. అనంతరం ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు కలిసి హరితహారం పేరుతో చెట్లు నాటడం జరిగింది.

2వ పేజిలో..

15న చిరకాల వాంఛ

# నెరవేరబోతోంది

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**


## వైరాలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి పర్యటన

- ఖమ్మం, ఆగస్టు 11 ( నినాదం న్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చేపడుతున్న సీతారాం ప్రాజెక్టు పంప్ హౌస్ ను ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం వైరా కేంద్రంలో విలేకరుల సమావేశం జరిగింది.ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో ఆగస్టు 15న జరిగే వ్యవసాయ రైతు సదస్సు బహి రంగ సభా వేదిక ఏర్పాట్లను భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల రైతుల చిరకాల వాంఛ తీరుతుందన్నారు.

**15న సీతారామ ప్రాజెక్టు పంపు హౌస్‌లు ప్రారంభించనున్న సీఎం**

- గత ప్రభుత్వం 2400 కోట్ల ప్రాజెక్టును 18 వేల కోట్లుగా మార్చారు..
- ఒక్క ఎకరాకు నీరు లేదు
- ఇరిగేషన్ పేరుతో విధ్వంసం
- సీతారామ ప్రాజెక్టు కురాజీవ్ కెనాల్ అనే నామకరణం
- 15న రెండు లక్షల వరకూ మాఫీ



02

## కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే
# అసంపూర్తిగా ప్రాజెక్టులు

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**పలు నియోజకవర్గాల్లో ఇరిగేషన్ ప్రాజెక్టులు అతి త్వరలో పూర్తిచేస్తాం**



2

- నల్గొండ, ఆగష్టు 11,( నినాదం న్యూస్)

కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో ప్రాజెక్టులు పూర్తికాలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. చాలా వెనుకబడ్డ దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని తెలిపారు. డిండి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సాగునీటి ప్రాజెక్టు పనులపై ఆదివారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈభేటీలో ప్రాజెక్ట్‌లకు సంబంధించిన కీలక విషయాలపై మంత్రి ఉత్తమ్ చర్చించారు.ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## దుబాయ్ టు హైదరాబాద్..

**ఎయిర్‌పోర్టులో భారీగా బంగారం సీజ్**



శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీ మొత్తంలో బంగారం పట్టు బడ్డది. సుమారు 1.4 కిలోల బంగారాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బంగారం విలువ సుమారు రూ.కోటి వరకు ఉంటుందని డీఆర్ఐ (డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్) అధికారులు తెలిపారు. దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా.. బంగారం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలిపిన అధికారులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

## నాగార్జునసాగర్‌కి పెరిగిన పర్యాటకుల రద్దీ



ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండకు ఆదివారం పర్యాటకులు పోటెత్తారు. నాగార్జున సాగర్ డ్యాం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం సెలవు కావడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో పర్యాటకులు నాగార్జున సాగర్ డ్యాంకు తరలివచ్చారు. సాగర్ గేట్ల ద్వారా జాలువారే నీటిని వీక్షిస్తున్నారు. అనంతరం శాంతిసిరి, నాగసిరి లాంచీలలో నాగార్జున కొండకు పర్యాటకులు తరలివెళ్లారు.

-నల్గొండ, (నినాదం న్యూస్)

## రేషన్ బియ్యం దందాలో
# ధౌర్జన్యకాండ

**జిల్లానేలుతున్న ఇద్దరు ఖల్ నాయక్‌లు**

**జగిత్యాల జిల్లాలో ఆగని రేషన్ అక్రమాలు**



మల్యాల మండల కేంద్రంలో ఓ ఇంటి ముందు ఉన్న నిల్వను పట్టుకున్న పోలీసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్

- ప్రతీ నెలా రూ.2 కోట్లపైనే వ్యాపారం
- ఒకరు మల్యాల, మరొకరు పూడూరు
- కత్తులతో గస్తీలు, కుక్కలతో బెదిరింపులు
- పాతికేళ్ల వ్యవహారం మాఫియాగా అవతారం
- అధికారుల మామూళ్ల తంతుపై ఆరోపణలు

- ప్రత్యేక ప్రతినిధి, (నినాదం)

ఆపాల్సినవాళ్లకు ఆయుధంలేదు,ఉన్న వాళ్లకు ఆపే అవసరం లేదన్నట్లుగా మారింది జగిత్యాల జిల్లాలోని రేషన్ అక్రమ దందా పరిస్థితి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దుర్వినియోగమవుతున్న ఒక్కో వ్యవస్థపై దృష్టిసారించింది. ఎక్కడికక్కడ కట్టడిచేసి ఆర్థిక క్రమశిక్షణను ఆవిష్కరిస్తోంది. కానీ ప్రభుత్వ లక్ష్యాలు, విధివిధానాలను అమలుచేయాల్సిన కొన్ని శాఖల్లోని కిందిస్థాయి అధికారులు దానికనుగునంగా వ్యవహరించటంలేదు. బాహాటంగా, అంతా తెలిసినా మామూళ్లపై మమకారంతో ఉదాసీనంగా



ఓ ఖల్ నాయక్ వాడే కారు

ఉండిపోతున్నారు. మితిమీరిన రేషన్ అక్రమాలకు అడ్డుకట్టవేసేందుకు, ఇటీవల ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక కార్యాచరణ కొన్నిజిల్లాల్లో సత్ఫలితాన్నిచ్చింది. ఉమ్మడి నల్లగొండ,కరీంనగర్,పెద్దపల్లి మొదలగు కొన్ని జిల్లాల్లో సదరు దందాకు పూర్తిగా ఫుల్ స్టాప్ పడింది. పక్కనే ఉన్న జగిత్యాల జిల్లాలో మాత్రం రేషన్ అక్రమ రవాణా నిరాటంకంగా కొనసాగుతోంది. దానికి గల కారణం,నడిపేదెవరనే పూర్తి సమాచార మున్నా బాధ్యులైన అధికారులు మామూలుగా తీసుకుంటున్నట్లు ఆరోపణలు న్నాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకోసం వందలకోట్లు వెచ్చిస్తుంటే అక్రమాల్లో ఆరితేరిన కొందరు రేషన్ బియ్యం దందాలో భాగంగా ధౌర్జన్యకాం డకు తెగబడుతున్నారు. వివరాలివి....

2

## కోల్‌కతా హత్యాచార ఘటన

**వెలుగులోకి షాకింగ్ వాస్తవాలు!**



2

Kolkata Incident

కోల్‌కతా ట్రెయినీ వైద్యురాలి అత్యాచార ఘటనలో షాకింగ్ విషయాలో వెలుగులోకి వచ్చాయి. బాధితురాలి మృతదేహంపై పలు గాయాలు ఉన్నాయని, ఆమెపై దారుణ దాడి జరిగినట్టు ప్రాథమిక పోస్ట్‌మార్టం నివేదిక తేల్చింది. "ఆమె రెండు కళ్లు, నోటి నుంచి రక్తం కారింది. ముఖం, చేతిగోళ్లపై గాయాలున్నాయని ప్రాథమిక నివేదికలో తేలింది.

## ఎమ్మెల్యే నరేందర్‌పై
# కేసు నమోదు

**మట్టెవాడ,(నినాదం):**

వరంగల్ ఎంజీఎంలో శిశువును కుక్కలు పీక్కుతిన్న ఘటనను నిరసిస్తూ పోలీసుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా దవాఖాన ఎదుట ధర్నా చేసిన మాజీ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో పాటు తొమ్మిది మందిపై మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేశారు.

2



## బండి సంజయ్‌ను ఎర్రగడ్డ ఆస్పత్రిలో చేర్పించాలి..

**రావుల శ్రీధర్ రెడ్డి**



- కేటీఆర్‌ను జైల్లో వేస్తామని మాట్లాడం ఏంటి?
- రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ కలిసి పని చేస్తున్నాయి..
- అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?

2



## ప్రభుత్వంపై ఎమ్మెల్యే కొత్త విమర్శలు

- లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు
- ఏ డిపార్ట్‌మెంట్‌కి నయాపైసా విడుదల కాలేదు
- రోడ్లన్నీ అస్తవ్యస్తం..

**సిద్ధిపేట,ఆగష్టు 11,( నినాదం న్యూస్):**

దుబ్బాక పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కూడా పాల్గొన్నారు. మొత్తం 400 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏ గ్రామానికి వెళ్లినా రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యానని అన్నారు.

2

### ప్రభుత్వ భూమిని అమ్మారట... కొన్నారట....

# మెట్‌పల్లిలో 'బద్దం' మాయాజాలం

**కోరుట్ల, ఆగష్టు 11,( నినాదం న్యూస్):** మెట్‌పల్లి మండలం మెట్లచిట్టాపూర్ గ్రామ శివారులో సర్వే నంబరు 506 లో మెట్టచెరువు ప్రాంతంలో 3.20 ఎకరాల ప్రభుత్వ భూమిని రెండేళ్ల క్రితం ఇథనాల్ కంపెనీ పేరుతో డ్రామాలాడి ఇక్కడ హెలీప్యాడ్ ఏర్పాటు చేస్తారని బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేసారు. భూమి అసలు హక్కుదారులు ఈ భూమి మాది, మా పూర్వీకులది అని చెప్పి వారు సాగు చేసుకోవడానికి ప్రయత్నం చేస్తే అప్పటి గ్రామ సర్పంచ్ , కార్యదర్శి కలిసి మెట్ పల్లి ఎమ్మార్వో, ఎస్సై కి ప్రభుత్వ భూమిని కాపాడండి అని పిర్యాదు చేసారు. అనంతరం ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు కలిసి హరితహారం పేరుతో చెట్లు నాటడం జరిగింది.

**• అన్ని తెలిసినా అధికారుల నిర్లక్ష్యం**



### కట్ చేస్తే !!

స్థానిక ఎమ్మెల్యే నమ్మిన బంటు తాజా మాజీ సర్పంచ్ కొంచెం తెలివిగా.. ఇంకొంచెం జాగ్రత్తగా ఎఎస్ఆర్ తాండాకు చెందిన ఓ షెడ్యూల్ తెగ వ్యక్తిని బినామీగా పెట్టుకుని అదే భూమిని సాగు చేస్తున్నాడు. గమ్మత్తైనా విషయమేమిటంటే ఎవరైతే ఈ భూమి మాది అని చెప్పినారో వారిచేత ఆ బినామీకి ఈ భూమిని ఎకరానికి ఐదు లక్షల ఎనభై వేల రూపాయలకు అమ్మినట్లుగా కాగితాలు రాసుకుని వ్యవహారం నడిపిస్తున్నాడు. నాలుగైదు బ్లేడ్ ట్రాక్టర్లతో భూమిని చదును చేయడం చూసిన గ్రామస్తులు, అసలు విషయం తెలుసుకొని ప్రభుత్వ భూమిని వాళ్లు ఎలా అమ్ముతారు.. ఇతను ఎలా కొంటాడు అని చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై ఊర్లో అందరు చర్చించుకోవడం విమర్శించడం తెలుసుకొని ఈ మాజీ సర్పంచ్ కొత్త డ్రామాకు తెరతీసి సదరు భూమి దగ్గర అమ్మిన వాళ్లను ఉంచి, ఇతను ఎమ్మెల్యే ఇంటి దగ్గర ఉండి వ్యవహారాన్ని నడిపిస్తున్నాడు. ఇక్కడ అసలు విషయం ఏమిటంటే.., వారసులమని చెప్పుకునే వారికి అమ్ముకునే హక్కు లేదు. కొన్న వారి దగ్గర అసలు అంత స్తోమత లేదు. దానికి తోడు వారి దగ్గర అన్ని యంత్రాలు పెట్టి ఆగమేగాల మీద భూమిని చదును చేసేంత సొమ్ము ఎక్కడి నుండి వచ్చిందనేది గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గతంలో ప్రభుత్వం లావాణి పట్టా ద్వారా పేదలు ప్రభుత్వ భూమిలో వ్యవసాయం చేసుకోవడానికి అవకాశం కల్పిస్తే, దానిని ఆసరాగా చేసుకొని ఇప్పుడు ఇలాంటి భూస్వాములు, రాజకీయ నాయకులు అధికారం ఉంది కదా అని ప్రభుత్వ నిబంధనలోని లొసుగులను ఆసరాగా చేసుకుని ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తున్నారు. కాగా గతంలో పేదలకు ఇచ్చిన ఈ గ్రామంలోని 200కు పైగా ఎకరాల ప్రభుత్వ భూమిని ఇథనాల్ ఫ్యాక్టరీలు అని అనంతరం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లు అని పోలీసుల బందోబస్తుతో భూమిని చదును చేసి, స్థానిక ఎమ్మెల్యే తో పాటు కొందరు బిఆర్ఎస్ పెద్దలు కబ్జా చేస్తున్నారంటూ అప్పుడు గ్రామస్తులు ఆందోళనలో చేసి కోర్టును ఆశ్రయించగా ఆ భూమిలో పనులు ఆగిపోయాయి. ఇప్పుడు గతంలో సాగు చేసుకున్న రైతులు తిరిగి ఆ భూమిలో సాగు చేసుకుంటున్నారు. ఆ భూమిలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నామని అనుభవదారులు భూమిని సాగు చేసుకోకుండా చేసి ఇప్పుడు అదే భూమి కబ్జా చేసుకోవడానికి ప్రయత్నం చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. గతంలో ఆ భూమి వారసులకు నోటీసులు ఇచ్చిన అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఈ వ్యవహారంలో కలుగజేసుకుని ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న నాయకుల కబంధ హస్తాల నుండి భూములను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# 15న చిరకాల వాంఛ నెరవేరబోతోంది

### రాష్ట భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి

**ఖమ్మం, ఆగష్టు 11,( నినాదం న్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చేపడుతున్న సీతారాం ప్రాజెక్టు పంప్ హౌస్ ను ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం వైరా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావే0జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో ఆగస్టు 15న జరిగే వ్యవసాయ రైతు సదస్సు బహిరంగ సభా వేదిక ఏర్పాట్లను భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల రైతుల చిరకాల వాంఛ తీరుతుందని అన్నారు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు సాగర్ ఆయుకట్టకు చేరనున్నాయి.

అప్పటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ సాగర్ ప్రాజెక్టు రూపొందించబడింది.గత ప్రభుత్వం అప్పటి 2400 కోట్ల ప్రాజెక్టు ను 18 వేల కోట్లుగా మార్చి ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేకపోయింది. ఇరిగేషన్ పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం చేసింది.

ప్రజల టాక్స్ తో కట్టిన ప్రాజెక్టులలో నిధుల దుర్వినియోగం చేసింది. సీతారామ ప్రాజెక్టు కురాజీవ్ కెనాల్ అనే నామకరణం చేయనున్నాం. రాబోయే రెండేళ్లలో గత ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో గీతలు గిసింది.రాబోయే



రెండేళ్లలో ఎన్ని అడ్డంకులు వచ్చిన ప్రాజెక్టు పూర్తి చేస్తున్నాం.గతంలో బి ఆర్ యస్ ప్రభుత్వం తలా తోక తెలియకుండా కుక్క గోతులు చేసింది. 8 వేలు కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టు ను అస్తవ్యస్తంగా చేసింది. బేషజాలతో గోదావరి ప్రాజెక్టు ను ఎటువంటి చట్ట అనుమతులు లేకుండా చేసింది.67 టీఎంసీల లభ్యతకు ఇప్పుడు ఇందిరమ్మ ప్రభుత్వం అనుమతులు తీసుకువచ్చినది.

గత ప్రభుత్వం ఏడు లక్షల పద్దెనిమిది వేల కోట్లు అప్పులు చేసింది.అప్పులు ఉన్నా ఇబ్బందులు ఎదురవుతున్నా చిత్తశుద్ధి తో హామీలు అమలు చేస్తున్నాం.రైతాంగం కు రూపాయి నుండి లక్ష వరకూ రుణమాఫీ అయింది..ఈ నెల 15న వైరాలో జరిగే రైతు సదస్సులో లక్షన్నర నుండి రెండు లక్షల వరకూ మాఫీ జరుగుతున్నది.నలబై రోజుల్లో రెండు లక్షలు రూపాయలు చేసి చూపెడతాం.పేదల భూములు ధరణి పేరుతో దొరలు దోచుకున్నారు.గత రెవిన్యూ చట్టాన్ని సవరించి ప్రజల మధ్యకు కొత్త రెవిన్యూ చట్టం మీ ముందుకు తెచ్చాము.80 వేలు పుస్తకాలు చదివిన మేధావి మంచి చెబితే మేము స్వాగతిస్తాం.

ఎల్ ఆర్ యస్ విషయంలో సామాన్యులకు ఇబ్బంది లేకుండా క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నాం.

ఎల్ ఆర్ యస్ లో 25 లక్షల అప్లికేషన్ లు పెండింగ్ లో ఉన్నాయి.రేషన్ కార్డుతో పాటు ఆరోగ్యశ్రీ కార్డు అందిస్తామని తెలిపారు.ఆగష్టు 15న సీఎం రేవంత్ రెడ్డి సీతారామ లిఫె ఇరిగేషన్ ప్రాజెక్టు మూడు పంపింగ్ లు అన్ చేస్తారు.ఆ రోజు చారిత్రాత్మక రోజు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో పది లక్షల ఎకరాలు సాగు అవుతుండగా గతంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కి ఎటువంటి అనుమతులు లేవు.

మా ప్రభుత్వం వచ్చిన తరువాత అనుమతులు తీసుకుని వచ్చాం.నెలాఖరులో గోదావరి కి కృష్ణా జలాలు 65టిఎంసిలు కేటాయింపు.నాగార్జునసాగర్ ప్రాజెక్టు కి చివరి భూములుసాగర్ నీళ్ళు రానీ సమయంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు తీసుకుని వచ్చి ఎన్నూర్ ఎన్ఎస్ పి కి అనుసంధానం చేసి లక్షా 70 వేల సాగునీరు అందుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పలు శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# విషాదం..

**మేడ్చల్:, ఆగష్టు 11,( నినాదం న్యూస్):** ఆదివారం అత్యంత విషాదకరమైన ఘటన జరిగింది. అప్పటివరకు నాన్న.. నాన్న అంటూ ఇద్దరు కూతుళ్లు పిలుస్తుంటే ఆ తండ్రి మురిసిపోయాడు. వాళ్ల కబుర్లు వింటూ అలసట లేకుండా పనిచేయసాగాడు. విషాదం.. ప్రమాదవశాత్తూ ట్రైన్ కింద పడి రైల్వే లైన్‌మెన్, అతడి ఇద్దరు కూతులు మృతిమేడ్చల్: ఆదివారం అత్యంత విషాదకరమైన ఘటన జరిగింది. అప్పటివరకు నాన్న.. నాన్న అంటూ ఇద్దరు కూతుళ్లు పిలుస్తుంటే ఆ తండ్రి మురిసిపోయాడు. వాళ్ల కబుర్లు వింటూ అలసట లేకుండా పనిచేయసాగాడు. కానీ ఆ మాటలే తండ్రి, కూతుళ్లకు చివరి మాటలు అయ్యాయి. ఆ క్షణాలే జీవితంలో ఆఖరి గడియలు అయ్యాయి. ముగ్గురూ ఒకేసారి ప్రాణాలు విడిచారు. మేడ్చల్ జిల్లా మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో అత్యంత విషాదకరమైన ఘటన వెలుగుచూసింది. రైలు ఢీకొని రైల్వే లైన్‌మెన్, అతడి ఇద్దరు కూతుళ్లు ప్రాణాలు కోల్పోయారు. మృతుడి పేరు చెందిన కృష్ణ. మేడ్చల్ పట్టణంలోని రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందినవాడని తెలిసింది. ఇక పిల్లల పేర్లు వర్షిత, వరుణి. వీరిద్దరి రైల్వే ట్రాక్‌పై కూర్చోబెట్టి పనిచేస్తుండగా అదే ట్రాక్ మీదకు ట్రైన్ వచ్చింది. పిల్లలను కాపాడేందుకు ప్రయత్నించి కృష్ణ కూడా ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన అందరినీ కలచివేస్తోంది. కృష్ణ రైల్వే లైన్‌మెన్‌గా పని చేస్తున్నాడు.

# బండి సంజయ్‌ను ఎర్రగడ్డ మెంటల్ ఆస్పత్రిలో చేర్పించాలి

### రావుల శ్రీధర్ రెడ్డి



హైదరాబాద్ **ఆగష్టు 11,( నినాదం న్యూస్):**: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బండి సంజయ్ అవగాహన లోపంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో రావుల శ్రీధర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేటీఆర్‌ను జైల్లో వేయాలని సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ చెప్పడం ఏంటని శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్ ఏం తప్పు చేశారని జైల్లో పెడతారు అని నిలదీశారు. గతంలో ఎంపీ హోదాలో మసీదులు తవ్వాలే, శవాలు తవ్వాలే ఇలాంటి పిచ్చి మాటలు మాట్లాడితే పోనీలే అని అనుకున్నాం, కానీ ప్రస్తుతం కేంద్ర మంత్రి హోదాలో ఉండి కూడా కొద్దిగా బుద్ధిజ్ఞానం తెచ్చుకుని మాట్లాడుతారు అనుకుంటే, కేటీఆర్‌ను జైల్లో వేస్తామని మాట్లాడం ఏంటని, ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్‌లో బండి సంజయ్‌ను చేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ కలిసి పని చేస్తున్నాయని రావుల శ్రీధర్ రెడ్డి విమర్శించారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. పదేళ్లు రాష్ట్ర మంత్రిగా కేటీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని.. ఆ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..? అని బండి సంజయ్‌కు శ్రీధర్ రెడ్డి సవాల్ విసిరారు. ఏదో నరేంద్రమోదీ, జైశ్రీరామ్ నినాదం వల్ల సంజయ్‌కు పదవి వచ్చిందని, ఈ పదవితో కేటీఆర్‌ను విమర్శిస్తే మాత్రం సహించేది లేదు అని శ్రీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రేషన్ బియ్యం దందాలో ధౌర్జన్యకాండ

### మాఫియాగా మారిన ఆ ఇద్దరు .....

కరీంనగర్ జిల్లా రేకుర్తికి చెందిన ఓ స్క్రాప్ దుకాణం నిర్వాహకుడు మల్యాల,కొండగట్టు ప్రాంతాలను ఎంచుకుని రేషన్ అక్రమ దందాను మొదలెట్టాడు. సుమారు 25 ఏళ్లుగా పేదల బియ్యం కొల్లగొట్టి సదరు దందాలో కోట్లు గడించాడు. ఆటోలు,ఎక్సల్ బండ్లు,వ్యాన్లు మొదలగు రకాలకు చెందిన సుమారు 60 వాహనాలను దందాకు వాడుతాడు.కర్రలు కత్తులతో కూడిన ఓ 20 మందితో ఊరి శివారుప్రాంతాల్లోని తన అడ్డాల వరకు గస్తీ ఏర్పాటుచేస్తాడు. కొత్తవారెవరైనా అటుగా వస్తే బెదిరించి అవసరమైతే భౌతికదాడులకూ వెనుకాడరు. ఇక వారి ఇళ్లల్లో ఉంచిన దంపులకోసం అధికారులెవరైనా వెలితే వారిపైకి కుక్కల్ని ఉసిగొల్పడమనే సరికొత్తటెక్నిక్ ను వాడుతారు.

ఇక జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరుకు చెందిన మరో డాన్ విధ్వంసమయితే అంతాఇంతా కాదు. అదే స్క్రాప్ దందానుండి వచ్చిన ఇతను సైతం పూడూరు కేంద్రంగా గత పాతికేళ్లుగా ప్రజాపంపిణీని కొల్లగొడుతూనే ఉన్నాడు. పగలంతా తన స్క్రాప్ దుకాణంలో పనిచేసే 8 మందిని రాత్రుళ్లు రేషన్ దందాకు వాడుతాడు. తనతోపాటు



జగిత్యాల జిల్లాలో ఓ మిల్లును తనిఖీ చేస్తున్న సివిల్ సప్లై అధికారులు (ఫైల్ ఫోటో)

తన అల్లుడు,మరో నమ్మిన బంటు కారులో తిరుగుతూ అక్రమంగా సేకరించిన బియ్యం లారీలను ఊరుదాటిస్తారు.

### ఆదాయం చెరోకోటి, 10 లక్షల పైన పంపకాలు .....

ఈ ఇద్దరి వ్యాపారం ఇంత ధర్జాగా సాగటంవెనుక ఓ పెద్ద చిదంబర రహస్యమే ఉంది. ప్రభుత్వ రెండు,మూడు కీలక శాఖలకు చెందిన కింది స్థాయి అధికారులకు వారి వారి హోదాను బట్టి ప్రతీ నెలా టంచనుగా మామూళ్లు ముట్టజెపుతున్న ఆరోపనలున్నాయి. దాంతో సరుకు ఎక్కడ,ఎప్పుడు మారేది స్పష్టంగా తెలిసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తారు. ఈ తంతుపై జిల్లాలో కొందరు బాహాటంగానే మాట్లాడుకోవటం గమనార్హం.

### కలిసొచ్చిన ఎస్కేలు.......

జగిత్యాల,రాజన్న సిరిసిల్ల జిల్లాల్లోని పలు ప్రాంతాలకు సివిల్ సప్లై శాఖ ఎస్కేలు ఉండటంతో ఈ ఇద్దరు ఖల్ నాయక్ లకు కలిసొచ్చినట్లయింది. సమీపంలోని మిల్లర్లు వారి వారి ఇండెంటు ప్రకారం సివిల్ సప్లై వాళ్లకు బియ్యాన్ని అప్పగించాల్సి ఉండగా, ఉన్న బియ్యాన్ని అప్పటికే అమ్ముకోవటంతో కొరత ఏర్పడింది. అది ఈ ఇద్దరు ఖల్ నాయకులకు డిమాండ్ పెంచింది.సేకరించిన బియ్యాన్ని కర్ణాటక,మహారాష్ట్ర వంటి దూరప్రాంతాలకు తీసుకెళ్లాల్సిన పనితప్పింది. స్థానికంగా ఉన్న కొడిమ్యాల, వేములవాడ, కోరుట్లలో గల పలు రైస్ మిల్లులకే ప్రస్తుతం అమ్ముకుంటున్నట్లు తెలిసింది.

## ప్రభుత్వంపై ఎమ్మెల్యే కొత్త విమర్శలు



**సిద్దిపేట, ఆగష్టు 11,( నినాదం న్యూస్):** : దుబ్బాక పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కూడా పాల్గొన్నారు. మొత్తం 400 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏ గ్రామానికి వెళ్లినా రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యానని అన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు డబ్బులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటివరకు రైతులకు కాలువల ద్వారా నీరు ఇచ్చిన పాపాన పోలేదని, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనీయకుంటే చెక్కులు వెనక్కి వెళ్లిపోయాయని కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఏ డిపార్ట్‌మెంట్‌కి వెళ్లినా నయాపైసా విడుదల చేయలేదని అధికారులు చెబుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు.. దుబ్బాక నియోజకవర్గంలో ఈనెల 13 నుంచి 18 వరకు దుబ్బాకలో శ్రీ బాలాజీ దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు సంబంధించి దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కొత్త ప్రభాకర్ రెడ్డిని బాలాజీ దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు కలిశారు. బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు.

### కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం

# అసంపూర్తిగా ప్రాజెక్టులు

**నల్గొండ, ఆగష్టు 11,( నినాదం న్యూస్):**

కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో ప్రాజెక్టులు పూర్తికాలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. చాలా వెనుకబడ్డ దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని తెలిపారు. డిండి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సాగునీటి ప్రాజెక్టు పనులపై ఆదివారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ప్రాజెక్ట్‌లకు సంబంధించిన కీలక విషయాలపై మంత్రి ఉత్తమ్ చర్చించారు. ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ... దేవరకొండ మునుగోడు, మిర్యాలగూడ, నల్గొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో ఇరిగేషన్ ప్రాజెక్టులు హై ప్రియార్టీలో పెట్టి అతి త్వరలో పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. సాంకేతికంగా వచ్చే ఇబ్బందులను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. తాను రాజకీయాల్లో పదవుల్లో ఉన్నా లేకున్నా ఆ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశానని అన్నారు. తాను ఇరిగేషన్ మంత్రిగా ఉండి ఆ పనులు పూర్తి చేయడానికి వందకు వందశాతం సర్వ శక్తులు ఒడ్డిస్తానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## నాగార్జునసాగర్‌కి పెరిగిన పర్యాటకుల రద్దీ

**నల్గొండ, ఆగష్టు 11,( నినాదం న్యూస్):** : ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండకు ఆదివారం పర్యాటకులు పోటెత్తారు. నాగార్జున సాగర్ డ్యాం గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం సెలవు కావడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో పర్యాటకులు నాగార్జున సాగర్ డ్యాంకు తరలివచ్చారు. సాగర్ గేట్ల ద్వారా జాలువారే నీటిని వీక్షిస్తున్నారు. అనంతరం శాంతిసిరి, నాగసిరి లాంచీలలో నాగార్జున కొండకు పర్యాటకులు తరలివెళ్లారు.

రిజర్వాయర్ గేట్ల నుంచి వదులుతున్న కృష్ణమ్మ అందాలను చూస్తూ పర్యాటకులు పరవశిస్తున్నారు. ఒకవైపు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూనే మరోవైపు సాగర్ జలాశయం వద్ద పర్యాటకులు సందడి చేస్తున్నారు. అయితే, నాగార్జునసాగర్‌లో పోలీసులు ఆంక్షలు విధించారు. ఆదివారం కావడంతో సాగర్ అందాలను చూడటానికి పర్యాటకులు పోటెత్తుతుండటంతో ప్రధాన డ్యామ్, పవర్ హౌస్ పరిసరాల్లోకి పర్యాటకులు వెళ్లకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

ఇదిలా ఉంటే.. ప్రజలు అధికంగా వస్తుండటంతో 3 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. ప్రజలు నాగార్జునసాగర్ వద్దకు భారీగా తరలి వస్తున్న ట్రాఫిక్‌ను త్వరగా క్లియర్ చేయడం లేదని పర్యాటకులు విమర్శలు చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేవలం పోలీస్ కుటుంబాలకు, బంధువులకు మాత్రమే పర్యాటక కేంద్రంగా మారిందంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకు సంబంధించిన వాహనాలను పంపించే పనిలోనే సెక్యూరిటీ ఉన్నారని అన్నారు.

వందల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చినప్పటికీ పర్యాటక కేంద్రం దగ్గరకు వెళ్లనివ్వడం లేదని కొంతమంది పర్యాటకులు అసహనం వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రాజెక్టు వద్దకు కేవలం రికమండేషన్ ఉంటేనే వాహనాలు పంపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే పోలీసులు ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని పర్యాటకులు మండిపడుతున్నారు.

కాగా, మీడియాకు కూడా పోలీసులు ఆంక్షలు పెట్టారు. నాగార్జున సాగర్ వద్ద పోలీసుల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వీక్షకులు చెబుతున్నారు. తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అంటున్నారు. మరోవైపు చిన్న పిల్లలతో వచ్చిన వారు ట్రాఫిక్‌లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు ఎండతో మరో వైపు ట్రాఫిక్‌తో పర్యాటకులు చాలా అవస్థలు పడుతున్నారు

## కోల్‌కతా హత్యాచార ఘటన..

### వెలుగులోకి షాకింగ్ వాస్తవాలు!

**కోల్‌కతా, ఆగష్టు 11,( నినాదం న్యూస్):** కోల్‌కతా ట్రెయినీ వైద్యురాలి అత్యాచార ఘటనలో షాకింగ్ విషయాలో వెలుగులోకి వచ్చాయి. బాధితురాలి మృతదేహంపై పలు గాయాలు ఉన్నాయని, ఆమెపై దారుణ దాడి జరిగినట్టు ప్రాథమిక పోస్ట్‌మార్టం నివేదిక తేల్చింది. "ఆమె రెండు కళ్లు, నోటి నుంచి రక్తం కారింది. ముఖం, చేతిగోళ్లపై గాయాలున్నాయి. మర్మాంగాల నుంచి రక్తస్రావం జరిగినట్టు ప్రాథమిక నివేదికలో తేలింది. బాధితురాలిది ఆత్మహత్య కాదని ప్రాథమిక నివేదిక తేల్చింది .''ఇది కచ్చితంగా సూసైడ్ కేసు కాదు. లైంగిక దాడి తరువాత హత్య జరిగింది." అని పోలీసు అధికారి ఒకరు తేల్చారు. 'ఆమె మెడ ఎముకలు కూడా పలు చోట్ల విరిగిపోయాయి. బాధితురాలి గొంతును పట్టి ఊపిరాడకుండా చేసి ఉండొచ్చు" అని మరో పోలీసు అధికారి పేర్కొన్నారు.బాధితురాలు ఛాతి వైద్యంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థిగా ఉన్నారు. ఘటన జరిగిన రోజు రాత్రి ఆమె నైట్ డ్యూటీ చేశారు. శుక్రవారం కాలేజీ సెమినార్ హాల్‌లో బాధితురాలి మృతదేహం లభించింది. "తన జూనియర్స్‌తో కలిసి ఆ రాత్రి ఆమె భోజనం చేసింది. రెస్ట్ తీసుకునేందుకు ప్రత్యేక ఆన్‌కాల్ రూం ఏదీ లేకపోవడంతో ఆమె సెమినార్ హాల్‌లోకి వెళ్లిందని" ఆసుపత్రిలోని డాక్టర్ ఒకరు మీడియాకు తెలిపారు. కాగా, నిందితుడు వాలంటీర్‌గా పనిచేస్తున్నట్టు మీడియాలో వస్తున్న కథనాలపై పోలీసులు స్పందించలేదు. ఘటనాస్థలంలో లభించిన బ్లూటూత్ హెడ్‌సెట్ సాయంతో పోలీసులు నిందితుడి ఆచూకీ కనుక్కున్నట్టు తెలిసింది. ఈ ఘటనతో పశ్చిమ బెంగాల్‌ను నిరసనలు మిన్నంటాయి. వైద్యులు, వైద్య విద్యార్థుల నిరసనలకు దిగారు. ఘటనపై ఏ ప్రభుత్వ సంస్థ దర్యాప్తు చేసినా తమకు అభ్యంతరం లేదని అధికార టీఎంసీ ప్రకటించింది. ఇలాంటి ఘటనల్లో నిందితులకు మరణ శిక్ష విధించాలి లేదా ఎన్‌కౌంటర్ చేయాలని టీఎంసీ జనరల్ సెక్రెటరీ అభిషేక్ బెనర్జీ వ్యాఖ్యానించారు. ఇలాంటి నిందితులపై తక్షణ చర్యలు తీసుకునేందుకు కేంద్రం ఓ ఆర్డినెన్స్ తీసుకురావాలని అన్నారు.

## ఎమ్మెల్యే నరేందర్‌పై కేసు నమోదు



మట్టెవాడ, **ఆగష్టు 11,( నినాదం న్యూస్):** : వరంగల్ ఎంజీఎంలో శిశువును కుక్కలు పీక్కుతిన్న ఘటనను నిరసిస్తూ పోలీసుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా దవాఖాన ఎదుట ధర్నా చేసిన మాజీ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తోపాటు తొమ్మిది మందిపై మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేశారు.

మట్టెవాడ సీఐ గోపి తెలిపిన వివరాల ప్రకారం.. మూడురోజుల క్రితం ఎంజీఎంలో శిశువును కుక్కలు పీక్కుతింటున్న ఘటనను నిరసిస్తూ శనివారం మాజీ ఎమ్మెల్యే నరేందర్ తన కార్యకర్తలతో ఆసుపత్రి గేటు ఎదుట ధర్నా చేశారు. పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా మాజీ ఎమ్మెల్యేతోపాటు 34వ డివిజన్ కార్పొరేటర్ కుమారస్వామి, రవి, కొంగ రాజేందర్, ఎలగంటి సతీశ్, ఎలగంటి మధు, సీతారాం, బజ్జూరి వాసు, తోట స్రవంతిలపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. ప్రజలు, నాయకులు ఎవరైనా నిరసన, ధర్నాకు చేసుకోవాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. లేకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

నినాదం
సోమవారం | తెలంగాణ
12.8.2024
www.ninadam.co.in

# విష జ్వరాలకు అల్లాడుతున్న పల్లెలు

- అనంతగిరి మండలంలో పెరుగుతున్న జ్వరపీడితులు
- విజృంభిస్తున్న విషజ్వరాలు
- కిక్కిరిస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు
- ప్రత్యేక అధికారుల పాలనలో పల్లెల్లో అస్తవ్యస్తంగా పారిశుధ్యం
- మంచం పట్టిన అమీనాబాద్, వాయల సింగారం, గ్రామాలు



**కోదాడ, ఆగస్టు 11(నినాదం న్యూస్):** వాతావరణంలో మార్పులు.. ఓ వైపున వర్షాలు.. అనంతగిరి మండలంలో భారీగా ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. దగ్గు, జలుబు, తలనొప్పి, నీరసం, ఒళ్లనొప్పులు, వాంతులు, విరేచనాలు, వీడని జ్వరం తదితర లక్షణాలతో ప్రజలు ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు. ఈ లక్షణాలన్నీ డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులకు దగ్గరగా ఉండడంతో ప్రజలు ఆందో ళన చెందుతున్నారు. ప్రతి ఇంటా జ్వరపీడితులు వుంటున్నారు. ఇంట్లో ఒకరికి జ్వరం వస్తే చాలు.. అందరినీ చుట్టుముట్టేస్తోంది. మొదటి మూడురోజులు స్థానిక ఆర్ఎంపీల వద్ద చికిత్స తీసుకున్నా తగ్గకపోవటంతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి రక్తపరీక్షలు చేయించుకుంటు న్నారు. వీరిలో ఎక్కువమంది జ్వర లక్షణాలు తగ్గినప్పటికీ నీరసంతో వారంరోజుల పాటు కదల్లేని స్థితిలో ఉన్నంటున్నారు.

**మంచం పట్టిన... వాయిల సింగారం అమీనాబాద్ గ్రామాలు...** అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగారం, అమీనాబాద్ గ్రామలలో విష జ్వరాలు సోకి ప్రైవేట్ ఆసుపత్రుల బాట పట్టారు.వీరికి డెంగ్యూ సోకిందని ప్రైవేటు దవఖాన వైద్యులు చెప్పడంతో ఒక్కొక్కరు వేల రూపాయలు వెచ్చించి వైద్యం చేయించుకుంటున్నామని బాధితులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. కొంతమంది బాదితులు ఖమ్మం ప్రవేట్ పాఠశాలలో, మరి కొంతమంది కోదాడ ప్రైవేట్వైద్యశాలల్లో పదివేల నుండి 50 వేల వరకు డబ్బు కట్టి చికిత్స పొందుతున్నామని ఆవేదన వ్యక్తపరిచారు. వాయల సింగారంలో ఇంటికి ఒక్కరు జ్వర బాధితులు ఉన్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు ఇదిలా ఉండగా ఆదివారం వాయిల సింగారం గ్రామంలో నలుగురు ఒకేసారి మృతి చెందారు. మృతి చెందిన వారు నలుగురు కూడా వేరువేరు కారణాలతో మృతి చెందారు. కానీ గ్రామస్తులు విష జ్వరాలు ప్రబలి మృతి చెందారని ఒక అపోహ మాత్రం బలంగా వినిపిస్తుంది. దీంతో ప్రజల భయాందోళనకు గురి అవుతున్నారు. ఇంత విష జ్వరాలు ప్రబులుతున్నప్పటికీ కూడా ప్రభుత్వంగానే అధికారులు కానీ ప్రత్యేకమైన వైద్య క్యాంపులు ఏర్పాటు చేయకపోవడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పల్లెల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

**పల్లెల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం...** పల్లెల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ప్రజా ప్రతినిధుల పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన రావడంతో పల్లెలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఇతర శాఖలకు సంబంధించిన అధికారులను ఆయా గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా నియమించడంతో వారు తమ శాఖ పనులు చక్కబెట్టడంతో పాటు తమకు ఇచ్చిన గ్రామాల పనులు చక్కబెట్టడం తలకు మించిన భారంగా మారింది.

దీంతో వారు గ్రామాలకు రాకుండానే సంబంధిత కార్యదర్శులు సిబ్బందితో పనులను చేయిస్తున్నారు. గ్రామపంచాయతీలలో నిధులు లేకపోవడంతో ప్రత్యేక అధికారులు సైతం గ్రామపంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి తీసుకురావడం లేదు. ఏ పని చేయాలన్నా డబ్బులతో ముడిపడి ఉండటంతో వారు కూడా చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారు. దీంతో గ్రామాలు అపరిశుభ్రంగా మారాయి. అసలే వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దీంతో ప్రజలు జబ్బుల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాలలో అస్తవ్యస్తంగా మారిన పారిశుద్ధ్యం పై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## మాజీ విదేశాంగ మంత్రి నట్వర్ సింగ్ కన్నుమూత



మాజీ విదేశాంగ శాఖ మంత్రి కే నట్వర్ సింగ్ (93) సుదీర్ఘకాలం అనారోగ్యంతో బాధపడుతూ శనివారం పొద్దుపోయిన తర్వాత మృతి చెందారు. రాజస్థాన్ లోని భరత్ పూర్ లో 1931లో జన్మించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నట్వర్ సింగ్ ను 1984లోనే కేంద్ర ప్రభుత్వం పద్మ భూషణ్ పురస్కారంతో గౌరవించింది. యూపీఏ తొలి విడుత ప్రభుత్వంలో విదేశాంగ శాఖ మంత్రిగా పని చేసిన నట్వర్ సింగ్, పాకిస్థాన్ లో భారత్ రాయబారిగా, పలు దేశాల దౌత్యవేత్తగా పని చేశారు. 1966-71 మధ్య మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కార్యాలయంలో సివిల్ సర్వీసెస్ అధికారిగా పని చేశారు. 1980వ దశకంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నట్వర్ సింగ్.. రాజీవ్ గాంధీ మంత్రివర్గంలో మంత్రిగా పని చేశారు. నట్వర్ సింగ్ మరణాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు రణ్ దీప్ సింగ్ సూర్జేవాలా ధృవీకరించారు. నట్వర్ సింగ్ మరణంతో ఆయన కుటుంబానికి దేవుడు శక్తిని ప్రసాదించాలని కోరుతున్నట్లు 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. నట్వర్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. 2004-05 మధ్య మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో విదేశాంగ శాఖ మంత్రిగా నట్వర్ సింగ్ పని చేశారు. 2005లో కేంద్ర క్యాబినెట్ మంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత 2008లో కాంగ్రెస్ పార్టీ నుంచి వైదొలిగారు. సద్దాం హుస్సేన్ ఆయిల్ ఫర్ ఫుడ్ స్కాంలో ఆయన, ఆయన కొడుకు లబ్ధి పొందారన్న వోల్కర్ నివేదికతో నట్వర్ సింగ్ కు, కాంగ్రెస్ పార్టీకి మధ్య దూరం పెరిగింది. 'నెహ్రూ వారసత్వం- చిరస్మరణీయ నివాళి', 'మై చైనా డైరీ 1956-88' అనే పుస్తకాలతోపాటు 'వన్ లైఫ్ ఈజ్ నాట్ ఎనఫ్' అనే తన జీవిత చరిత్రనూ నట్వర్ సింగ్ రాశారు.

## యాదగిరిగుట్టలో స్నాన సంకల్పానికి శ్రీకారం



**యాదగిరిగుట్ట :** శ్రావణ మాసం మొదటి ఆదివారంతోపాటు స్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం పురస్కరించుకుని యాదగిరిగుట్ట దేవస్థానంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చేతుల మీదుగా స్నాన సంకల్పానికి శ్రీకారం చుట్టి అఖండ దీపారాధన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్వామివారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రంలో భాగంగా దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే సామూహిక గిరిప్రదక్షిణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి ప్రధానాలయంతోపాటు అనుబంధ పాతగుట్ట (పూర్వగిరి) ఆలయంలో ఆదివారం స్వాతినక్షత్ర పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అష్టోత్తర శతఘటాభిషేకం వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసం తొలి ఆదివారం సెలవు కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తిరు మాఢవీధులు, క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లు, ప్రసాద విక్రయశాల, లక్ష్మీపుష్కరిణి, కల్యాణకట్ట, శివాలయం, శ్రీవారి మెట్ల మార్గం భక్తులతో సందడిగా మారాయి.

## మోదీ, సెబీ చీఫ్ సమగ్రతను దెబ్బతీసిన హిండెన్‌బర్గ్ నివేదిక : సుప్రియా శ్రీనటే



**హిండెన్‌బర్గ్:** హిండెన్‌బర్గ్ తాజా నివేదిక ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ నివేదిక సెబీ చీఫ్, ప్రధాని నరేంద్ర మోదీ సమగ్రతను దెబ్బతీసిందని కాంగ్రెస్ నేత సుప్రియా శ్రీనటే అన్నారు. ఈ కుంభకోణంలో అదానీ ప్రమేయం ఉన్నందునే అదానీ వ్యవహారంపై దర్యాప్తు జరపడం లేదా అని ఆమె ప్రశ్నించారు. సుప్రీంకోర్టు నుంచి పలుమార్లు ఆదేశాలు జారీ అయినప్పటికీ సెబీ చురుకుగా దర్యాప్తు చేపట్టడం లేదని ఆరోపించారు. ఇది పారదర్శకతపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నదని, నేరపూరిత కుట్ర కాక ఇది మరేమిటని ఆమె నిలదీశారు. మరోవైపు అదానీ గ్రూప్‌పై ఏడాదిన్నర కిందట సంచలన ఆరోపణలు చేసిన మార్కెట్ రీసెర్చి కంపెనీ హిండెన్‌బర్గ్ తాజా ఆరోపణలు కలకం రేపుతున్నాయి. అదానీ గ్రూప్ అక్రమంగా నిధుల మళ్లింపునకు ఉపయోగించిన విదేశీ ఫండ్లలో సెబీ చీఫ్ మాధవి పురి బుచ్, ఆమె భర్త ధవళ్ బుచ్‌కు వాటాలున్నాయని లేటెస్ట్ రిపోర్ట్‌లో పేర్కొనడం దుమారం రేపుతోంది. కాగా హిండెన్‌బర్గ్ నివేదికపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా భగ్గుమన్నారు. గ్వాలియర్‌లో కేంద్ర మంత్రి ఆదివారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నదని, దేశంలో అరాచకం వ్యాప్తి చేయడమే ఆ పార్టీ పనిగా పెట్టుకుందని దుయ్యబట్టారు. వివాదాస్పద వ్యవహారాల్లో దేశం నలిగిపోవాలని మాత్రమే ఆ పార్టీ కోరుకుంటుందని మండిపడ్డారు.

## కార్పొరేట్, రాజకీయ వర్గాల్లో హిండెన్‌బర్గ్ నివేదిక ప్రకంపనలు

సమ్‌థింగ్‌బిగ్ సూన్ ఇండియా' అంటూ భారత స్టాక్‌మార్కెట్ ఇన్‌వెస్టర్స్‌లో గుబులు రేపిన హిండెన్?బర్గ్.. సంచలన ప్రకటన చేసింది. గతేడాది అదానీ గ్రూప్‌పై సంచలన నివేదిక విడుదల చేసి.. ఆ కంపెనీ షేర్లు భారీగా పతనమవడానికి కారణమైన హిండెన్‌బర్గ్.. ఇప్పుడు ఏకంగా సెబీ చీఫ్ మాధబి పురి బచ్‌తో పాటుఆమె భర్తపై సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ స్టాక్స్‌ని ఆర్టిఫీషియల్‌గా పెంచేందుకు ఉపయోగించిన మారిషస్‌అఫ్‌షోర్ ఫండ్స్‌లో మాధబి, ధవల్?బచ్‌కు వాటాలు ఉన్నాయంటూ తాజాగా నివేదిక ఇచ్చింది. అదానీ సోదరుడు వినోద్ అదానీ పెట్టుబడులు పెట్టిన సంస్థల్లో సెబీ చీఫ్ మాధబి పురి, ఆమె భర్త ధవల్ కూడా పెట్టుబడులు పెట్టారని ఆరోపించింది. సెబీ చైర్‌పర్సన్‌గా మాధబి బాధ్యతలు చేపట్టడానికి కొన్నిరోజుల ముందు, అంటే 2017 మార్చి 22న ఆమె భర్త ధవల్ మారిషస్‌ను సంప్రదించినట్లు హిండెన్‌బర్గ్ తాజాగా ఆరోపించింది. గ్లోబల్ డైనమిక్ ఆపర్చునిటీస్ ఫండ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ట్రైడెంట్ ట్రస్ట్ అనే మారిషస్ ఫండ్ అడ్మినిస్ట్రేటర్‌ను ధవల్ సంప్రదించినట్లు- హిండెన్‌బర్గ్ ఆరోపించింది. తన భార్య పేరుమీద ఉన్న ఆస్తులను బదలాయించి, వాటికి తానే ఆథరైజ్డ్ పర్సన్‌గా ఉంటానంటూ ధవల్ చెప్పారన్న అంశాన్ని హిండెన్‌బర్గ్ తెరమీదకు తెచ్చింది. మారిషస్ సంస్థలో ధవల్ పెట్టుబడుల నికర విలువ 10 మిలియన్ డాలర్లు, అంటే 83 కోట్ల రూపాయలని హిండెన్‌బర్గ్ చెబుతోంది. అదానీ గ్రూప్‌పై సరిగా విచారణ చేయకపోవడానికి కూడా ఇదే కారణమంటూ హిండెన్‌బర్గ్ ఆరోపించింది. ఈ ఆరోపణలే ఇప్పుడు ప్రకంపనలు పుట్టిస్తున్నాయి. ఆరోపణల్లో వాస్తవం లేదంటున్న సెబీ చీఫ్ దంపతులు అయితే హిండెన్‌బర్గ్ ఆరోపణలను సెబీ చైర్‌పర్సన్ మాధబి పురి, ఆమె భర్త ధవల్ తోసిపుచ్చారు. ఈ ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదు. అవన్నీ నిరాధారమని ప్రకటన విడుదల చేశారు. తమ జీవితం తెరిచిన పుస్తకమనీ.. ఆర్థిక వ్యవహారాల వివరాలను ఎప్పటికప్పుడు సెబీకి ఇస్తూనే ఉన్నట్టు చెప్పుకొచ్చారు. ఏ సంస్థ కోరినా ఆ వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. హిండెన్‌బర్గ్ లేవనెత్తిన అంశాలతో తమకు సంబంధం లేదని గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ తెలిపింది. సెబీ చీఫ్‌తోనూ, ఆమె భర్తతోనూ తమకు ఎలాంటి వ్యాపారపరమైన సంబంధం లేదని గౌతమ్ అదానీ గ్రూప్ తెలిపారు. నియంత్రణ సంస్థల నిబంధనల ప్రకారం తాము పారదర్శక విధానాలను అవలంబిస్తున్నట్లు అదానీ గ్రూప్ స్పష్టం చేసింది. జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ ఇక రాజకీయపక్షాలు సైతం ఈ వివాదంలోకి ఎంటరయ్యాయి. హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ చేత విచారణ జరిపించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. సెబీ వంటి సంస్థల విశ్వసనీయతను కాపాడాలంటే జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారి కోరారు. మోదీ రాజీనామా చేయాలని ఆప్ డిమాండ్ ఇక ఆమ్ ఆద్మీ అయితే.. ఏకంగా ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. హిండెన్‌బర్గ్ రెండు నివేదికలతో.. సెబీకి, అదానీకి మధ్య లింకులు ఉన్నాయని ఆ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. ఈ దర్యాప్తు ఎక్కడికి వెళుతుందో చెప్పలేమని సెబీ అనడాన్ని ఆమ్‌ఆద్మీ ఎంపీ సంజయ్‌సింగ్ తప్పుబట్టారు.

# పోల'వరం'.. మాకు శాపం

## ఒడిశాలో బీజేడీ కొత్త రాగం


ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడిగా పేరొందిన పోలవరం బహుళార్థసాధక ప్రాజెక్టుపై ఒడిశాలోని బిజూ జనతా దళ్ కొత్త రాగం అందుకుంది. ఏపీలో నిర్మించే ఈ ప్రాజెక్టు ముంపు ప్రాంతం తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో విస్తరించి ఉంది. దీనిపై సర్వోన్నత న్యాయస్థానంలో వ్యాజ్యాలు కొన్ని పెండింగులో ఉన్నాయి. ముంపు ప్రాంతాలకు 2014 నాటి భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం, పునరావాసం అందించాలని ఒక రాష్ట్రం డిమాండ్ చేయగా.. మరో రాష్ట్రం పూర్తిగా ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకించింది. ఇంకో రాష్ట్రం ప్రాజెక్టు నిర్మాణంపై తమకు అభ్యంతరం లేదని, అయితే ప్రాజెక్టు ఎత్తును పరిమితం చేసి ముంపు పరిధిని తగ్గించాలని డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఆయా రాష్ట్రాల డిమాండ్ల సంగతెలా ఉన్నా ఇప్పుడు ఒడిశాలో భారతీయ జనతా పార్టీ ని ఇరకాటంలో పెట్టేందుకు బిజూ జనతా దళ్ పోలవరం అంశాన్ని ఆయుధంగా మలచుకుంటోంది. రెండున్నర దశాబ్దాలుగా ఒడిశా రాష్ట్రాన్ని పరిపాలించిన నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతా దళ్ , కొద్ది నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అటు అసెంబ్లీ, ఇటు లోక్‌సభలో ఓటమి పాలైంది. అప్పటి వరకు కేంద్రంలో ఎవరు అధికారంలో ఉంటే వారితో సన్నిహితంగా ఉంటూ నెట్టుకొచ్చిన బీజేడీ నాయకత్వం, రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత బీజేపీని ఇరకాటంలో పెట్టే ప్రయత్నాలు మొదలుపెట్టింది. తద్వారా రాష్ట్రంలో తాము కోల్పోయిన పట్టు తిరిగి సాధించాలని చూస్తోంది. లేదంటే ఒడిశాలో బీజేపీకి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ మళ్లీ పుంజుకునే అవకాశాలు లేకపోలేదు. అందుకే.. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీని లక్ష్యంగా చేసుకుంది. నిన్న మొన్నటి ఎన్నికల్లో ఓటమిపాలయ్యే వరకు బీజేడీని అనధికార ఎన్డీఏ (%చీణాూ%) మిత్రపక్షంగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణించేవారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక బిల్లులు, విప్లవాత్మక నిర్ణయాలకు నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీ బేషరతుగా మద్దతు తెలుపుతూ వచ్చింది. కానీ చివరకు ఆ బీజేపీ చేతిలోనే ఓటమిపాలై అధికార పీఠాన్ని కోల్పోవాల్సి వచ్చింది. దీంతో ఇప్పటికైనా మేల్కొనకపోతే రాష్ట్రంలో పార్టీ పూర్తిగా తుడుచిపెట్టుకుపోవడం ఖాయమని అధినేత నవీన్ పట్నాయక్ గ్రహించినట్టున్నారు. ఏ కాస్త అవకాశం ఇచ్చినా.. కాంగ్రెస్ మళ్లీ ఊపిరి పోసుకుంటుందని అంచనా వేశారు. అందుకే బీజేపీని టార్గెట్ చేస్తూ రాష్ట్రంలో రాజకీయ ప్రత్యర్థి స్థానాన్ని పదిలం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించిన పోలవరం ప్రాజెక్టునే ఇందుకు ఆయుధంగా ఎంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు జరిపిన కేటాయింపులపై దేశవ్యాప్తంగా విపక్షాలు విమర్శలు సంధిస్తున్న తరుణంలో.. పోలవరం ప్రాజెక్టు ద్వారా ఒడిశా ప్రజలకు జరుగుతున్న నష్టంపై ఉద్యమించాలని పట్నాయక్ నిర్ణయించారు. ఆ మేరకు తన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**పోలవరం ఆదివాసీలకు శాపం...** పోల'వరం' ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 'వర'ప్రదాయిని కావొచ్చేమో కానీ ఒడిశా ప్రజలకు మాత్రం అదొక శాపమని బీజేడీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కారణంగా మల్కన్‌గిరి జిల్లాలో ఎక్కువ భాగం ముంపునకు గురికానుంది. అందుకే ఒడిశా రాష్ట్రం ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో దావా వేసింది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బీజేపీ భాగస్వామిగా ఉంది. ఈ క్రమంలో ముంపు అంశంపై బీజేపీ అనుసరించే వైఖరి ఏదో ఒక రాష్ట్రంలో నష్టం కల్గించే ప్రమాదం ఉంది. ఇప్పటికే బీజేపీని "ఒడిశా వ్యతిరేక", "ఆదివాసి వ్యతిరేక" పార్టీగా చిత్రీకరిస్తూ బీజేడీ విస్తృతంగా ప్రచారం చేస్తోంది. రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిన తర్వాత తన మొదటి రాజకీయ కార్యక్రమంలో భాగంగా బీజేడీ మల్కన్‌గిరిలోని పోలవరం ప్రాజెక్టు కారణంగా మునిగిపోయే ప్రాంతాలకు ప్రతినిధి బృందాన్ని పంపింది. పోలవరం ప్రాజెక్టు ఆమోదిత డిజైన్ ప్రకారం నిర్మాణం పూర్తయితే.. మోటు తహసీల్‌లోని కనీసం 25 గ్రామాలు పూర్తిగా మునిగిపోతాయి. మల్కన్‌గిరి జిల్లాలో మొత్తం 7,656 హెక్టార్ల వ్యవసాయ భూమి, అటవీ భూములు ముంపునకు గురవుతుంది. మల్కన్‌గిరిని సందర్శించిన బృందంలో భాగమైన బిజెడి సీనియర్ నాయకుడు సబ్యసాచి నాయక్ మాట్లాడుతూ ఒడిశాలో పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రభావంపై సరైన అధ్యయనం జరగలేదని అన్నారు. "మేము ప్రభావితమయ్యే అనేక గ్రామాలను సందర్శించాము. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే కేంద్రం నిర్ణయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు" అని నాయక్ వ్యాఖ్యానించారు. బీజేడీ రాజ్యసభ సభ్యురాలు సులతా దేవ్ ఈ అంశాన్ని సభలో లేవనెత్తారు. "ప్రాజెక్ట్ అమలు కారణంగా గిరిజన గ్రామాలతో సహా మొత్తం 162 గ్రామాలు మునిగిపోతాయి. గిరిజన సంక్షేమం గురించి ఇంతగా అరిచిన బీజేపీ ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉంది? ఒడిశాలో జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా బీజేడీ పోరాటం కొనసాగిస్తుంది" అని దేవ్ అన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు చాలా కాలంగా కొనసాగుతున్నాయి. దీనికి 2005లో పర్యావరణ అనుమతులు లభించగా, కేంద్రం 2014 మేలో జాతీయ ప్రాజెక్టుగా గుర్తించింది.



ప్రాజెక్ట్ ప్రారంభం నుండి బీజేడీ అభ్యంతరాలను లేవనెత్తుతూ వచ్చింది. అనేక వేదికలపై తమ నిరసన, వ్యతిరేకత వ్యక్తం చేసింది. 2007లో ఒడిశా ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేసింది. అయితే 2014లో కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒడిశా అభ్యంతరాలు కేవలం లేఖల రాతకే పరిమితమయ్యాయి. ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ.. బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్ ముఖ్యమంత్రి హోదాలో ప్రధానమంత్రికి పలుమార్లు లేఖలు రాశారు. 2018 జూన్‌లో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గోదావరి జల వివాద ట్రిబ్యునల్‌ను ఉల్లంఘించిందని, మల్కన్‌గిరిలో బ్యాక్ వాటర్ విస్తీర్ణాన్ని డిజైన్ సరిగ్గా అంచనా వేయలేదని పట్నాయక్ మోదీకి లేఖ రాశారు. అధికార బీజేపీ పోలవరం ప్రాజెక్టు కారణంగా రెండు రాష్ట్రాల్లో నెలకొన్న సంక్లిష్ట పరిస్థితిని అంచనా వేసుకుంది. నీతి ఆయోగ్ సమావేశానికి ఇటీవల ఢిల్లీకి వచ్చిన ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ, ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత తాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశానని, రాష్ట్ర సమస్యలపై చర్చించడానికి, సామరస్య పరిష్కారం కనుగొనడానికి అధికారుల స్థాయితో పాటు సీఎం స్థాయి సమావేశాలను ప్రతిపాదించానని చెప్పారు. మరోవైపు బీజేడీ చేస్తున్న ప్రచారాన్ని ఒడిశా బీజేపీ నేతలు తిప్పికొట్టే ప్రయత్నం చేస్తున్నారు. రెండున్నర దశాబ్దాలుగా అధికారంలో ఉన్న బీజేడీ ఈ అంశంపై గాఢ నిద్రలో ఉందని ఎద్దేవా చేశారు. ఒడిశా ప్రయోజనాలు కాపాడ్డానికి ఇన్నేళ్లుగా ఏమీ చేయలేదని మండిపడ్డారు. తీరా ఇప్పుడు ఓడిపోయాక అన్నీ గుర్తుకొచ్చాయని విమర్శించారు. విమర్శలు, ప్రతివిమర్శల సంగతెలా ఉన్నా.. ఈ అంశంపై అందరికీ ఆమోదయోగ్య సామరస్య పరిష్కారం కనుక్కోవాల్సిన అనివార్యత బీజేపీకి ఏర్పడింది. లేదంటే అటు ఒడిశాలో.. ఇటు ఆంధ్రప్రదేశ్‌లో ఆ పార్టీకి పోల'వరం' ఒక శాపంగా మారే ప్రమాదం పొంచి ఉంది.

# నాగార్జున సాగర్‌లో పర్యాటకులకు తప్పని నిరాశ...



నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లో కృష్ణానది హొయలను చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. దీంతో సాగర్ పరిసరాలన్నీ కిటకిటలాడాయి. ఎన్నో ఆశలతో ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్?కు వచ్చిన పర్యాటకులకు మాత్రం నిరాశ ఎదురైంది. నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారి కొత్త అందాలను సంతరించుకుంది. వారం రోజులుగా ప్రాజెక్టు క్రస్ట్‌గేట్ల నుంచి దిగువకు నీటి విడుదల కొనసాగుతోంది. వరుస సెలవులు కావడంతో కృష్ణమ్మ పరవళ్లను చూసేందుకు పర్యాటకులు నాగార్జునసాగర్?కు తరలివస్తున్నారు. సాగర్ వద్దకు వచ్చిన ప్రతి పర్యాటకుడు కృష్ణమ్మ అలలపై లాంచీ ప్రయాణం చేసి మధురమైన అనుభూతి పొందుతుంటారు. నాగార్జునసాగర్ నుండి నాగార్జున కొండకు పర్యాటకులను తీసుకువెళ్లే తెలంగాణ టూరిజం శాఖ లాంచీలను నిలిపి వేసింది. దీంతో సాగర్ సందర్శనకు వచ్చిన పర్యాటకులు నాగార్జున కొండను సందర్శించే అవకాశం లేకుండా పోయింది. కనీసం జాలీ ట్రిప్పులో సాగర్ జలాశయంలో విహరించే అవకాశం లేక నిరాశకు గురయ్యారు. విజయ విహార్ నుంచి లాంచీస్టేషన్‌ను నాలుగు రోజుల క్రితం డౌన్ పార్కు వద్దకు మార్చారు. రెండు రోజుల పాటు నాగార్జునకొండ, రిజర్వాయర్?లో జాలీ ట్రిప్పులను నిర్వహించింది. ఏమైందో ఏమో కానీ తెలంగాణ టూరిజం నుండి ఒక్కసారిగా లాంచీల రాకపోకలు నిలిచి పోయాయి. సాగర్ డ్యాం జల విన్యాసాలను చూసిన సందర్శకులు లాంచీలో విహరిద్దామని గంటల తరబడి బోటింగ్ పాయింట్ వద్ద ఎదురు చూశారు. అయితే సాగర్?కు వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో పర్యాటకుల భద్రత దృష్ట్యా నాగార్జున కొండ, జాలీ ట్రిప్పులను నిలిపి వేయాలని అధికారులు ఆదేశించినట్టు లాంచి స్టేషన్ సిబ్బంది చెబుతున్నారు. దీంతో పర్యాటకులు నిరాశతో వెనుదిరిగారు.

**రూ.లక్షల్లో ఆదాయం కోల్పోతున్న తెలంగాణ పర్యాటక సంస్థ**
ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్?కు సాధారణ రోజుల కంటే రిజర్వాయర్ పూర్తిగా నిండిన సమయంలోనే పర్యాటకులు భారీగా తరలివస్తుంటారు. సాగర్?కు వచ్చిన ప్రతి పర్యాటకుడు.. సాగర్ జలాలపై లాంచీ విహారానికి ఇష్టపడుతుంటారు. దీంతో కొన్ని వందల మంది పర్యాటకుల కోసం నాగార్జునకొండ, జాలీ ట్రిప్పులకు తెలంగాణ పర్యాటక శాఖ లాంచీలను నడుపుతోంది. దీంతో సాధారణ రోజుల కంటే సాగర్ నిండిన సమయంలో లాంచి స్టేషన్ కు భారీగా ఆదాయం సమకూరుతోంది. రెండు రోజులుగా తెలంగాణ వైపు నుంచి నాగార్జునకొండ, జాలీ ట్రిప్పులకు లాంచీలను నిలిపియడంతో భారీగా ఆదాయాన్ని కోల్పోతోంది తెలంగాణ టూరిజం శాఖ.

**ఏపీ వైపు నుంచి నడుస్తున్న లాంచీలు..** సాగర్ జలాశయంలో తెలంగాణ టూరిజం లాంచీల రాకపోకలు నిలిపివేసినా ఏపీ నుండి లాంచీలను నాగార్జున కొండకు యధావిధిగా నడుపుతోంది. ఆంధ్రా వైపు లాంచీలకు లేని వరద ప్రమాదం తెలంగాణకే ఉంటుందా అని పర్యాటకులు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ టూరిజం లాంచీలను అందుబాటులోకి తీసుకురాకపోవడంతో సంబంధిత అధికారులపై పర్యాటకులు ఆగ్రహం, అసహనం వ్యక్తం చేస్తూ నిరాశతో వెనుదిరిగారు.

## అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు పితామహుడిగా విక్రం సారాభాయ్

**"విక్రం సారాభాయ్ ని భారత అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు పితామహుడిగా" అభివర్ణిస్తారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించి నపుడు శాటిలైట్ ఆవశ్యకతను అప్పటి ప్రధాన మంత్రి అయిన నెహ్రూకు వివరించి, 1962లో, భారత అణుశక్తి వ్యవస్థ పితా మహుడయిన హెూమీ భాభా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్‌ను ఏర్పరచాడు విక్రం సారాభాయ్.**






.కేరళలో త్రివేంద్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నెలకొల్పి అమెరికా, రష్యాల నుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరి తలాన్ని అధ్యయం చేయడం మొదలు పెట్టారు. అనతికాలంలోనే భారతదేశం స్వదేశీయంగా పూర్తి స్థాయి రాకెట్లను తయారు చేసి, ఉపరితల అధ్యయంలో పురోగతి సాధించింది. ఉపగ్రహాలను తయారు చేయడమే కాకుండా వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిన సారాభాయ్, ఉపగ్రహ వాహకనౌక రూపకల్పన మొదలు పెట్టాడు. అలా తయారైనదే సెటిలైట్ లాంచ్ వెహికిల్ (%ూాం%). ఇస్రో తయారు చేసిన తొలి పూర్తిస్థాయి ఉప గ్రహానికి భారత గణిత, ఖగోళ శాస్త్రవేత్త అయిన "ఆర్యభట్ట" పేరు పెటారు. భారత దేశపు మొట్ట మొదటి ఉపగ్రహం ఆర్యభట్టను 1975 ఏప్రిల్ 19న అప్పటి సోవియట్ యూనియన్ నుండి విజయ వంతంగా ప్రయోగించారు. ఇన్‌శాట్ - %×చీూాు% లేదా భారత జాతీయ ఉపగ్రహ వ్యవస్థ (%×అఎఖుఅ చీ్ఖఅశీఖుశ్రీ ఞ్ఖవశ్రీశ్రీఱవ ూఎర్వఎ%) అనేది సమాచారం, వాతావరణం, ప్రసారాలు మొదలయిన బహుళ ప్రయోజనాల కోసం ఇస్రో తయారు చేసిన ఉపగ్రహాల శ్రేణి. 1983లో మొదలయిన ఇన్‌శాట్, ఆసియా, పసిఫిక్ దేశాల్లో అతిపెద్ద ఉపగ్రహాల వ్యవస్థ. ప్రస్తుతం 199 ట్రాన్స్ పాండర్లతో భారతదేశం లోని దాదాపు అన్ని టెలివిజన్, రేడియోలకు మాధ్యమంగా ఉన్న ఈ ఉపగ్రహాలను కర్నాటకలోని హస్సన్, భోపాల్ ల నుండి అనుక్షణం పర్యవేక్షిస్తుంటారు. తద్వారా అంతరిక్ష పరిశోధనల్లో మన దేశం ఎంతో ముందంజలో ఉందని కొనియాడారు. అంతరిక్ష ప్రయోగాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడతారని ప్రశ్నించే వారికి... దీపావళి పండుగ కోసం పటాసులు కాల్చడానికి దాదాపు 600 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తారనేది ఒక అంచనా ఉందని, అయితే మంగళయాన్ ప్రయోగం కోసం ఇస్రో కేవలం వెయ్యి కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి విజయం సాధించడం గొప్ప పరిణామమని ఆయన ధీటైన సమాధానం చెప్పారు. ప్రపంచ దేశాలు చేయలేని సాహసం ఇస్రో చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంగళయాన్ సక్సెస్‌తో భారత్ ప్రపంచ దేశాల సరసన చేరిందని వెల్లడించారు.

అంతరిక్ష రంగంలో అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్న కొన్ని దేశాలలో భారత్ ఒకటి. భారత్ లో ప్రతిష్ఠాత్మక ప్రయోగ కేంద్రాలు ఉన్నాయి... 1.తుంబా: కేరళలో తిరువనంత పురం సమీపాన భూ అయస్కాంత రేఖకు దగ్గరలో ఉన్న తుంబాలో 1962లో మొదటి రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని నిర్మించారు. అప్పటి శాస్త్రవేత్తలలో అబ్దుల్ కలాం ఒకరు. మొదట కేవలం రాకెట్ల ప్రయోగ కేంద్రముగా ఉన్న తుంబా నెమ్మదిగా రాకెట్లకు అవసర మయిన ప్రొపెల్లర్లు, ఇంజన్లు తయారు చేసి అమర్చ గలిగి పూర్తిస్థాయి రాకెట్ నిర్మాణ కేంద్రంగా తయారయింది. 2.శ్రీహరి కోట: భారత దేశంలో ఉపగ్రహాల ప్రయోగానికి అత్యంత అనువయిన ప్రదేశ మయిన శ్రీహరికోట నెల్లూరు జిల్లాలో సూళ్ళూరుపేట దగ్గర ఉంది. ఈ అంతరిక్ష కేంద్రం పేరు "సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం". దీనినే "షార్" అని కూడా పిలుస్తారు. ఇది భారతదేశం లోని ఉపగ్రహ ప్రయోగ కేంద్రం. ఇక్కడనుండి ఎన్నో పి.ఎస్ ఎల్. వివీ జి.ఎస్.ఎల్.వి ఉప గ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్‌లు ఉన్నాయి. ఈ రెండిటి వల్ల ప్రతి ఏడాది 6 శాటిలైట్లను ప్రయోగించే వీలు ఉంది. 3.బలేశ్వర్ ఒరిస్సాలో ఉంది. శ్రీహరికోటలో ఉన్నట్లు ఇక్కడ శాటిలైట్ల ప్రయోగానికి సౌకర్యాలు లేకున్నా, దీనిని ప్రధానంగా క్షిపణులను ప్రయోగించుటకు ఉపయోగిస్తారు. 2005లో రెండవ లాంచి ప్యాడు ఆపరేషను, 2008 లో చంద్రయాన్, 2014లో మంగళ్ యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలి పరీక్ష, 2016లో ఒకే రాకెట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం - అప్పటికి ఇది ఇస్రో రికార్డు, 2017లో ఒకే రాకెట్టుతో 104 ఉపగ్రహాల ప్రయోగం - ఇది ప్రపంచ రికార్డు.. 2017 - జిఎస్ఎల్‌వి మార్క్ 3 ప్రయోగం, దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను విజయ వంతమైంది. ప్రసిద్ధమైన ఇస్రో సంస్థ దేశాభివృద్ధి లక్ష్యంగా అంతరిక్ష విజ్ఞానాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఏర్పాటై, ప్రస్తుతం ప్రపంచంలోని అంతరిక్ష రంగ సంస్థల్లో ఒకటిగా పేరొందింది. బెంగుళూరు కేంద్రంగా ఏర్పాటైన ఇస్రో, దేశంలోని వివిధ ప్రదేశాల్లో పరిశోధన, అభివృద్ధి సౌకర్యాలు కలిగి ఉంది. ఇస్రో భారత ప్రభుత్వపు అంతరిక్ష శాఖకు అనుబంధంగా ఉంది. అంతరిక్ష శాఖ ప్రధాన మంత్రి, అంతరిక్ష కమిషన్ అధీనంలో ఉంటుంది. ఇస్రో కింది విభాగాలను, సంస్థలను నిర్వహిస్తుంది. అంతరిక్ష కార్యకలాపాల లోకి ప్రయివేటు రంగాల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచే లక్ష్యంతో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ అంతరిక్ష రంగంలో చాలా కీలకమైన సంస్కరణలకు ఆమోదం తెలిపింది. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ నిర్ణయంతో మన అంతరిక్ష విజ్ఞానాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించునే సామర్థ్య మరింతగా పెరుగుతుంది. మన అంతరిక్ష రంగం త్వరిత గతిన అభివృద్ధి చెందటమే కాకుండా.. అంతరిక్ష ఆర్థిక వ్యవహారాల్లో భారత్ అంతర్జాతీయంగా కీలక పాత్ర పోషించేందుకు వీలవుతుంది.

## యువత ఒక దశ కాదు
# ఓ విప్లవానికి దిశ



*యువత రేపటి ప్రపంచానికి రూపశిల్పులు. సంకల్పం అభిరుచితో పర్వతాలనైనా కదిలించగలరు. యువత చేతిలో భవిష్యత్తు రూపొందించే శక్తి ఉంది. యువత యొక్క సామర్థ్యానికి అపరిమితమైన, అనంతమైన హద్దులు ఉండవు. ఒక దేశ పురోగతి, అభివృద్ధి ఆ దేశంలోని యువత సహకారంపై ఆధారపడి ఉంటుంది. సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితిలో యువత పాత్ర కీలకం. అందువల్ల యువత అభివృద్ధికి వారి జీవితాలకు సంబంధించిన సమస్యలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. యువత సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కారాలు కనుగొనాలి. తద్వారా వారు సమాజం కోసం గొంతు పెంచగలరు.*

**నేడు అంతర్జాతీయ యువజన దినోత్సవం**

**అంతర్జాతీయ యువజన దినోత్సవ చరిత్ర:**

అంతర్జాతీయ యువజన దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 12 నాడు యువత మానసిక, సామాజిక అభివృద్ధి కోసం జరుపుకుంటారు. ఈ దినోత్సవం ద్వారా యువకులు తమ పనిని కార్యకలాపాలను ప్రపంచ స్థాయిలో ప్రదర్శించే అవకాశాన్ని పొందుతారు. ఐక్యరాజ్యసమితి 1985ని అంతర్జాతీయ యువజన సంవత్సరంగా ప్రకటించింది. ఆ తర్వాత 1995లో ఐక్యరాజ్యసమితి యువత కోసం ప్రపంచ కార్యక్రమాన్ని ప్రారంభించింది. 1998లో పోర్చుగల్‌లోని లిస్బన్‌లో జరిగిన ప్రపంచ యువజన సదస్సు యువత అభివృద్ధి, భాగస్వామ్య ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. ఆ తర్వాత 1999లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆగస్టు 12ని అంతర్జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించింది. ఈ సంవత్సరం థీమ్ " స్థిరమైన అభివృద్ధి కోసం యువత డిజిటల్ మార్గాలు " గా తీసుకోవడం జరిగింది.

**పెరుగుతున్న డిజిటల్ యువత:**

ఐక్యరాజ్యసమితి వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్ డేటా ప్రకారం ప్రపంచంలో 808 కోట్ల జనాభా ఉంది. గత సంవత్సరం కంటే 7.4 కోట్లు పెరిగింది. ఇది యేడాదికి 0.9 శాతం వృద్ధికి సమానం. ప్రపంచ వ్యాప్తంగా 2024 ప్రారంభంలో మొబైల్ ఫోన్ వినియోగదారుల సంఖ్య 561కోట్లకు చేరుకుంది. జిఎస్ఎమ్ఎ ఇంటెలిజెన్స్ తాజా డేటా ఇప్పుడు ప్రపంచ మొత్తం జనాభాలో 69.4 శాతం మంది మొబైల్ ఉపయోగి స్తున్నారని వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం13.8 కోట్లు గత యేడాది కంటే పెరిగారు. మొత్తం జనాభాలో 66 శాతం కంటే ఎక్కువ మంది ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తున్నారు. తాజా డేటాతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం వినియోగదారుల సంఖ్య 535 కోట్లగా ఉంది. ఇంటర్నెట్ వినియోగదారులు గత 12 నెలల్లో 1.8 శాతం పెరిగారు. 2023 ప్రారంభం నుండి 9.7 కోట్ల కొత్త వినియోగదారులు చేరారు. కెపియోస్ విశ్లేషణ ప్రకారం, క్రియాశీల సోషల్ మీడియా వినియోగదారు గుర్తింపులు 500 కోట్ల మార్కును అధిగమించాయి. తాజా వినియోగదారు సంఖ్య ప్రపంచ జనాభాలో 62.3 శాతానికి సమానం.

**ప్రపంచాన్ని మార్చుతున్న డిజిటలైజేషన్:**

డిజిటలైజేషన్ మన ప్రపంచాన్ని మారుస్తోంది. స్థిరమైన అభివృద్ధిని వేగవంతం చేయడానికి అపూర్వమైన అవకాశాలను అందిస్తోంది. డిజిటలైజేషన్ మన ప్రపంచాన్ని మారుస్తోంది. స్థిరమైన అభివృద్ధిని వేగవంతం చేయడానికి అపూర్వమైన అవకాశాలను అందిస్తోంది. మొబైల్ పరికరాలు, సేవలు, కృత్రిమ మేధస్సు వంటి డిజిటల్ సాంకేతికతలు ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు (యస్డిజి)ను ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తాయి. ఆర్థిక, సామాజిక, పర్యావరణ పరిమాణాలలో తీవ్ర ప్రభావంతో, డిజిటల్ టెక్నాలజీలు, డేటా అనేవి 169 యస్డిజి లక్ష్యాలలో కనీసం 70 శాతం లక్ష్యాన్ని చేరుకోడానికి దోహద పడతాయి. డిజిటల్ చేరికను పెంపొం దించుకోవాల్సిన తక్షణ అవసరం ఉన్నప్ప టికీ యువత ఎక్కువగా "డిజిటల్ స్థాని కులు"గా గుర్తించబడుతోంది. డిజిటల్ స్థానికులు అంటే డిజిటల్ టెక్నాలజీ ఉనికితో లేదా సమాచార యుగంలో పెరి గిన వ్యక్తి అని అర్థం. వీరు సాంకేతికతను సమాజ సమస్యల పరిష్కారాలను రూపొందించడానికి ఉపయోగిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 2022లో 15 నుండి 24 ఏళ్ల మధ్య వయస్సున్న వారిలో 75 శాతం మంది ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తు న్నారు. ఇది తరాల అంతరం తగ్గుతుందనే సంకేతాలుకు నిదర్శనం. యస్డిజి సాధన కోసం 2030 గడువు సమీపిస్తున్నందున ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి డిజిటల్ ఆవిష్కరణలో యువకుల పాత్ర చాలా అవసరం. మొబైల్ పరికరాలు, సేవలు, కృత్రిమ మేధస్సు వంటి డిజిటల్ సాంకేతికతలు సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తాయి. యువత కొత్త సాంకేతికతలను స్వీకరించడంలో, ఆవిష్కరింప జేయడంలో ముందంజలో ఉంటారు. ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ ట్రెండ్‌లను రూపొందించే వినియోగదారులు మరియు డెవలపర్‌లగా అతిపెద్ద జనాభాను ఏర్పరుస్తారు. మొబైల్ పరికరాలు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు వంటి సాంకేతికతలు, కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణలు పురోగతిలో కీలక పాత్ర పోషిస్తాయి. కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణలు పురోగతిలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి డిజిటల్ ఇంటరాక్షన్ నుండి రూపొందించబడిన డేటా డిజిటల్ పరివర్తనకు ప్రాథమికమైనది. ఇది 169 యస్డిజి. యస్డిజి సాధన సంవత్సరం 2030 గడువు సమీపిస్తున్నందున ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి సాంకేతిక పరివర్తన శక్తిని పెంచడంలో యువత ముఖ్యమైన జనాభా సమూహం.

> 2022లో 15 నుండి 24 ఏళ్ల మధ్య వయస్సున్న వారిలో 75 శాతం మంది ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తు న్నారు. ఇది తరాల అంతరం తగ్గుతుందనే సంకేతాలుకు నిదర్శనం. యస్డిజి సాధన కోసం 2030 గడువు సమీపిస్తున్నందున ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి డిజిటల్ ఆవిష్కరణలో యువకుల పాత్ర చాలా అవసరం.

**సవాళ్లు పరిష్కారాలు:**

రాజకీయ సంక్షోభం, ఆర్థిక మందగమనం, పెరుగుతున్న అసమానతలు, అధ్వాన్నంగా పర్యావరణ సంక్షోభం లాంటివి ప్రపంచంలో 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో అడ్డంకులుగా ఉంటాయి. పెరుగుతున్న సంఘర్షణలతో కూడిన వాతావరణ మార్పుల యొక్క పెరుగుతున్న ప్రభావాలు, స్థిరమైన అభివృద్ధిని సాధించడంలో పురోగతిని తిప్పికొట్టగల భయంకరమైన పోకడలకు దోహదం చేస్తున్నాయి. ఆశ్చర్యకరంగా 72 దేశాలలో 30.9 కోట్ల మంది ప్రజలు దీర్ఘకాలిక ఆకలిని ఎదుర్కొంటున్నారు. అయితే 220 కోట్ల మందికి సురక్షితమైన నీరు అందుబాటులో లేదు. మే 2024లో బలవంతపు స్థానభ్రంశం 120 మిలియన్లకు పెరిగిందని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. పేదరికాన్ని నిర్మూలించడానికి, ఆకలిని అంతం చేయడానికి, వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి, శాంతియుత,సమ్మిళిత సమాజాలను ప్రోత్సహించడానికి, ప్రపంచ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఇప్పుడు చర్య తీసుకోవాలి. సంఘర్షణలు, వాతావరణ మార్పుల నుండి పేదరికం, ఆకలికి అత్యంత తీవ్రమైన అంతరాయాలను నివారించడానికి గతంలో కంటే ఇప్పుడు వేగవంతమైన చర్య అవసరం. అభివృద్ధి చెందుతున్న దేశాలు హరిత ఆర్థిక వ్యవస్థలను నిర్మించడానికి మరియు పెరుగుతున్న వాతావరణ ప్రభావాల నుండి జీవితాలను, జీవనోపాధిని రక్షించడానికి అవసరమైన మద్దతును పొందాలి. ఈ సవాళ్లను పరిష్కరించడానికి వినూత్న పరిష్కారాలను కనుగొనడానికి ప్రభుత్వాలు, ప్రైవేట్ రంగం, పౌర సమాజం కలిసి పనిచేయాలి. డెవలప్‌మెంట్ ఫైనాన్సింగ్ గ్యాప్‌ను పూడ్చేందుకు పెద్ద ఎత్తున ఫైనాన్సింగ్‌ను సమీకరించడానికి తక్షణ చర్యలు అవసరం. ఇప్పుడు సంవత్సరానికి 4.2 లక్షల కోట్ల డాలర్లు అవసరమని అంచనా వేయబడింది. స్థిరమైన అభివృద్ధి కోసం అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాల ఆర్థిక కట్టుబాట్లను తప్పక నెరవేర్చాలి. యస్డిజి సాధించడానికి ఇన్నోవేటివ్ ఫైనాన్సింగ్ మెకానిజమ్స్ కూడా కీలకం. వీటికి యువత డిజిటల్ మార్గాలు ద్వారా పరిష్కరించాలి.



**జనక మోహన రావు దుంగ**
**ఫోన్ 8247045230**

# పిల్లలలో పఠనాసక్తిని పెంచాలి

**జాతీయ గ్రంథాలయ దినోత్సవం**

భారత దేశంలో అకడమిక్ లైబ్రరీలతోపాటు, పబ్లిక్ లైబ్రరీలలో అభివృద్ధికి, గ్రంథాలయ వ్యవస్థ వికాసానికి విశేషంగా కృషి చేసిన ఎస్.ఆర్ రంగనాథన్ పుట్టినరోజైన ఆగస్టు 12న జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా ప్రకటించి దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు.

లెక్కల ప్రొఫెసరైన డాక్టర్ ఎస్.ఆర్ రంగనాథన్ 1923లో మద్రాసు యూనివర్సిటీలో లైబ్రేరియన్‌గా చేరాడు. తనకు దొరికిన ఈ అవకాశాన్ని అనుకూలంగా మలుచుకొని గ్రంథాలయ వ్యవస్థకు సంబంధించిన ప్రపంచవ్యాప్త ధోరణులను పరిశీలించి, 1924లో క్లాసిఫికేషన్, 1933లో గ్రంథాలయ కేటలాగుల్ని తయారు చేయడానికి ఒక కొత్త కోడ్‌ను రూపొందించాడు. కోలన్ క్లాసిఫికేషన్ అని పిలిచే ఈ వర్గీకరణ పద్ధతిని దేశంలోని అనేక గ్రంథాలయాలు అనుసరిస్తున్నాయి.

చినిగిన చొక్కా అయినా తొడుక్కో...కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో. ఓ మంచి పుస్తకం స్నేహితుడితో సమానం. ఓ మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది' అని కందుకూరి ?వీరేశలింగం పంతులు చెప్పిన మాటలు నేటికి పుస్తక ప్రియుల చెవుల్లో మారు మ్రోగుతూనే ఉంటాయి. కాలం ఎంతగా మారినా పుస్తక ప్రియులకు కొదవేలేదు. సినిమాలు, టెలివిజన్, ఇంటర్నెట్, మొబైల్ ఇతరములు ఎన్ని దరిజేరుతున్నా, పుస్తకం విలువ మాత్రం చెక్కుచెదర లేదు.

అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంతమైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలం లోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయు ప్రమాణం అనంతం. ఆ కారణం గానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సర స్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వహించే ఆచారం కొనసాగు తున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది.



పిల్లల్లో పఠనాసక్తిని కలిగించడం, పెంపొందించడం, పిల్లలతో బాటు పెద్దల్ని కూడా బాల సాహిత్యం వైపు ఆకర్షించడం జాతీయ గ్రంథాలయ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం.

గ్రంథానికి వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300 ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్థశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్యశాస్త్రం హాలుని 'గాథా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావా లనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడానికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన అరిస్టాటిల్ మన దేశ తత్వ సాహిత్యాన్ని తెరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికల సందర్శనలకు హేతువులైనాయి. చైనా, టిబెట్, అఫ్ఘనిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శృతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరిణామాల క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు ప్రస్థాన త్రయం, భారత భాగవత రామాయణాలు ఉప పురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథా సాహిత్యం గ్రంథ రూపం సంతరించు కున్నాక, ప్రపంచంలో ఏజాతీ, ఏదేశం, భారత దేశానికి సాటి రావని సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృతిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాలయాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలా సార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథా లయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్ర వాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్ర ణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. ప్రతి వ్యక్తి, ప్రత్యేక గ్రంథంలోకి వెళితే, అది బాహ్య ప్రపంచాన్ని మరిపించే, ఒక ప్రత్యేక ప్రపంచం అవుతున్నది. అందుకే మనిషికి అక్షరమన్నా, గ్రంథమన్నా అంత ప్రేమ, మమకారాలు. ఈ విషయాలను అర్థం చేసుకుని, పుస్తక దినోత్సవం సందర్భంగా పిల్లలలో పఠనాసక్తిని పెంపొందించే కృషి జరగాలి. అలాగే అపూర్వ, అపురూప, అమూల్య ప్రాచీన గ్రంథాల పరిరక్షణ పట్ల బాల్యం నుండే పిల్లలలో అవగాహన కల్పించాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు



జ్ఞాన సంపదగా విజ్ఞాన కేంద్రాలుగా భవితకు బంగారు బాట వేసే నిధి, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు చరిత్రకు నిలువెత్తు సజీవ సాక్షాలు కలల సహకారానికి అసలు సిసలైన దేవాలయం . గ్రంథాలయమే విద్యార్థులకు ఒక వరం ప్రజల ఉపయోగార్థం అన్ని రకాల పుస్తకాలను ఒక చోట చేర్చి పరిరక్షించే ప్రదేశాన్ని గ్రంథాలయాలు అంటారు. విజ్ఞాన భాండాగారాలుగా పేరొందిన గ్రంథాయాలతో భవితకు బంగారు బాటలు వేసుకోవచ్చు. ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు. ఉన్నత లక్ష్యాలను సాధించొచ్చు. అయితే దేశంలో గ్రంథాలయ శాస్త్రానికి ఒక గుర్తింపు, రూపురేఖలు తెచ్చిన మహనీయుడు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్. 'పుస్తకాలను చదువు...వాటిని ప్రేమించు... విజ్ఞానాన్ని సంపాదించుకో...నాకు మరో జన్మ ఉంటే లైబ్రేరియన్‌గా పుడతా' అని తెలిపిన ఘనుడు. గ్రంథాలయ అధికారులకు మార్గదర్శకంగా నిలిచిన మహెూన్నతుడు. నేడు ఆయన జయంతి, జాతీయ గ్రంథాలయ దినోత్సవం.గ్రంథాలయోద్యమంలో కీలకపాత్ర పోషించిన డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ 1892 ఆగస్టు 12న చెన్నైలోని తంజావూరు జిల్లాలో జన్మించారు. గ్రంథాలయాల పరిపుష్టి కోసం అహర్నిశలు శ్రమించి, లైబ్రేరియన్లకు ఒక గుర్తింపును, గౌరవాన్ని తీసుకొచ్చారు. ఆయన షియాలీవో ఉన్నత పాఠశాలలో విద్య పూర్తి చేశారు. మద్రాసు ప్రిస్టియన్స్ కాలేజీలో బీఏ పట్టా సాధించారు. 1916లో ఎంఏ పూర్తి చేశారు. ఆ తర్వాత మద్రాసు ప్రెసిడెన్షియల్ కాలేజీలో మేథమెటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరారు. గ్రంథాలయ శాస్త్రాన్ని అభ్యసించేందుకు లండన్ వెళ్లారు. అక్కడే ఓ వినూత్న విధానాన్ని రూపొందించారు. 1924లో మద్రాసు యూనివర్సిటీలో క్యాలిఫైడ్ లైబ్రేరియన్‌గా చేరారు. 20 ఏళ్లు అక్కడ పనిచేసి 1945లో బెనారస్ హిందూ యూనివర్సిటీలో లైబ్రేరియన్‌గా బాధ్యతలు స్వీకరించారు. 1947 నుంచి 1954 వరకు ఢిల్లీ యూనివర్సిటీలో పనిచేశారు. మద్రాసు గ్రంథాలయ సంఘానికి కార్యదర్శిగా, జాతీయ గ్రంథాలయ సంఘ అధ్యక్షుడిగా, యూజీసీ లైబ్రరి కమిటీ అధ్యక్షుడిగా తన సేవలను అందించారు. ఢిల్లీ యూనివర్సిటీలో గ్రంథాలయ శాస్త్రంలో మాస్టర్ డిగ్రీని ప్రారంభించిన ఘనత ఆయనకు దక్కింది. 1930లో నమూనా గ్రంథాలయ చట్టాన్ని తయారు చేసి, దేశవ్యాప్తంగా ఆ చట్టాన్ని అమలు చేయడానికి ఆయనెంతో కృషి చేశారు. 1924లో క్లాసిఫికేషన్, 1934లో కేవలాగింగ్ కోడ్‌లను ఆయన రూపొందించారు. భారతీయ అవసరాలకు అనుగుణంగా పంచసూత్రాలను ఆచరణలో పెట్టారు. గ్రంథాలయ నిరంతరం పెరుగుతున్న సజీవ సంస్థ అని ఆయన పేర్కొన్నారు. రంగనాథన్ 60 గ్రంథాలు రచించారు. 200కు పైగా కథలు రాశారు. జాతీయ అంతర్జాతయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా 1935 సంవత్సరంలో రావు సాహెబ్ అవార్డు లభించింది. సుమారు 80 ఏళ్లపాటు జీవించిన రంగనాథన్ 1972 సెప్టెంబర్ 27న మరణించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఏటా ఆయన జయంతి నాడు జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు....

**- నరేష్ జాటోత్**
**లెక్చరర్ ఇన్ పొలిటికల్ సైన్స్ . సిద్ధార్థ డిగ్రీ పీజీ కళాశాల, నల్లగొండ.(8247887267)**



## కాలనీ సమస్యల పరిష్కారానికి సంక్షేమ సంఘాలు వారదులుగా పనిచేయాలి

**- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (నినాదం న్యూస్)**

కాలనీ సమస్యలు సత్వర పరిష్కారానికి సంక్షేమ సంఘాలు వారదులుగా పని చేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులు మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనందున ఎమ్మెల్యే ను, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుసగా మూడవసారి అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన మహేష్, ఖలీల్‌లను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘాల సభ్యులు ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు వారధిగా ఉంటూ కాలనీలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమం లో ఉపాధ్యక్షులు నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, కోశాధికారి జె.రాజేష్, సలహాదారులు ప్రవీణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు సురేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఎం వెంకటయ్య జన్మదిన వేడుకలు



**కోడంగల్,ఆగస్టు 11 (నినాదం న్యూస్)**

సిపిఎం నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య జన్మదిన వేడుకలు కోడంగల్ పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ప్రజాసంఘాల నాయకులు శాలువా,పూలదండలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు.ప్రజాసంఘాల నాయకులు రాథోడ్ సూర్య నాయక్, బుస్స చంద్రయ్య దస్తప్పలు మాట్లాడుతూ ప్రజాసమస్యలపై అనునిత్యం పోరాడుతూ, తాను నమ్మిన ఎర్రజెండా నినాదాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజల కోసం పరితపించే వ్యక్తి ఎం.వెంకటయ్య అని అన్నారు. ఈకార్యక్రమంలో సమరసింహా రెడ్డి, పాత్రికేయులు వెంకట్ రాంరెడ్డి (నవతెలంగాణ),మాసని వెంకటయ్య (నినాదం),ధర్మపురం అశోక్ (జనం సాక్షి)తదితరులు పాల్గొన్నారు.

## భౌరంపేటలో ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు

**- వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీలోని భౌరంపేట బంగారు మైసమ్మ బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపు, దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సర్గారి రంగారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సత్తిరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, నాయకులు యాదిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భీం రెడ్డి, యాదయ్య గౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### బిసి సంఘాల ఆధ్వర్యంలో

## కృష్ణంరాజుకు ఘన సన్మానం



**కోడంగల్,ఆగస్టు 11 (నినాదం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ జాతీయ కో ఆర్డినేటర్ గా ఇటీవల నియమించబడిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, కొడంగల్ వాసి ఎం. కృష్ణంరాజును బిసి సంఘాల ఆధ్వర్యంలో శాలువా, పూలదండలతో ఆదివారం ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బిసి సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ కృష్ణంరాజు జాతీయ కోఆర్డినేటర్‌గా నియామకమవ్వడం కొడంగల్ ప్రాంతానికి గర్వకారణం అన్నారు. దానికి కారణం ఎన్ని ఒడుదుడుకులు ఎదురైన తాను నమ్మిన కాంగ్రెస్ పార్టీని వదలకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయడమేనన్నారు. ఆయనకు మున్ముందు మరెన్నో అవకాశాలు దక్కాలని, ఉన్నత పదవులలో నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు భీమరాజు, కౌన్సిలర్ శంకర్ నాయక్, కాశప్ప, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి వారం జ్ఞానమాల

**కాప్రా /జవహర్ నగర్, ఆగస్ట్ 11.నినాదం న్యూస్**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీ నగర్ ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల కార్యక్రమాన్ని మహంకాళి బిక్షపతి ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. కులాలకు మతాలకు అతీతంగా అంబేద్కర్ జ్ఞానమాలను ప్రతి ఆదివారము 10 గంటల వరకు నిర్వహించుకోవాలని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి బాబా సాహెబ్ అంబేద్కర్ అభిమానులు నాయకులు కోయడ వెంకటేష్, ప్రకాష్, తూటి శ్రీను,వడ్డేపల్లి శివ, అంబాల విష్ణు,టీ కాలేష.యాకస్వామి,రమేష్, చెరుకు రమేష్,,పౌలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# బలవంతపు భూసేకరణ సహించేది లేదు

- **మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**
- **హకీంపేట్ గ్రామంలో రోడ్డెక్కిన రైతులు**
- **అభివృద్ధి పేరిట మా భూములు లాక్కోవద్దని అన్నదాతల ఆరోపణ**



**కొడంగల్ నినాదం న్యూస్**

అభివృద్ధి పేరిట రైతుల భూములు లాక్కోవడం సరికాదని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేట్ గ్రామంలో ఆదివారం పోలేపల్లి, హకీంపేట్, లగచర్ల గ్రామాల రైతులు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో హాజరైన పట్నం నరేందర్ రెడ్డి పేదల భూములు లాక్కుంటే చూస్తూ ఊరుకునేది లేదని మండిపడ్డారు. కంపెనీలు ఏర్పాటుకై బలవంతంగా పేదల భూములు లాక్కోవడం సమంజసం కాదన్నారు. గతంలో ప్రభుత్వం అందించిన ప్రభుత్వ అసైన్ భూములలో వ్యవసాయం చేసుకుంటూ పొట్ట పోషించుకుంటున్న రైతుల భూములు లాక్కొని కంపెనీలు ఏర్పాటు చేస్తామంటున్న ప్రభుత్వం ఈ విధంగా నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతుల భూములు కాకుండా ప్రభుత్వ భూములలో కంపెనీలు నెలకొల్పి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వాపోయారు. ధరణి పోర్టల్ వల్ల ఏర్పడిన భూ సమస్యలు వెంటనే పరిష్కరించి, రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని ఆయన అన్నారు. ధరణి పోర్టల్ వల్ల ఏర్పడిన భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేకపోతే భూ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సన్నద్ధం కావడానికి ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ శాసం రామకృష్ణ, దౌల్తాబాద్ మాజీ జెడ్పిటిసి కోట్ల మహిపాల్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రంపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ బొంరాస్ పేట్ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి, నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగె శ్రీనివాస్, దౌల్తాబాద్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బీములు, మధుసూదన్ యాదవ్ నరేష్ గౌడ్ మల్లేష్ నర్సింలు బసప్ప మణికంఠ గౌడ్ గోపాల్ నాయక్ బుగ్గప్ప ఎర్ర వెంకటయ్య యాదయ్య విశాల్ తదితరులు పాల్గొన్నారు

### గోకరాజు రంగరాజు కళాశాలలో

## యోగ కార్యక్రమాలు






**- హాజరైన కొలను శ్రీనివాస్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రంలోని గోకరాజు రంగరాజు కళాశాలలో అంతర్జాతీయ వ్యాయామ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యోగా దినోత్సవం వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా నిజాంపేట్ పతాంజలి యోగ గ్రూప్ వారు ఆరోగ్యమే మహాభాగ్యం అనే పథకం ద్వారా నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో బ్లడ్ చెకింగ్, ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొలను శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించుటకు యోగ ఎంతగానో దోహదపడుతుం దన్నారు. విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉండుటకు కళాశాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వారి ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు నమోదు చేసి ముందస్తు చర్యలు తీసుకోవాలని కళాశాల యాజమాన్యంకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి కూడా పాల్గొని బీపీ బ్లడ్ చెకింగ్ చేయించుకున్నారు. యోగా సభ్యులు శ్రీనివాస్ రెడ్డిని శాల్వాతో సత్కరించి వారి అభిమానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్,మల్లిఖార్జున్, కొలన్ లక్ష్మారెడ్డి,నగేష్ (సన్నీ),శ్రీలక్ష్మి, గిరి,అనీల్, పతాంజలి యోగా గ్రూపు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి ఔదార్యం...

**- పోలీస్ స్టేషన్‌కు సైకిల్‌ను అందజేసిన నిఖిల్**




**కాప్రా / జవహర్ నగర్, ఆగస్టు 11: నినాదం న్యూస్**

రాచకొండ సీపీ సుధీర్ బాబు ఆదేశాల మేరకు పోలీసులు సైకిళ్ళపై వీధుల్లో తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ సమస్యలను తెలుసు కుంటూ పరిష్కారం అయ్యేలా కృషి చేస్తున్నారు. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లోని పోలీసు సిబ్బంది ప్రతి రోజూ కాలనీలల్లో సైకిళ్ళపై పెట్రోలింగ్ చూస్తు కమ్యూనిటీ మిటింగ్లు పెడుతున్నారు. జవహర్ నగర్ పోలీస్స్టేషన్ పరిధిలోని యాప్రాల్ శాలివాహన ఎన్ క్లేవ్ భాస్కరన్ కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు వాళ్ళు తిరుగున్నది గమనించిన బాలుడు నిఖిల్ మా ఇంట్లో ఉన్న సైకిల్ ను పోలీసులకు అప్పగిస్తే ప్రజలకు మరింత సేవలు సులభమవుతాయని ఆలోచించాడు. భాస్కరన్ కుమారుడు నిఖిల్ స్థానికంగా 4వ తరగతి చదువుతున్నాడు. ఇంట్లో ఉన్న సైకిల్‌ను పోలీసులకు అప్పగిస్తే బాగుం టుందని తన తండ్రి భాస్కరన్ ను అడగ్గా అతి చిన్నవయస్సులోనే సమా జంపై ఉదారతను చాటుకోవడం గొప్పదని భావించి ఆదివారం జవహర్ నగర్ సీఐ నాగరాజుకు బాలుడు నిఖిల్ సైకిల్‌ను అందజేశారు. బాలుడు ఉదారతను జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు ప్రశంసిస్తున్నారు. కార్యక్రమంలో ఎస్సై రామునాయక్ పాల్గొన్నారు.

## బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక

**మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**



బోనాల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య

**కాప్రా / జవహర్ నగర్, ఆగస్టు 11: నినాదం న్యూస్,**

బోనాలు పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందనీ, పండుగలు ప్రజల్లో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం జవహర్ నగర్ కార్పొరేషన్ లోని పలు కాలనీల్లో బోనాల పండుగను అంగరంగవైభంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృపతో వర్షాలు సమృద్ధిగా పడాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం జవహర్ నగర్ లోని పలు దేవాలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు. బీరప్ప సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో మాజీ మేయర్ మేకల కావ్య బోనమెత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అయ్యప్ప, కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణిశ్రీనివాస్ రెడ్డి, సంగీతారాజశేఖర్, సతీష్ కుమార్, యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్ రామ్ , ఉద్యమకారుడు సుధాకరాచారి, నాయకులు ప్రసాద్, నవీన్ గౌడ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

### కొలను హనుమంత రెడ్డి నివాసంలో

## శ్రావణమాస బోనాలు వేడుకలు





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (నినాదం న్యూస్)**

శ్రావణ మాస బోనాల పండుగ వేడుకలు బాచుపల్లిలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను హనుమంత రెడ్డి నివాసంలో భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫలహారం బండి ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే లు మైనంపల్లి హన్మంత్ రావు, కూన శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారినీ దర్శించుకొని ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉండాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో నిజాంపేట్ మున్సిపాలిటీ కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు, మైనారిటీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని బిఆర్ఎస్ నేతలు అడ్డుకోవడం సరికాదు

**కౌన్సిలర్ శంకర్ నాయక్**



**కొడంగల్ ఆగస్టు 11 (నినాదం న్యూస్)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కొడంగల్ ప్రాంతం లో కంపెనీల పేరిట అభివృద్ధికి శ్రీకారం చుడుతుంటే చూస్తూ సహించలేని బీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని కౌన్సిలర్ శంకర్ నాయక్ మండి పడ్డారు. ఆదివారం కొడంగల్ పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఎమ్మెల్యేగా కొనసాగిన పట్నం నరేందర్ రెడ్డి ఎందుకు కంపెనీలు ఏర్పాటు చేయలేదని,నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి రైతులకు రుణమాఫీ చేయడం చేతకాలేదని, రైతుల కష్టం తెలిసిన రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం అభినందనీయమన్నారు. నరేందర్ రెడ్డి పాలనలో కోడంగల్‌కు ఒరిగిందేమీ లేదని, రేవంత్ రెడ్డి పాలనలో కొడంగల్ అభివృద్ధి పేరుతో కొత్త మలుపు తిరుగుతుందని దీంతో నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం ఆపి అభివృద్ధికి సహకరించాలని ఆయన ఎద్దేవా చేశారు.

## రాష్ట్ర కార్యదర్శి లక్ పతి నాయక్‌కు ఘన సన్మానం



**మహేశ్వరం, ఆగస్టు 11(నినాదం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శిగా జే. లక్ పతి నాయక్ ఎంపికయ్యారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం శ్రీ సాయి నగర్ కాలనీ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర టైగర్ పాండు నాయక్ కమిటీ హాల్‌లో ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సేవాలాల్ సేన వ్యవస్థాపకులు ప్రణాళిక చైర్మన్ ధరావత్ ప్రేమ్ చంద్ నాయక్, సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ వారు లక్ పతి నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భముగా నూతన రాష్ట్ర కార్యదర్శి లక్ పతి నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర గిరిజన సోదరులకు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానన్నారు. గిరిజన సోదరుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. సమాజ సేవలో ముందండి పోరాడుతున్నానన్నారు. నూతన రాష్ట్ర కార్యదర్శి లక్ పతి నాయక్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు టిక్ లాల్ నాయక్, రాష్ట్ర నాయకులు గోపాల్ నాయక్, సీతారాం నాయక్, విగ్నేష్ నాయక్, మణికంఠ, శ్రీరామ్, విక్రమ్ గౌడ్, నరేందర్, కుమార్, దేవేందర్, రాజు, రవి, వినోద్ కుమార్, క్రాంతి కుమార్, రాకేష్, మణిందర్, అరుణ్ కుమార్, వెంకటేష్, దేవేందర్ తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముస్తాక్, సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ విద్యతోనే ఉత్తములుగా రాణిస్తారు

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**



**కాప్రా, ఆగస్టు 11 : నినాదం న్యూస్,**

ఉత్తమ విద్యతోనే పిల్లలు ఉత్తములుగా ఎదుగుతారని, పాఠశాల స్థాయి నుంచే నాణ్యమైన విద్యను అందజేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రా మండలం వంపుగూడ రాజీవ్ ఎన్ క్లేవ్ కిండిల్ క్లౌడ్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి హాజరై ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులకు చదవుతోపాటు క్రీడలు నేర్పించాలని, సమాజంపట్ల అవగాహన కలిగించేలా విద్యాబోధన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కరీముద్దీన్, ప్రిన్సిపల్ షమీమ్ షేక్, నాయకులు నవీన్ గౌడ్, బద్రుద్దీన్, రహీమ్, ఇంద్రయ్య, సలీం, శ్రీకాంత్ గౌడ్, కిట్టు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# యాదవులు ఉన్నతంగా ఎదగాలి

## - అంగరంగ వైభవంగా చైతన్య సదస్సు



**ఇల్లందు,ఆగస్టు11(నినాదం న్యూస్):**
యాదవులు సమాజంలో ఉన్నతంగా ఎదిగి ఐక్యంగా ముందుకెళ్లాలని యాదవ సంఘం జిల్లా నాయకులు, డిసిసిబి జిల్లా మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో యాదవుల చైతన్య సదస్సును అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. యాదవులు తమ పిల్లలకు ఉన్నత విద్యను అందిస్తే సమాజంలో చైతన్యవంతులు అవుతారని తెలిపారు. రాష్ట్రంలో యాదవుల జనాభా ప్రకారంగా యాదవ సంఘాలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇల్లందు పట్టణంలో యాదవ సంఘం కార్యాలయం భవనంకు నిధులు మంజూరు అయ్యాయని నిధులను సాధించడంలో కొంత వైఫల్యం జరగడం వాస్తవమేనని తెలిపారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో యాదవులు హాజరు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నాగ సీతారాములు, నాగరాజు యాదవ్,మెట్టల కృష్ణ,పెద్ద పోయిన ఉమాశంకర్,మేకల మల్లేష్, సుంకర బోయిన సత్యనారాయణ, భయ్యా వరప్రసాద్, జడల వాణి, వరలక్ష్మి, సర్వేశ్వరరావు, వేణు,గుగ్గిల యాదగిరి, నూకల మురళి,పెరుగు కోటేశ్వరరావు, వజ్రములు, మద్ది మల్లేష్,వంగూరి శ్రీనివాస్, జర్నలిస్టులు రవీందర్ యాదవ్,రామ్ చందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భవన్‌లో సిఎంఆర్ చెక్కులు పంపిణీ

## అందజేసిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు ఆగస్టు 11(నినాదం న్యూస్) :**
పినపాక నియోజకవర్గంలో వివిధ మండలానికి చెందిన బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మణుగూరులో ప్రజాభవంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఆళ్ల పెల్లి మండలానికి చెందిన వాళ్లకి 2 లక్షల 70 వేల రూపాయలు పినపాక మండలానికి చెందిన లక్ష్య 50 వేల రూపాయలు అలాగే కరకగూడెం మండలానికి చెందిన రెండు లక్షల 5000 రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సంబంధిత బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగానే సీఎంఆర్ చెక్కులను బాధితులు అందరికీ పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వివిధ వ్యాధులతో బాధపడుతూ అర్హులైన వారందరికీ సీఎం సహాయనిధి నుంచి ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుంద`ని ఆయన సందర్భంగా పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నివేదికలు సమర్పించడం జరిగిందని దానిలో భాగంగానే ప్రతి గ్రామంలో సిసి రోడ్డు ఉండే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజాభవన్ లో ప్రజల సమస్యలను విధిగా పరిశీలించి పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకుంటున్నామని ఆయన సందర్భంగా పేర్కొన్నారు. త్వరలో అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డు పంపిణీ చేస్తామని అలాగే వృద్ధాప్య పింఛన్లు కూడా అర్హులైన వారికి అందిస్తామని ఆయన సందర్భంగా పేర్కొన్నారు. ఈ వర్షాకాల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని దీనిలో భాగంగానే ప్రతి గ్రామంలో శానిటేషన్ త్రాగునీరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామపంచాయతీ ద్వారా బ్లీచింగ్ పౌడర్ విధిగా త్రాగినీటి బావుల్లో డ్రైనేజీలలో చల్లించి శానిటేషన్ పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అలాగే విద్య వైద్యం పారిశుద్ధ్యం విద్యుత్తి లాంటి మౌలిక సదుపాయాల్లో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అలాగే ఇటీవల రెండు లక్షల రూపాయల రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని మడమ తిప్పని మాట తప్పని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో కార్యకర్తలు నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి మరింత అందాన్ని తెచ్చేవి ఇంటీరియర్ డిజైనర్లు

## - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (నినాదం న్యూస్)**
నూతనంగా చేపట్టే ఇంటి నిర్మాణాల అనంతరం ఇల్లు మరింత అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దబడుటకు ఇంటీరియర్ డిజైన్లు ఎంతగానో దోహదపడతాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందు తెలిపారు. 132 - జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలోని హై టెన్షన్ లైన్‌లో రమేష్, సత్యదేవ్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "డూవుప్" ఇంటీరియర్ డిజైన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి రోజుల్లో ఇంటీరియర్ డిజైన్ అనేది వ్యాపార రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, కుంతి మల్లేష్, పులి మహేష్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.



# మర్కోడులో వైభవంగా ముత్యాలమ్మ బోనాలు



**ఆళ్లపల్లి ఆగస్టు 11 నినాదం న్యూస్**
శ్రావణమాస పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల పరిధిలోని ఆళ్లపల్లి, మర్కోడు గ్రామంలోని గౌడ కులస్తులు ముత్యాలమ్మకు బోనాలు నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం ఉదయం రజకులు ఇంటిముందు మామిడి, వేప తోరణాలు కట్టారు. మహిళలు ఒక్క పొద్దులతో బోనాలు, నైవేద్యం తయారుచేసిన డప్పు వాయిద్యాలు, శివశక్తుల పూనకాలతో ముత్యాలమ్మ గుడికి బోనాలు తీసుకెళ్లి సమర్పించారు. గ్రామాన్ని, పాడి పశు సంపద, పిల్లాపాపలను చల్లంగా చూడు అంటూ ముత్యాలమ్మను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకాన్ని ఎగర వేయాలి

## - డాక్టర్ శీలం పాపారావు

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 11(నినాదం న్యూ):**
భారతీయ జనతా పార్టీ ఇచ్చిన హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని పురస్కరించుకొని, ఖమ్మం నగరంలో కార్యక్రమ ఇన్చార్జి, సీనియర్ నాయకులు ప్రముఖ డాక్టర్ శీలం పాపారావు హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా నగరంలో 1 టౌన్‌లో గల షహీద్ భగత్ సింగ్ విగ్రహాన్ని శుభ్రం చేశారు. అనంతరం భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళులర్పించారు. సందర్భాభంగా ఆయన మాట్లాడుతూ ఆగస్ట్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఈ భారత గడ్డపై పుట్టిన ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరణ చేసి దేశభక్తిని చాట వలసిందిగా విజ్ఞప్తి చేశారు. సహా ఇన్చార్జి వీర వెల్లి రాజేష్ గుప్తా,జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్ర ప్రసాద్, మండల అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్, ప్రధాన కార్యదర్శులు గడిల నరేష్, దీకొండ శ్యాంసుందర్, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు బండ్ల రీగన్ ప్రతాప్, పాలేపు రాము, ఓ బీ సీ మోర్చా అధ్యక్షులు ఊరుకొండ ఖాదర్ బాబా, మహిళా మోర్చా అధ్యక్షురాలు గోలి ఫణి కుమారి, గోలి వెంకటేశ్వర్లు, దాసరి మధు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం

## - ఎమ్మెల్యేని కలిసిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు

**శేరిలింగంపల్లి ఆగష్టు 11(నినాదం న్యూ):**
జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం ఉంటుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హామీ ఇచ్చారు. ఆదివారం నాడు ఎమ్మెల్యేను శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (టియుడబ్ల్యూజె) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్‌లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని కోరారు. టియుడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో సమావేశమై ఇళ్ల నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లిలో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో 2023లో 1 ఎకరం భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. చందానగర్‌లోని సర్వే నెంబర్ 174లో గల 1 ఎకరం భూమిని శేరిలింగంపల్లి జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం నాటి రంగారెడ్డి కలెక్టర్ హరీష్ ప్రొసీడింగ్ నెంబర్ ఎల్సీ 1/2533/2023ని 2023వ సంవత్సరం సెప్టెంబర్ 19వ తేదీన జారీ చేశారని, స్థానిక రెవెన్యూ అధికారులు సైతం సర్వే, పంచనామా నిర్వహించి స్థలాన్ని అప్పగించారని తెలిపారు. తమకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో శేరిలింగంపల్లి టెంజు మాజీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు పి.అమృత్ గౌడ్, ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్,ప్రెస్ క్లబ్, టెంజు నాయకులు, జర్నలిస్టులు ఎల్లేష్, ఖదీర్, షకీల్, కె. రాజు, రాజేష్ గౌడ్, అనిల్ కుమార్ ముదిరాజ్, క్రిష్ణా సాగర్, శివ ముదిరాజ్, ప్రశాంత్ రెడ్డి, హేమంత్ రెడ్డి, యాదయ్య, ప్రభాకర్ రెడ్డి, దేవేందర్, సురేష్, రాజు, ఆనంద్ గౌడ్, సత్యం, రామకృష్ణ, మల్లేష్, శ్రీనివాస్, రాజేష్, రాకేష్, భాస్కర్, అశోక్, కర్రబాబు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడకుల్లో కెఎం ప్రతాప్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 ('నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ నందానగర్ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో,ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎం ప్రతాప్ మాట్లాడుతూ, పురాతనమైన శ్రీ వీర ఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజ స్తంభాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో శుభదాయకమన్నారు. నందా నగర్ వాసులకు, చుట్టుపక్కల ఉన్న బస్తీ వాసులకు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కలిగించాలని భగవంతుని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు హరిబాబు, ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, సంక్షేమ సంఘం అధ్యక్షులు బూడిద కార్తీక్ గౌడ్,శంకర్, దాసు, బాబుమియా, కృష్ణ,సురేష్, సాయి కిరణ్ గౌడ్, రాజు గౌడ్, లక్ష్మణ్,భాగ్య,లక్ష్మీ,ప్రభ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.





## బోనాల పండుగకు

# ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు



**మహేశ్వరం, ఆగస్టు 11 ( నినాదం న్యూస్)**
తెలంగాణ ప్రాంతంలో అత్యంత వైభవంగా జరుపుకునే బోనాల ఉత్సవాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందని ఆలయ చైర్మన్ ఎరుకల విశ్వనాథ్ గౌడ్ అన్నారు. ఆదివారం నాడు వైభవంగా బోనాలు జాతర ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ గ్రౌండ్ అమ్మవారి బోనాల సంబరాలు ప్రపంచ దేశాలకు గుర్తింపు ఉండేలా జాతరలో ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, కందుకూరు శేఖర్ రెడ్డి, అమ్మవారి ఆశీర్వాదంతో దినదిన అభివృద్ధి చెందాలని ఆలయ చైర్మన్ ఎరుకల విశ్వనాథ్ గౌడ్‌కు రూ. 5 లక్షల వేయి విరాళంగా అందించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ నల్ల పోచమ్మ బోనాలు కనుల పండువగా సాగింది. ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విన్యాసాలు సాగించిన పోతరాజులు శివసత్తుల బోనకల్ పూనకాల భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజలు వేడుకలు జాతర సాగింది. అమ్మవారి ఘట్టాలు ఊరేగింపులో మహిళలు ఉదయం ఉపవాస దీక్ష స్వీకరించి సాయంత్రం బోనాలను తయారుచేసి ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారి ఆశీర్వాదంతో అభినందనలు తెలిపారు. సభ్యులందరికీ ప్రత్యేకంగా బోనాలు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల వేడుకలు ప్రతీకగా నిలుస్తాయ న్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని కోరారు. పండుగ సందర్భముగా భక్తులందరూ సామాజిక దూరం పాటిస్తూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మద్ది చైతన్య రెడ్డి, ఆల వెంకట్ రెడ్డి, చేగోని మల్లేష్ గౌడ్, దాసరి వెంకటేష్, చింటూ, జగదీష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, కోయిలకొండ సాయి, కుటుంబ సభ్యులు స్నేహితులు భక్తులు, పెద్దలు ప్రజాప్రతినిధులు అధికారులు వేద పండితులు ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల తర్వాత అ'పూర్వ' కలయిక

**ఇల్లందు,ఆగస్టు11(నినాదం న్యూస్):**
40 ఏళ్ళ తర్వాత చిన్ననాటి స్నేహితులంతా పాత జ్ఞాపకాలతో ఆనందంగా గడిపారు. పట్టణంలోని కళాసి బస్తి బియుపిఎస్ పాఠశాలలో 1984 బ్యాచ్ ఏడవ తరగతికి చెందిన విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. కోట మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమకు విద్య నేర్పి మరణించిన గురువులకు, తోటి విద్యార్థులకు నివాళులర్పించారు. సుదీర్ఘకాలం తర్వాత కలిసి ఆటపాటలతో ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు. భవిష్యత్తులో తమ బ్యాచ్ తరపున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోతు రాజేందర్,రాజశేఖర్,సంజీవరెడ్డి,బాస శ్రీనివాస్,సదానందం,యాకూబ్ పాషా, పూర్ణచంద్రరావు, శివ,సుదర్శన్,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.




# గంజాయి ముఠా అరెస్ట్

## - 53 కిలోల గంజాయి స్వాధీనం
## - సిబ్బందికి ఎస్పీ రోహిత్ అభినందనలు




**ఇల్లందు, ఆగస్టు11 (నినాదం న్యూస్):**
భద్రాచలం నుంచి వయా కొత్తగూడెం,ఇల్లందు మీదుగా ఉత్తరాఖండ్‌కు తరలిస్తున్న 53కిలోల గంజాయి ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి ఎన్.చంద్రభాను తెలిపారు. ఆదివారం మీడియా సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. ఉత్తరాఖండ్‌కు చెందిన లలిత్ మోహన్,ప్రేమ్ వీర్ సింగ్,రాజ్ కుమార్,అమ్రిత్ పాల్‌లు ఒడిస్సాకు చెందిన బెదబ్యాస్ నాయక్ వద్ద కొనుగోలు చేసి ఉత్తరాఖండ్‌కు చెందిన దీపక్, విశాల్ వద్దకు తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారంతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో ఎస్సై సూర్య శనివారం ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వద్ద సాయంత్రం నాలుగు గంటలకు వాహనాలను తనిఖీ చేస్తుండగా UK04W0562 నెంబర్ గల హుండాయ్ గ్రాండ్ ఐ10 కారులో రూ. 13లక్షల 25వేలు విలువ చేసే 53కిలోల గంజాయిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. 3 మొబైల్స్,బ్యాంక్ చెక్కు,పాన్ కార్డులు,ఏటీఎం కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒక వ్యక్తి పారిపోగా నలుగురిని అదుపులోకి తీసుకొని ఎస్ హెచ్ ఓ బత్తుల సత్యనారాయణ కేసు నమోదు చేసి నలుగురు ముద్దాయిలను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నలుగురు ముద్దాయిలు పరారీలో ఉన్నట్లు తెలిపారు. అక్రమంగా గంజాయిని తరలిస్తున్న స్మగ్లర్లను పట్టుకున్న సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపి ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఎస్సై సూర్య,సిబ్బంది పాల్గొన్నారు.



# రైతుని రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం.!

- వైరాలో జరిగే సభను విజయవంతం చేయండి
- ముఖ్యమంత్రి సభకు కార్యకర్తలను దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే
సీఎం రేవంత్ రెడ్డి సభను జయప్రదం చేయండి
- వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్



**కారేపల్లి, ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
కారేపల్లి : ఈ నెల 15న వైరాలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభను జయప్రదం చేయాలని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కారేపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్ అధ్యక్షతన మండలస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసే కార్యక్రమంతోపాటు, సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఈనెల 15న సీఎం రేవంత్ రెడ్డి వైరాకు వస్తున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రికు వైరా నియోజకవర్గ సమస్యలతో పాటు, కారేపల్లి మండల సమస్యలు కూడా విన్నవించుకోవచ్చని తెలిపారు. అందుకే కారేపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు నీటిని కారేపల్లి మండలానికి రప్పించాలని, కొత్తపోడు సమస్యలను పరిష్కరించాలని ,అదేవిధంగా పలుచోట్ల రోడ్లు మంజూరు చేయించి, గుంటలు పడ్డ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య, టిపిసిసి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, కాంగ్రెస్ నాయకులు బానోత్ హీరాలాల్ నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగోడ ఐలయ్య, బానోత్ దేవలా నాయక్, బానోత్ రాంమూర్తి నాయక్, ధారావత్ వినోద్ నాయక్, పెద్దబోయిన ఉమా శంకర్, సురేందర్ మనియార్, గోపాల్ నాయక్, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను నాయక్, గుగులోత్ భీముడు నాయక్, ఈశ్వరి బాయి, ఈసాల ఛాయాదేవి, నాగవేణి, భూక్యా చాందిని, మేదరి వీర ప్రతాప్ (టోని),మోహన్ రావు, మేదరి రాజా,కళ్యాణ్, హనీఫ్, షేర్, షఫీ, గౌస్ పాషా, సేట్రమ్, చందావత్ వినోద్, తోగర శ్రీను, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దేశభక్తి విషయంలో రాజీపడని ధీరత్వం ప్రధాని సొంతం

**-సాహసోపేత నిర్ణయాలకు కేరాఫ్ అడ్రస్ మోదీ**

**-370 ఆర్టికల్ రద్దు ఇందుకు నిదర్శనం**

**-ఆర్మీ జవాన్లే ఈ దేశానికి రియల్ హీరోస్**

**-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్**



**కరీంనగర్, ఆగస్టు 11(నినాదం న్యూస్ ):**
సాహసోపేత నిర్ణయాలకు కేరాఫ్ అడ్రస్ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశభక్తి విషయంలో రాజీలేని ధీరత్వం మోదీ సొంతమన్నారు. 370 ఆర్టికల్ రద్దుతో జమ్మూకాశ్మీర్ భారత్ లో అంతర్భాగమేనని చాటి చెప్పడమే కాకుండా 'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ చలేగా అని నిరూపించిన ధీరోధాత్తుడు నరేంద్రమోదీ అని కొనియాడారు. కేంద్రం తీసుకొచ్చిన 'అగ్ని పథ్' స్కీం ఎంతో మంచిదని, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని రాద్దాంతం చేసి విద్యార్థులను రెచ్చగొట్టి లబ్ది పొందాలని చూశాయన్నారు. ఈ స్కీంలో ఏమైనా ఇబ్బంది ఉంటే ప్రభుత్వం పరిష్కరించేందుకు సిద్దంగా ఉందే తప్ప విపక్షాల వలలో పడి విద్యార్థులు మోసపోవద్దని కోరారు. ఈరోజు కరీంనగర్ లోని రేకుర్తి రాజశ్రీ గార్డెన్ లో నిర్వహించిన ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ 'ఫ్రెషర్స్ డే' కార్యక్రమానికి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై చేసిన ప్రసంగం విద్యార్థులకు స్పూర్తిదాయకంగా నిలిచింది. ఆయన ఏమన్నారంటే... మీరంతా ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ వంటి ఉద్యోగాల కోసం డిఫెన్స్ రంగాన్ని ఎంచుకోవడం నిజంగా చాలా గ్రేట్. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ లో పనిచేయడమంటే దేశానికి సేవ చేయడమే. అంత గొప్ప అవకాశం కోసం ఎదురు చూస్తున్న మీరంతా నిజంగా దేశభక్తులే. విద్యార్థుల్లో దేశభక్తి, నైతిక విలువలు పెంచుతూ క్రమశిక్షణను అలవర్చుతూ అత్యున్నతంగా తీర్చిదిద్దుతున్న ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకులకు హ్యాట్సాఫ్ చెబుతున్నా. నా దగ్గరున్న సమాచారం మేరకు గత ఏడేళ్లలో ఈ అకాడమీ నుండి దాదాపు 2 వేల మంది విద్యార్థులు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలకు ఎంపికయ్యారంటే ఆషామాషీ వ్యవహారం కాదు. ఎంతో నిబద్ధతతో, పట్టుదలతో శిక్షణనిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఢిల్లీ ఢిఫెన్స్ అకాడమీ నిర్వాహకులకు నా అభినందనలు. టెన్త్, ఇంటర్మీడియట్ విద్యార్హతతోనే డిఫెన్స్ ఉద్యోగాలు సాధించాలనే తపనతో చిన్న వయసులోనే డిఫెన్స్ శిక్షణ అకాడమీలో చేరి పట్టుదలతో శ్రమిస్తున్న మీ అందరికీ అన్నగా ఆశీర్వదిస్తున్నా. దేశం కోసం సేవ చేయాలని మిమ్ముల్ని ఇక్కడికి పంపిన మీ తల్లిదండ్రులు నిజమైన దేశభక్తులు వారందరికీ హ్యాట్సాఫ్. ఆర్మీలో పని చేయడం అంటే దేశానికి సేవ చేసే అవకాశం దొరకడమే. ఈ అవకాశం అందరికీ లభించదు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అగ్నిపథ్ అనే ఒక గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టారు. అగ్నిపథ్ స్కీం రావడంతో పెద్ద ఎత్తున అగ్నివీరులుగా గుర్తించి నాలుగేళ్లపాటు శిక్షణ ఇస్తున్నాం. నాలుగేళ్ల తరువాత వంద మందిలో 25 శాతం మందిని సెలెక్ట్ చేసి ఆర్మీలో చేర్చుకుంటున్నాం. మిగిలిన వాళ్లకు కార్పస్ ఫండ్ పేరిట 5 లక్షలతోపాటు కేంద్రం మరో 5 లక్షలు, మరో లక్ష వడ్డీ కలిపి మొత్తం 11 లక్షల రూపాయలకు నగదును కేంద్రం అందజేస్తుంది. భవిష్యత్తులో జరిగే ఆర్మీ రిక్రూట్ మెంట్ లో అగ్ని వీరులకు 10 శాతం రిజర్వేషన్ కోటాను ప్రకటించింది. 4 ఏళ్లపాటు ఉద్యోగం చేసే సమయంలో ఏదైనా జరిగితే 48 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వస్తుంది. విధి నిర్వహణలో చనిపోతే 44 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా నష్ట పరిహారాన్ కూడా చెల్లించడం జరుగుతుంది. ఈ సర్వీసులో అంగవైకల్యం కలిగితే కూడా పరిహారం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సతీష్ రెడ్డి, ట్రాస్మా నాయకులు యాదగిరి శేఖర్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, పెద్దపల్లి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి తండాలో దుర్గమ్మ గుడికి రూ.50 వేల బోరు, మోటార్ అందజేత



**కేసముద్రం ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
కేసముద్రం పట్టణ పరిధిలో బ్రహ్మంగారి గుడి తండా లో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయంలో 50 వేల సొంత నిధులతో నీటి బోరును మరియు మోటర్ వేయించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి,దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా అల్లం నాగేశ్వరావు కుటుంబం పై ఉండాలని మనస్పూర్తిగా ఆకాంక్షించారు...ఈ కార్యక్రమంలో బండారు దయాకర్,అల్లం గణేష్, మాజి వార్డ్ సభ్యుడు బలు నాయక్, బదవత్ సుమన్, గుగులోత్ వీరు,నరేష్, బదవత్ శ్రీను, బదవత్ వెంకన్న,సేవల్,బనోత్ శ్రీను,భీమా,మహేష్, జీవుల,భోజ్య, బద్రు, రావి,సీతారాం,కుమార్, సురేశ్, ప్రభూ, హరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జక్కుల



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట పట్టణం హనుమకొండ లో ఆదివారం పలు వివాహ కార్యక్రమాలకు హాజరు కావడానికి హనుమకొండ జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం, సుస్వాగతం పలికిన 62 వ డివిజన్ కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్ యాదవ్, ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న, మహిళా అధ్యక్షురాలు బంక సరళ, సంపత్, నీలం రజిని వేణు,కుమార్,బొంద్యాలు, రమేష్, శ్రీనివాస్,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వరంగల్ జిల్లా సోషల్ మీడియా సమావేశం



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్ జిల్లా సోషల్ మీడియా సమావేశం మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావు, టి పి సి సి రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పెట్టెం నవీన్ ఆదేశానుసారం ఆదివారం గ్రేటర్ వరంగల్ ఓ సీటీ లో కాంగ్రెస్ వరంగల్ తూర్పు క్యాంపు ఆఫీస్ యందు ఉదయం 10 గంటలకు వరంగల్ జిల్లా, వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలో జరిగిందని, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి తెలిపారు.వరంగల్ జిల్లా లో గల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ల జిల్లా స్థాయి సమావేశం జరిగిందని, అందరు సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు, ఇంకా ఇంట్రెస్ట్ వున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పనిచేస్తా అనే ఆసక్తి వున్న వారు కూడా విధిగా హాజరైనారని, ఈ సమావేశాన్ని విజయవంతం చేశారని, వరంగల్ జిల్లా పరిధిలో మంత్రి ఆదేశాల మేరకు రివ్యూ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఇంకా భవిష్యత్తులో ఏవిదంగా ముందుకు పోవాలో ప్రణాళిక లు భవిష్యత్ కార్యచరణ లు రూపొందించుకోవడం జరిగిందని, సమావేశం గురించి వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సోమ లక్ష్మి వివరించారు.

## వివాహాది శుభకార్యాలకు హాజరై కానుకలు అందజేసిన కార్పొరేటర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 16వ డివిజన్ పరిధిలోని పలు వివాహాది శుభకార్యాలకు హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపి వారికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చల్లా కానుకలు అందజేసిన స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 ( నినాదం న్యూస్):**
అమ్మవారు ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఏఐసిసి రాష్ట్ర కార్యదర్శి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర నాయకులు కొప్పుల వేనారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 16 వ వార్డులో గల ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని అన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మారం వెంకట్ రెడ్డి, ట్రెజరర్ జితేందర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో ఘనంగా బోనాల పండుగ





**కేసముద్రం, ఆగస్టు 11(నినాదం న్యూస్):**
మండలంలోని కేసముద్రం గ్రామపంచాయతీలో బోనాల ఉత్సవాల సంబరాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతిక ప్రతీక బోనాలు సకల జనులు సుఖశాంతులతో ఉండాలని కోరుకునే ప్రజల ఇష్టమైన పండుగ బోనాల పండుగ తెలంగాణ సాంప్రదాయ ప్రతీక బోనాల పండుగ అధిక శ్రావణ మాస ఆశ్లేష కార్తెలో గ్రామదేవతలను ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో భాగంగా ఆయా గ్రామాలలో ఆదివారం నాడు భక్తిశ్రద్ధలతో ఆడపడుచులు తలపై బోనంఎత్తి మన శరీరం బోనపు కుండకు ప్రతీక అనుకుంటే కుండలోని అన్నం జీవ శక్తికి సంకేతం. బోనం కుండపై వెలిగేదీపం ఆత్మజ్యోతిని పరంజ్యోతితో మమేకం చేయాలన్నది బోనాల సంబరాల అంతర్యంగా భావించి ముత్యాలమ్మ తల్లి అమ్మవారి దేవాలయాలకు చేరుకొని అమ్మవారికి బోనం నైవేద్యంగా సమర్పించారు. మరియు ముత్యాలమ్మ తల్లికి బంగారు ముక్కుపుడక వెండి కళ్ళు పోచమ్మ తల్లి. ఇచ్చారు. చల్లగా చూడమ్మా అంటూ భక్తులు వేడుకున్నారు. మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్,మాజీ వాడు సభ్యులు తరాల వెంకన్న, టౌన్ ఉపా ధ్యక్షుడు రేణిగుంట్ల సుధాకర్, గ్రామ పెద్దలు, రమేష్, చారి, యాదగిరి పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫికెట్స్ అందజేత



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 11( నినాదం న్యూస్):**
ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాప్ రెండు రోజుల శిక్షణ తరగతులు ఆదివారం ముగియడంతో శిక్షణ తీసుకున్న 30 మంది ట్రైనర్స్ కు నిజామాబాద్ టి జి ఎస్ ఆర్ టి సి ఆర్ ఎం సరస్వతి సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ రీజియన్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్, సీనియర్ లాయర్ గోవర్ధన్ డైరెక్టర్ సరిత, పానుగోతు రవికుమార్, అంజిరెడ్డి ,సాయికిరణ్ ,ఆనంద్ బాబు, జహంగీర్ ,పన్నీరు హర్షిత, తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ ప్రస్థానం సదస్సు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
టీఎస్ యుటిఎఫ్ ప్రస్థానం సదస్సును ఆదివారం జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ భవన్ లో నిర్వహించారు . ఈ సదస్సుకు శాసనమండలి సభ్యులు అలుగు బెల్లి నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు .ప్రభుత్వాలు రాజ్యాంగ లక్ష్యాల సాధన కోసం పనిచేసినప్పుడు అందరికీ సమన్యాయం జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న డిఏలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని నాణ్యమైన భోజనం అందించుటకు మధ్యాహ్నం భోజన రేట్లను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, కన్వీనర్ యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, అరుణ భారతి ,వెంకటయ్య, వీరారెడ్డి ,పాపిరెడ్డి, నాగేశ్వరరావు, రమేష్, సాంబయ్య ,సిహెచ్ రమేష్ ఇతరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయం నందు శంకర నేత్రాలయ కంటి వైద్యశాల, నాట్య జ్యోతి కూచిపూడి డ్యాన్స్ వారి ఉచిత కంటి పొర చికిత్స శిబిరం వారి సహకారంతో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజి ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట పట్టణ ప్రజలందరూ ఈ యొక్క గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ సంస్థల ఆధ్వర్యంలో కంటి చూపు మందగించినవారు, కంటి సమస్యలు ఉన్నవారు నిపుణులైన డాక్టర్ల చేత కంటి పరీక్ష చేయించుకొని ఏమైనా సమస్యలు ఉంటే ఆపరేషన్ చేయడానికి కూడా వారు ముందుకు వస్తున్నారు. కాబట్టి ఈ ఒక గొప్ప అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. తదనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మున్సిపల్ కార్మికురాలిని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించి, మంచి వైద్య%శీ% అందించాలని ఆయన డాక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ కంటి వైద్యశాల, నాట్య జ్యోతి కూచిపూడి డ్యాన్స్ సంస్థల అధినేతలు, ఆర్గనైజర్లు, డాక్టర్లు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 ( నినాదం న్యూస్) :**
సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఊర రామ్మూర్తి యాదవ్, గట్టు శ్రీను, ఫరూక్ ఇతరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యోగి రెడ్డికి నివాళులర్పించిన మరిపెడ జర్నలిస్టులు



**డోర్నకల్ /మరిపెడ ఆగస్టు 11(నినాదం న్యూస్):**
వరంగల్ లో ఆత్మహత్య చేసుకున్న జర్నలిస్టు యోగి రెడ్డి,కూతురు చిత్రపటానికి మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై ప్రభుత్వ అతిథి గృహం ముందు మరిపెడ జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.గత ప్రభుత్వం జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలో వచ్చిన తర్వాత జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పిస్తామని చెప్పిన మాట అలాగే ఉండిపోయిందన్నారు.ఇప్పటికైనా జర్నలిస్టుల సమస్యలను చిత్తశుద్ధితో ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఆత్మహత్య చేసుకున్న జర్నలిస్ట్ యోగి రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు జర్నలిస్టులు ఆత్మ విశ్వాసం కోల్పోకుండా ఒత్తిడిని ఎదుర్కొనే అలవాటు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు విష్ణు,చంద్రశేఖర్,అనంత రాములు,రాజేష్,నృజన్,వెంకటేశ్వర్లు,నాగరాజు,ప్రభాకర్, సారథి,వెంకటేశ్వర్లు,సుధాకర్,సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# మద్యాన్ని ఎక్కువ ధరలకు అమ్మేవారిని గుర్తించి కేసులు నమోదు చేయాలి

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎక్సైజ్ శాఖ పోలీస్‌లకు ఆదేశం**



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
హనుమకొండ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం పోలీస్, ఎక్సైజ్ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో బెల్ట్ షాపుల నివారణ కు పోలీసు, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.వైన్ షాప్ నిర్వాహకులు మద్యాన్ని ఎం ఆర్ పి ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్న వారిని వెంటనే గుర్తించి, లైసెన్సు రద్దు చేసి, కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. నాటుసారాయికి ఉపయోగించే ముడి పదార్థాలైన బెల్లం, పటిక అమ్మేవారిని ముందే గుర్తించి సంబంధిత అధికారుల ముందే బైండోవర్లు చేయాలన్నారు. గ్రామాలలో బెల్ట్ షాపు నివారణ, నాటుసారాయి తయారు, రవాణా, సేవించే ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి బెల్లం,మద్యం తెచ్చేవారిపై కఠినంగా వ్యవరించాలని ఆదేశించారు. గంజాయి, మత్తు పదార్థాలు, అక్రమంగా మద్యం సరఫరా చేసే వారిపై,వ్యాపారం చేసేవారి పై రహస్యంగా సమాచారం సేకరించి, పట్టుకుని కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సిబ్బంది, పాల్గొన్నారు.

## పెద్ది లచ్చమ్మ పార్ధవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జంగా



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాతృమూర్తి పెద్ది లచ్చమ్మ మరణించగా ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు అర్పించి ఆమె కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలియజేస్తున్న తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీ అన్నారంలో ఘనంగా బోనాల పండుగ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (నినాదం న్యూస్) :**
సూర్యాపేట మండలం కేటీ అన్నారం గ్రామంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ నిధుల నుండి దేవాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం ఆలయ సిబ్బంది శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెలుగు వెంకన్న ,షఫీఉల్ల నాయకులు వల్దాసు దేవేందర్, జ్యోతుల కరుణాకర్, పిల్లల రమేష్ నాయుడు,గంధం సత్యనారాయణ, కారసాని వెంకటరెడ్డి ,బైరెడ్డి భీమిరెడ్డి, పి. శ్రీనివాస్ రెడ్డి, అరబాచారి పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్‌లో నల్ల బెల్లం పట్టివేత



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 11 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో నిజామాబాద్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, నిజామాబాద్ రైల్వే పోలీసులు, నిజామాబాద్ ఎక్సైజ్ అధికారులు విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు. ఆదివారం నిజామాబాద్ మీదుగా ముంబై వెళ్తున్న దేవగిరి ఎక్స్ప్రెస్ రైలులో సోదాలు నిర్వహించారు. ఒక రైల్వే భోగిలో 120 కిలోల నల్ల బెల్లం, 250 కిలోల పట్టికను స్వాధీనం చేసుకున్నారు. రెండు ముడి పదార్థాలతో నాటుసారా లేదా గుడుంబా తయారు చేస్తారని పోలీసులు తెలిపారు. ముడి సరుకును తరలిస్తున్న వారికోసం గాలించగా ఎవరు దొరకలేదని తెలిపారు. వరంగల్ నుంచి ముడి సరుకులు రవాణా చేస్తున్నారని అనుమానిస్తున్నారు. ఈ మేరకు నిజామాబాద్ ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసినట్టు ఎస్ హెచ్ఓ దిలీప్ తెలిపారు.

## ప్రగతిశీల మహిళా సంఘం నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 11 (నినాదం న్యూస్) :** పిఓడబ్ల్యు నిజామాబాద్ జిల్లా 7వ మహాసభ నగరంలోని ద్వారక నగర్ లోని ఇఫ్ట్?కార్యాలయంలో జరిగింది. జిల్లా మహాసభలో పీవోడబ్ల్యూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలుగా ఆకుల అరుణ (నిజామాబాద్),ఉపాధ్యక్షులు గా లక్ష్మి(బాల్కొండ), అగ్గు సునీత( మోపాల్), జిల్లా ప్రధాన కార్యదర్శి భారతి(మెంట్రాజ్ పల్లి), సహాయ కార్యదర్శులు పుష్పాలత( బోధన్), లాస్య(ఆర్మూర్), కోశాధికారి జి.సంజన(నిజామాబాద్), జిల్లా కార్యవర్గ సభ్యులుగా విజయలక్ష్మి(బోధన్), చిట్టెక్క(ఆర్మూర్),వి.పద్మ(దర్పల్లి), వేల్పూర్ లక్ష్మి( తాడెం), దేశెట్టి రాధ ( బోర్గం( పి),నీలం లక్ష్మి(నిజామాబాద్),మహ్మద (ఆర్మూర్),టి.లక్ష్మి ( రాంపూర్), స్వప్న ( నిజామాబాద్)లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ తెలిపారు. ఈ మహాసభలో పలు తీర్మానాలు చేశారు.

## మరిపెడ సిఐగా రాజ్‌కుమార్ గౌడ్



**డోర్నకల్ ఆగష్టు 11(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల సిఐగా రాజ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘట నలు జరగకుండా శాంతి భద్రతలను కాపాడతా నన్నారు.

## పంద్రాగస్టు వేడుకల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-అదనపు కలెక్టర్ రాంబాబు**



**జగిత్యాల, ఆగష్టు 11(నినాదం న్యూస్):** స్వాతంత్ర దినోత్సవాన్ని సందర్భంగా ఏర్పాట్లను అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు.ఆదివారం పట్టణంలో పరేడ్ గ్రౌండ్లో లో స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా రెవెన్యూ సిబ్బందితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం త్వరితనగా తగిన అన్ని పనులు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమములో, రెవెన్యూ సిబ్బంది,సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

## నేటి నుంచి నూతన భవనం నుండి జిల్లా పోలీస్ సేవలు

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల, ఆగష్టు 11(నినాదం న్యూస్ ):** జిల్లా పోలిస్ శాఖ కోసం జిల్లా కేంద్రంలో కొత్త భవనం నిర్మించిన విషయం జిల్లా ప్రజలకు విదితమే. ఇక నుంచి నూతన పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించడం జరుగుతుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండండి

- సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండండి
- గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టండి
- మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టండి
- స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి
- గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టండి
- ఎంపిడిఓలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి ప్రణవ్ సూచన



**జమ్మికుంట, ఆగస్టు 11 (నినాదం న్యూస్):** వర్షాకాలం సందర్భంగా గ్రామాలలో డెంగ్యూ,మలేరియా లాంటి వైరల్ జ్వరాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ఆ భాధ్యత ఆయా మండలాల ఎంపిడిఓలు తీసుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట,హుజురాబాద్ మున్సిపల్ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని కోరారు. ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసరాల్లో చెత్త,నీరు నిల్వఉండ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అంతేకాకుండా గ్రామాల్లో పారిశుధ్యంపై ఎంపిడిఓలు ఆయా శాఖల అధికారులతో సమన్వయపరుస్తూ ప్రత్యేక దృష్టి పెట్టాలని,మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటిని,గ్రామాల్లో నీటి సరఫరా చేసే ట్యాంకులను, మినరల్ వాటర్ ప్లాంట్ లను శుభ్రంగా ఉంచుకోవాలనీ ప్రణవ్ సూచించారు. వీలైనంత వరకు ప్రజలకు అవగాహన కల్పించేలా చేయాలనీ కోరారు.వర్షాకాలం ప్రభుత్వం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం పట్ల అందరికీ అవగాహన పరచాలని దీన్ని సక్రమంగా అమలు చేస్తే వైరల్ జ్వరాల నుండి తప్పించు కోవచ్చని సూచన చేశారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అధికారుల సూచనలు ప్రజలు పాటించాలని ముఖ్యంగా మన ఇంటి పరిసర ప్రాంతాల్లో దోమలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. వీలైనంత వరకు పరిసర ప్రాంతాలను డ్రైగా ఉంచుకోవాలని ఎక్కువగా నీరు నిలువ లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికే నియోజకవర్గ ప్రజలు విష జ్వరాల బారిన పడి అల్లాడిపోతున్నారని తగు జాగ్రత్తలు తీసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఉండవచ్చని ఆయన తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని ఆయన సూచించారు. మనం ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని ఆరోగ్యం పట్ల అలసత్వం చేయడం మంచిది కాదని ఏమాత్రం అనారోగ్యంతో ఉన్న వెంటనే డాక్టర్ను సంప్రదించాలని ఆయన సూచించారు. నియోజకవర్గం లోని ప్రభుత్వ హాస్పిటల్లో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం విష జ్వరాలపై ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారని ఆయన తెలిపారు.

# ఘనంగా బంజారుల తీజ్ వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 11 (నినాదం న్యూస్) :** బంజారుల తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్ నుండి కోర్టు వరకు బంజారులు ర్యాలీని నిర్వహించారు. తీజ్ ఉత్సవం దీనిని తీజారి అని కూడా పిలుస్తారు. ఇది భారతదేశంలోని సంచార తెగకు చెందిన బంజారా సమాజానికి సంబంధించిన ముఖ్యమైన వేడుక. బంజారాలకు గొప్ప సాంస్కృతిక వారసత్వం ఉంది. తీజ్ గిరిజనుల సంప్రదాయాలలో ముఖ్యమైన భాగం. హిందూ పురాణాలలో మూలాలున్న ఈ పండుగ పురాతన కాలం నాటిది. వైవాహిక ఆనందం భక్తికి ప్రతీకగా శివ పార్వతిల కలయికను తీజ్ గుర్తుచేస్తుంది. తీజ్ శ్రావణ మాసం (జూలై-ఆగస్టు) యొక్క ప్రకాశవంతమైన సగం యొక్క మూడవ రోజున గమనించబడుతుంది. బంజారా మహిళలు తమ భర్తలు, కుటుంబాలకు ఆశీర్వాదం కోసం పార్వతీ దేవి కటాక్షం కొరకు ఉపవాసం, ప్రార్థనలు, పూజలు చేసారు. ఈ పూజ కార్యక్రమంలో పువ్వులు, ఆకులు, రంగురంగుల రంగోలీలతో గృహాలు, దేవాలయాలను అలంకరిస్తారు. జానపద పాటలు పాడుతూ సాంప్రదాయ నృత్యాలు చేస్తారు. పార్వతీ దేవికి ప్రార్థనలు, పండ్లు స్వీట్లు సమర్పించారు. ఒకరికి ఒకరు బహుమతులు, సాంప్రదాయ వస్త్రాలను మార్పిడి చేసుకుంటారు. తీజ్ వైవాహిక సామరస్యం, ప్రేమ, భక్తి యొక్క ప్రాముఖ్యతను బలపరుస్తుంది. ఇది బంజారా సంస్కృతి, సంప్రదాయాలు సమాజ బంధాన్ని ప్రదర్శిస్తుంది. ఈ పండుగ బంజారా ప్రజల మధ్య ఐక్యత, సంతోషం, వేడుకలను ప్రోత్సహిస్తుంది. నిజామాబాద్ నగరంలో ఈ నెల 3వ తేదీ నుండి గిరిజన బంజారా మహిళలు యువతులు ఎంతో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పెళ్లికాని ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు ఎంతో భక్తిశ్రద్ధలతో గోధుమ విత్తనాలతో కూడిన బుట్టలకు ఎంతో పవిత్రంగా నీరు పోసారు. ఐదు రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో బంజారా గిరిజన యువతులు తమ భవిష్యత్తు బాగుండాలని, సౌభాగ్యం నిండు నూరేళ్లు ఉండాలని నిర్వహించారు. ఇది గిరిజనుల ఆనవాయితీ. తొమ్మిది రోజులు పెళ్లికాని ఆడపడుచులు పూజలు నిర్వహించిన అనంతరం నగరంలోని ఖిల్లా ప్రాంతంలో ఉన్న రఘునాథ చెరువులో నిమజ్జనం చేసారు. బంజారా తీజ్ ఫెస్టివల్ అనేది ఒక శక్తివంతమైన అర్థవంతమైన వేడుక, ఇది సంఘం యొక్క గొప్ప వారసత్వం, సాంస్కృతిక గుర్తింపును ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమంలో డా.బిలోజి నాయక్, బలరాంనాయక్, మోతిలాల్, హరికృష్ణ, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం అమెరికా టూరు పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు సరైనవి కావు



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలపై హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడే విధానం సరైంది కాదని ప్రియమైన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి బృందం పది రోజుల పర్యటనలో భాగంగా అమెరికాలో 8 రోజులు దక్షిణ కొరియాలో రెండు రోజులు పర్యటించి దాదాపుగా 52 సమావేశాలకు హాజరై 50వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా పెట్టుకొని ప్రధానమైన కంపెనీ అయినటువంట కాగినిజెంట్ హైటీ కంపెనీ కావచ్చు వాష్ కర్ర హోల్డింగ్స్ ప్రముఖ కంపెనీలతో సమావేశమై పెట్టుబడులను ఆహ్వానించడం జరిగింది. ఈ కంపెనీలు ఏర్పడడం వలన తెలంగాణలో ఉన్నటువంటి 50 వేల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అదేవిధంగా దక్షిణ కొరియాలోని ఎల్ జి,సంసంగ్ కంపెనీల తో ఒప్పందం ఏర్పరచుకొని దేశంలో ఉన్నటువంటి అగ్ర కంపెనీలను తెలంగాణలో ఏర్పాటు చేసి చైనాతో పోటీపడే విధంగా అభివృద్ధి సాధించడం లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి బృందం, వివిధ కంపెనీల సీఈఓలు,వ్యాపారవేత లతో చర్చలు జరుపుతున్నారని ఇది తెలంగాణ నిరుద్యోగులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యడానికే చర్చలు జరుగుతున్నాయని ఇలాంటి విషయాలకు సానుకూలంగా స్పందించడమే కాకుండా వక్రీకరించడం చాలా దురదృష్టకరమని ఎండీ సాహెబ్ హుస్సేన్ అన్నారు

## అంగరంగ వైభవంగా ఏసిపి శ్రీనివాస్ జి కూతురు వివాహం

**-నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రణవ్**



**జమ్మికుంట, ఆగస్టు 11 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి కూతురు సంజన ఉదయ్ ల వివాహం ఆదివారం హనుమకొండ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. హుజరాబాద్ ఏసిపి గా పనిచేస్తున్న సిహెచ్ శ్రీనివాస్ జి కి నియోజకవర్గం లో అన్ని వర్గాల ప్రజల తో మంచి ఆత్మీయ సంబంధాలు ఉండడంతో ఆయన కూతురు వివాహం ఆదివారం హనుమకొండలోని ఒక ఫంక్షన్ హాల్ లో జరగగా నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు నాయకులు కార్యకర్తలు అధికారులు భారీ ఎత్తున తరలివెల్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. సౌమ్యుడు గా పేరు ఉన్న శ్రీనివాస్ జి కూతురు వివాహం తమ ఇంటి వివాహం గా భావించి ఆయన ఆహ్వాన మేరకు భారీ ఎత్తున నియోజకవర్గం నుండి తరలి వెల్లగా అందరిని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తూ వారికి ఆతిథ్యం అందించి పంపినారు. ఆదివారం జరిగిన ఈ వివాహానికి హుజరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తోపాటు జమ్మికుంట హుజరాబాద్ మునిసిపల్ చైర్మన్ లు తక్కల్లపల్లి రాజేశ్వరరావు గందె రాధిక శ్రీనివాస్ పలువురు టిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య తుమ్మేటి సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిండు నూరేళ్లు చల్లగా ఉండు చెల్లెమ్మ



**జమ్మికుంట, ఆగస్టు 11 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడు ను ఆదివారం ఆమె పుట్టినరోజు సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చల్లంగా ఉండు చెల్లెమ్మ అంటూ దీవించాడు. రేణుక పుట్టినరోజు సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబును కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ఆమెకు మిఠాయి తినిపించి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆమెను దీవించారు. కాంగ్రెస్ పార్టీకి మీ సేవలు అవసరమని మీ సేవలను ఇలాగే కొనసాగిస్తూ పార్టీ అభివృద్ధి కొరకు కష్టపడి పని చేయాలని వారికి మంత్రి సూచించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తున్న మీ దంపతులు ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దీవించారు. అనంతరం రేణుక శివకుమార్ గౌడ్ దంపతులు మాట్లాడుతూ ఊపిరి ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటామని కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తామని మంత్రి పొన్నం ఆశీస్సులతో నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాలతో పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం పోరాటాలు చేస్తామని వారు తెలిపారు. అభిమానంతో మమ్మల్ని ఆశీర్వదించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ కు ధన్యవాదాలు తెలిపారు

## నేత్రదానం చేయండి మరొకరికి చూపును ప్రసాదించండి

**-నేత్రదానం పై అవసరమైన అపోహలు అవసరం లేదు**

**-సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి నరహరి**



**జమ్మికుంట, ఆగస్టు 11 (నినాదం న్యూస్) :** నేత్రదానం చేయండి మరొకరికి చూపును ప్రసాదించండి అంటూ నేత్రదానం పై అవగాహన కల్పించిన సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి నరహరి. ఆదివారం జమ్మికుంట పట్టణంలో ఇటీవల మృతి చెందిన దోమకుట్ల వెంకటరాజం అనే వ్యక్తి కనులను అతని కుటుంబ సభ్యులు దానం చేయగా ఆ కన్నులతో మరో ఇద్దరికి చూపు రావడం జరిగిందని ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దోమకుంట్ల వెంకట్రాజం సంస్మరణ సభను వారు నిర్వహించారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ, మనిషి జీవించినప్పుడే కళ్ళతో పని ఉంటుందని చనిపోయిన తర్వాత ఆ కనులు మన శరీరంతో పాటు మట్టిలో కలిసి పోవాల్సిందే మనం లేకున్నా మన కళ్ళు ఈ ప్రపంచాన్ని చూడాలంటే చనిపోయిన తర్వాత మన కండ్లను దానం చేయడం గొప్ప విషయం అని ఆయన అన్నారు. మా మీద నమ్మకంతో మేము చెప్పిన మాటలను ఆలోచించి వెంకటరాజం కుటుంబ సభ్యులు అతని కండ్ల ను దానం చేయడం శుభ సూచకమని ఆయన ఈ సందర్భంగా వారిని ప్రశంసించారు. మన మరణానంతరం కూడా మన కనులతో మరో ఇద్దరికి చూపు వస్తుందని కండ్లను దానం చేయడం వల్ల ఎలాంటి నష్టాలు ఉండవని 10 నిమిషాల పని అని ఆయన తెలిపారు. నేత్రదానం చేయాలనుకునేవారు మా సదాశయ ఫౌండేషన్ సభ్యులను సంప్రదించాలని మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు. ఇద్దరు అందులకు చూపును ప్రసాదించిన వెంకట్రాజం భార్య విజయలక్ష్మి కుమారులు కోడలు రమేష్ అనిత శ్రీనివాస్ స్వాతి లకు కూతురు అల్లుడు భారతి దేవి చంద్రశేఖర్ లకు వారు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒల్లాల బాబు శెట్టి రావికంటి భగవాన్ దేవునూరి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించాలి

**-మండల అధ్యక్షుడు పూదరి విజయ్‌కుమార్ గౌడ్**



**జమ్మికుంట,ఆగస్టు 11 (నినాదం న్యూస్):** ఈ నెల 18వ తారీఖున జరిగే సర్వాయి పాపన్న 374 వ జయంతి గ్రామ,గ్రామాన వాడవాడల ఘనంగా నిర్వహించాలని సర్వాయి పాపన్న కీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పూదరి విజయ్ పిలుపునిచ్చారు.జమ్మికుంట పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమల్లు గౌడ్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ బడుగు,బలహీనుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని అలాంటి వ్యక్తి జన్మదిన ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు.రానున్న రోజుల్లో గీత కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వానికి తమ సమస్యలను తెలుపుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు మూటబోతుల దేవేందర్ గౌడ్,గౌడ సంఘం సీనియర్ నాయకులు బుర్ర నర్సయ్య గౌడ్,పూదరి శ్రీనివాస్ గౌడ్,మోతుకూరి శ్రీనివాస్ గౌడ్,దాసరి రామ్మూర్తి గౌడ్,దొమ్మటి రాజు గౌడ్,శ్రీపతి సురేష్ గౌడ్,పచ్చమట్ల మొగిలి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానరత్న పురస్కార తొలి గ్రహీత గోవిందరాజన్ పద్మనాభన్

జాతీయ స్థాయిలో ఈ ఏడాది నుండే కొత్తగా ప్రారంభించిన "రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కార్" అవార్డులను కేంద్ర ప్రభుత్వం 7 ఆగస్టు 2024 న ప్రకటించింది. శాంతి స్వరూప్ భట్నాగర్ ప్రైజ్‌తో సహా ఇప్పటికే ఉన్న అన్ని సైన్స్ అవార్డులను రద్దుచేసి ఈ కొత్త అవార్డులను ఈ సంవత్సరం నుండి ఇవ్వాలని గత యేడాది నిర్ణయించారు. వీటిని శాస్త్ర, సాంకేతిక రంగాలలో అత్యుత్తమ స్ఫూర్తి దాయకమైన ఆవిష్కరణల రూపకర్తలకు వ్యక్తిగతంగా లేదా జట్టుకు( టీమ్ ) అందిస్తారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో సుమారు మూడువందల అవార్డులను ఏకీకృతం చేయడం ద్వారా వివిధ విభాగాల్లో శాస్త్రీయ నైపుణ్యాన్ని గుర్తించడానికి ఈ కొత్త అవార్డులు ఒక వేదిక కాబోతుంది. ఇవి శాస్త్ర సాంకేతిక రంగాలలో నూతన ఆవిష్కరణలు, పరిశోధనలలో తదుపరి తరం శాస్త్రవేత్తలను ప్రోత్సహించి ఉత్తేజం ఉత్సాహాన్ని ఇనుమడింపజేస్తాయి. విజ్ఞాన్ యువ అవార్డులు ప్రత్యేకంగా యువ శాస్త్రవేత్తలపైనే దృష్టి సారిస్తాయి. వీటిలో జట్టు లేదా బృంద అవార్డును చేర్చడం ద్వారా ఆధునిక శాస్త్రీయ ప్రయత్నాలలో సహకార పరిశోధన యొక్క ప్రాముఖ్యతను గుర్తించవచ్చు. ఈ అవార్డులు శాస్త్రీయ విజయాల స్థితిని అంతర్జాతీయ స్థాయికి పెంచుతాయి. సైన్స్ అండ్ టెక్నాలజీలో కెరీర్‌లను కొనసాగించడానికి మరింత మంది శాస్త్రవేత్తలను ప్రేరేపిస్తాయి.

ఏయే రంగాలలో ఇస్తారు:పదమూడు రంగాలకు చెందిన శాస్త్రవేత్త(లు)లను ఎంపిక చేస్తారు. అవి భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం , జీవశాస్త్రం, గణితం మరియు కంప్యూటర్ సైన్స్, భూగర్భ శాస్త్రం, వైద్యం, ఇంజనీరింగ్, వ్యవసాయం, పర్యావరణ శాస్త్రం , నూతన సాంకేతిక ఆవిష్కరణలు , అణుశక్తి, అంతరిక్షం, ఇతర శాస్త్రాలు. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా గౌరవ రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డులను అందజేస్తారు. నాలుగు విభాగాలలో ఈ పురస్కారాలు అందజేయబడతాయి.విజ్ఞానరత్న (విఆర్ ): ఈ అవార్డు జీవితకాలంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో విజయాలు సాధించిన విశిష్ట వ్యక్తులకు గరిష్టంగా మూడు అవార్డులు ఇవ్వబడతాయి.శాస్త్ర సాంకేతిక రంగాలలో విశేషంగా కృషి చేసిన వ్యక్తులకు గరిష్టంగా 25 అవార్డులు బహుకరిస్తారు.

## ఫ్రీడమ్ ఫైటర్స్ త్యాగాల ఫలితమే భారత దేశ స్వాతంత్ర్యం

### -బిజెపి నేతలు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కొలగని శ్రీనివాస్



**కరీంనగర్, ఆగస్టు 11(నినాదం న్యూస్):** దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన ఎంతోమంది మహనీయులు ఉన్నారని, వారందరి త్యాగ ఫలితమే భారతదేశ స్వాతంత్రమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ అన్నారు. హర్ గర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పట్టణ బిజెపి (ఒకటవ) ఇన్చార్జి , కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్ పట్టణంలోని సుభాష్ నగర్ లో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్, గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహం వద్ద, కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ మహనీయుల విగ్రహాలను శుద్ధిచేసి , పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్రీడమ్ ఫైటర్స్ ను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశంలోనీ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నారంటే అది స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలమేనన్నారు. ఈకార్యక్రమంలో బిజెపిమీడియా కన్వీనర్ కటకం లోకేష్, ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెల్లోజి చిట్టిబాబు, కొమ్మరి రవీందర్ రెడ్డి, జానపట్ల స్వామి,ఎడమ సత్యనారాయణ , చిగిరి రవీందర్ ,చాడ ఆనంద్, బోయిని శ్రీనివాస్,ఎన్నం శ్రీనివాస్ , బండారి అంజి, ఈసంపల్లి మహేష్,బత్తిని మహేష్ గౌడ్, బండారి అంజి,నరహరి లక్ష్మారెడ్డి పసుల విజయ్, వెంకట్, ఇసంపెల్లి మహేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు తొర్తి శ్రీనివాస్ ఎంపిక

**కరీంనగర్, ఆగస్టు 11(నినాదం న్యూస్ ):** ఎర్రకోట లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల కు తెలంగాణ రాష్ట్ర యువ ప్రతినిధి గా తొర్తి శ్రీనివాస్ ఎంపికయ్యారు.ఢిల్లీ లోని ఎర్రకోట లో ఆగస్టు 15 న జరిగే 77 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల చారిత్రాత్మక కార్యక్రమానికి హాజరు కావాల్సింది గా యువశక్తి యూత్ సభ్యులు తొర్తి శ్రీనివాస్ కు ఆహ్వానం అందింది.సామాజిక సేవా రంగంలో చేస్తున్న కృషి కి నెహ్రూ యువ కేంద్ర,కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడాశాఖ,భారత ప్రభుత్వం ఎంపిక చేసింది.దేశం నలుమూలల నుంచి 68 మంది యువకులను మేర భారత్ వాలంటీర్ లు గా ఎంపిక చేసింది.ఇందులో తెలంగాణ రాష్ట్రానికి శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.గతంలో ను ఢిల్లీ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మేరీ మాటి,మేరీ దేశ్ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి ప్రాతినిధ్యం వహించారు.ఉమ్మడి జిల్లా ఉత్తమ యువజన సంఘం అవార్డ్,విద్యార్థి,సామాజిక ఉద్యమాల్లో,జాతీయత భావాలను పెంపొందించేందుకు,దేశ సేవనే పరమావధి గా ముందుకు సాగు తానని ఈ అవకాశం కల్పించిన అధికారులకు,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.



## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ ను సందర్శించిన ఎమ్మెల్యే గంగుల

### -అక్టోబర్ 17వ తేదీన ప్రతిష్ట కార్యక్రమం

### -కరీంనగర్ ఏంఎల్ఏ గంగుల కమలాకర్



**కరీంనగర్, ఆగస్టు 11(నినాదం న్యూస్ ):** స్వయంభుగా వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నిర్మించడం నా పూర్వజన్మ సుకృతం రేకుర్తి గుట్ట మీద గల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం.పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు, ఇంజనీర్లకు సూచన చేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నగర మేయర్ యాదగిరి సునీల్ రావు కార్పొరేటర్లు ఎదుల్ల రాజశేఖర్ సుధాగోమని మాధవి కృష్ణ కుమార్ గౌడ్ కలిసి పార్శిలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ,నగరంలో ఒక ప్రక్కన వెంకటేశ్వర స్వామి ఆలయం. మరో పక్కన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నిర్మాణం జరుగుతున్నవని తెలిపిన గంగుల కమలాకర్

## మదర్ థెరిస్సా లెజెండరీ అవార్డు అందుకున్న ముద్దసాని శ్రీనివాస్




**జమ్మికుంట, ఆగస్టు 11 (నినాదం న్యూస్):** 76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రముఖ సేవా సంస్థ అయిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జన్మదినం, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు స్మారక దినాన్ని పురస్కరించుకొని పలు రంగాల్లో సేవలందించిన ప్రతిభావంతులకు లెజెండరీ అవార్డులు అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా ,వీణవంక మండలం ,మల్లారెడ్డిపల్లికి చెందిన ముద్దసాని శ్రీనివాస్ సాహిత్య రంగంలో కవితల ద్వారా, పాటల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ మరియు అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ద్వారా సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించి మధర్ థెరిస్సా లెజెండరీ అవార్డును శనివారం రోజున హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ప్రముఖులు విశిష్ట అతిథులు బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, దైవాజ్ఞ శర్మ, సినీ నిర్మాత సత్య వెంకట్, సినీనటి ఫైజాజాన్, ఫౌండర్ డాక్టర్ ఎస్ సరోజనమ్మ ల చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు గాను అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ ,చైర్మన్ డాక్టర్ ఎస్.సరోజనమ్మకు శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్వాతంత్ర పోరాట మహనీయులు చిరస్మరణీయులు

### -బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు

**జమ్మికుంట, ఆగస్టు 11 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ వీణవంక మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కొండపాక గ్రామంలోని గాంధీ మహాత్ముని,అంబేద్కర్ విగ్రహాలను శుద్ధిచేసిన అనంతరం పూలమాలతో అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఆనాడు జరిగిన ఉద్యమంలో అనేకమంది అమరులు కావడం జరిగిందని, అమరుల త్యాగ ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం రావడం జరిగిందని గుర్తు చేశారు. ఈరోజు మనం ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నాం అంటే దానికి కారణం ఆనాటి స్వాతంత్ర పోరాట మహనీయులేనని సంపత్ రావు గుర్తు



చేశారు. అలాంటి మానియుల సేవలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని తెలిపారు.. బిజెపి రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని అన్ని పోలింగ్ బూత్ లల్లో తిరంగ యాత్ర పెద్ద ఎత్తున జరపాలని, ఈ కార్యక్రమంలో యువతను పాల్గొనే విధంగా చూడాలని అన్నారు. ఈనెల ఆగస్టు 15 తేది వరకు ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేసే విధంగా ప్రజలను సమాయత్తం చేయాలని, ఈ కార్యక్రమం ఒక పండుగ లాగ జరుపుకోవాలని కార్యకర్తలకు సంపత్ రావు పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల ఆశయాల కనుగుణంగా పనిచేస్తుందని సంపత్ రావు కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, వీణవంక మండల బీజేపీ రామిడి ఆదిరెడ్డి, బీజేపీ నాయకులు గోవింద రెడ్డి, వీరాస్వామి, రాజు, గాజుల సమ్మయ్య, బూత్ అధ్యక్షులు కుమార్, హరిబాబు, నాయకులు కుమార్, రవి,శంకర్, హరీష్ కమలాకర్, శ్రీనివాస్, మల్లేశ్ పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి


**జమ్మికుంట, ఆగస్టు 11 (నినాదం న్యూస్):** మహాజన నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా మాదిగ, మాదిగ ఉపకులాల అభివృద్ధికి దోహదపడే ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి సుప్రీంకోర్టు ద్వారా చారిత్రాత్మకమైన విజయం సాధించి ఢిల్లీ నగరం నుండి ఆగస్టు 13న హైదరాబాద్ కు వస్తున్న సందర్భంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ట్యాంక్ బండ్ మీదుగా బషీర్ బాగ్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు లక్షలాదిమంది మాదిగ, మాదిగ ఉప కులాల , ప్రజాస్వామిక వాదులతో జరిగే విజయోత్సవ ర్యాలీకి హుజురాబాద్ మండలం లో ఉన్న ప్రతి మాదిగ పల్లె నుండి మాదిగ యువకులు, మహిళలు, ఉద్యోగులు , విద్యార్థులు, డప్పు కళాకారులు మొదలైన యావత్తు మాదిగ జాతి ప్రజలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం హుజురాబాదు ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగల సూర్యుడు మందకృష్ణ మాదిగ నిరంతర పోరాటాన్ని, మాదిగల ఆకాంక్షను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు గుర్తించి సంచలన తీర్పు నిచ్చారని కావున మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలందరూ లక్షలాదిగా హైదరాబాద్ నగరానికి తరలివచ్చి



ర్యాలీని మరియు సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ శేఖర్, అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ మాజీ చైర్మన్ తునికి సమ్మయ్య , బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి కలవల మల్లయ్య , ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి వేల్పుల ప్రభాకర్, నాయకులు కొత్తూరు జీవన్ కుమార్ , కనకం శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్సల శిబిరం విజయవంతం

**జగిత్యాల,ఆగష్టు11(నినాదం న్యూస్):** జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు చెందిన పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ, పరిసర ప్రాంతాలకు చెందిన నిరుపేదలు 17 మందికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు. ఉచిత కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ దేహంలో ప్రతి అవసరానికి ముఖ్యమైన కంటి చూపును ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, నాయకులు క్యాదాసు నాగయ్య, పోతునుక మహేశ్, ఆసుపత్రి సిబ్బంది, పేషెంట్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## అవగాహన లేని వ్యక్తికి అభివృద్ధి ఎలా కనిపిస్తుంది

**మల్యాల ,ఆగస్టు 11 (నినాదం న్యూస్) :** అభివృద్ధి అంటే అసలే అవగాహన లేని వ్యక్తికి అభివృద్ధి ఎలా కనిపిస్తుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రమంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ పై కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటరీ నాయకులు వెలిచాల రాజేందర్ రావు చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కనీసం అవగాహన లేని రాజేందర్ రావు ఇప్పటికే పనులు చేపట్టి నిర్మాణాలు పూర్తి అవుతున్న పనులను మంజూరు చేయాలంటూ మాట్లాడడం ఆయన అవివేకానికి అద్దం పడుతున్నదని అన్నారు. మనోహరాబాద్-సిద్దిపేట రైల్వే లైన్ పూర్తయి ప్యాసింజర్, గూడ్స్ రైలు నడుస్తున్నాయని సిద్దిపేట నుంచి సిరిసిల్ల మీదుగా కరీంనగర్ వరకు 75 కిలోమీటర్ల రైల్వే లైన్ వేగంగా జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో భూమి మరియు రైల్వే లైను పనులకు ఇవ్వాల్సిన వాటాదానాన్ని చెల్లించాల్సి ఉందని, మరో సంవత్సరన్న కాలంలో కరీంనగర్ నుంచి సికింద్రాబాద్ వరకు రైలు నడిపించి చూపిస్తామని అన్నారు. మూడు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో ఉండి



రెండుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా పనిచేస్తున్న సంజయ్ సత్తా ఎంతో రాజేంధర్ రావు తెలుసుకోవాలని హితవు పలికారు .ఈ సమావేశంలో బిజెపి మల్యాల మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్ , గాజుల మల్లేశం, బొబ్బిలి వెంకటస్వామి, సంగని రవి, కెల్లేటి రమేష్, కొక్కెర మల్లేశం, రాజన్న, ముత్యాల మధు, సామ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పోతారంలో ఉచిత వైద్య శిబిరం



**మల్యాల ,ఆగస్టు 11 (నినాదం న్యూస్):** మల్యాల మండలం పోతారం గ్రామంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ పావని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 389 మంది రోగులకు ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని , ప్రజలు ఎల్లవేళలా తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య శిబిరాల్లో ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల వ్యాధి నిర్ధారణ జరుగుతుందని తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చని అన్నారు. ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తిన వెంటనే నిర్లక్ష్యం వహించకుండా వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని ,లేని క్రమంలో తీవ్ర అనారోగ్యం పాలై ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో ఆసుపత్రి అడ్మిన్ ప్రభాకర్, జలంధర్, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

## శాకాహార భోజనం సర్వరోగ నివారణ

**మల్యాల ,ఆగస్టు 11 (నినాదం న్యూస్) :** శాకాహార భోజనం వల్ల ఎలాంటి రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చునని పలువురు వక్తలు పేర్కొన్నారు. పిరమిడ్ స్ప్రిచువల్ సొసైటీ మూమెంట్ మెడిటేషన్ ఆధ్వర్యంలో మల్యాల మండల కేంద్రంలో ఆదివారం ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జగిత్యాల జిల్లా పిరమిడ్ ధ్యాన కేంద్ర వ్యవస్థాపకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రతినిత్యం ధ్యానం చేయడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని, ప్రధానంగా శాఖాహార భోజనం చేయడం వల్ల శారీరక రుగ్మతల నుండి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. పి ఎం సి వ్యవస్థాపకులు పత్రీజీ జన్మస్థలమైన బోధన్ పిరమిడ్ ధ్యాన కేంద్రం చైర్మన్ గంగారెడ్డి మాట్లాడుతూ సమాజంలోని అందరూ వ్యక్తులు ధ్యాన మార్గాన్ని అవలంబించడం ద్వారా మానసిక ప్రశాంతత నెలకొనడంతో పాటు సమాజంలో అనర్థాలకు తావుండదన్నారు. అదిలాబాద్ కు చెందిన సునీత మాట్లాడుతూ ధ్యాన మార్గం ద్వారా సమాజంలో ఎవరికి వారు తమ అంతర్గత శక్తిని పెంపొందించుకొని తద్వారా సమాజానికి ఎంతో ఉపయోగపడతారని అన్నారు. మల్యాల మండలంలో ఇప్పటికే సర్వాపూర్ మాజీ సర్పంచ్ అనసూయ, మధుట్ల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ సుధాకర్, నూక పెల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ లు ఎన్నో వ్యయ



ప్రయాసలకోర్చి పిరమిడ్ ల నిర్మాణం చేపట్టారని మరిన్ని పిరమిడ్ లు మల్యాల మండలంలో నిర్మించేందుకు కృషి చేయాలని, అందులో భాగంగా ఎక్కువ మంది ప్రజలను ధ్యాన మార్గంలోకి మళ్లించే ప్రయత్నం చేయాలని అన్నారు. మల్యాల మండల కేంద్రంలోని పోచమ్మ వాడలో త్వరలో పిరమిడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు రామకృష్ణ పిరమిడ్ ధ్యానకేంద్ర నిర్వాహకురాలు మిట్టపల్లి రజిత తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు



**కరీంనగర్, ఆగస్టు 11(నినాదం న్యూస్ ):** మానకొండూర్ నియోజకవర్గం అన్నారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి శ్రీనివాస్ సతీమణి మేడి పద్మ , మాజీ సర్పంచ్ అరెల్లి సంపత్ గౌడ్ మాతృమూర్తి అరెల్లి రామలక్ష్మి , పురుషోత్తం అనీల్ కుమార్ తండ్రి పురుషోత్తం ఆంజనేయులు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన, బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు ఈ పరామర్శలో వీరితోపాటు మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ ఎంపిటిసి రాజనర్సు, మాజీ ఉపసర్పంచ్ ముగాల మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండూరు శంకర్, పురం అనిల్ కుమార్, అరెల్లి తిరుపతి, పురుషోత్తం, మల్లేషం గౌడ్, అరెల్లి అనిల్, పప్పు గాంధీ సుబ్బు, బబ్లు, సతీష్ ఉన్నారు.

## ఈటల డ్రైవర్ వివాహానికి హాజరైన బిజెపి నాయకులు



**జమ్మికుంట, ఆగస్టు 11 (నినాదం న్యూస్):** బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ వ్యక్తిగత కారు డ్రైవర్ కదారి శ్రీనివాస్ రితిక వివాహం ఆదివారం కాటారం మండలం లోని గారెపల్లి గ్రామం లో జరిగింది. ఈ వివాహ శుభ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్,జమ్మికుంట పట్టణ బీజేపీ అధ్యక్షుడు జీడి మల్లేష్,ఇల్లందకుంట మండల బీజేపీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,ఇప్పల పల్లి సర్పంచ్ ఎనగంటి విజయ-శ్రీనివాస్,తుర్పాటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత

### -రూ 1,80,000 ఆర్థిక సహాయం

**కాటారం, ఆగస్టు 11 ( నినాదం న్యూస్):** 33 ఏళ్ల క్రితం వారంతా కలిసి చదువుకున్నారు. జీవన ప్రయాణంలో ఎక్కడెక్కడో ఉంటున్నారు. కానీ స్నేహితుని మరణం వార్త వారి కలచివేసింది. మిత్రుడు భౌతికంగా లేకున్నా అతని కుటుంబానికి అండగా నిలవాలన్న సంకల్పంతో ఆపన్న హస్తం అందించి ఆదర్శంగా నిలిచారు. కాటారం మండల కేంద్రం గారెపల్లికి చెందిన కటుకు శ్రీనివాస్ ఆర్టీసీ కండక్టర్(మంథని డిపో) గా పని చేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సొంత ఇల్లు కూడా లేని శ్రీనివాస్ కుటుంబం దయనీయ పరిస్థితిని తెలుసుకున్న అతని మిత్ర బృందం చేయూతనివ్వాలని ఆదివారం గారెపల్లి చేరుకున్నారు. శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులకు రూ. 1.80 లక్షలను అందజేశారు. 1991లో ఏపీఆర్జేసీ దౌల్తాబాద్ లో పదో తరగతి చదివే సమయంలో శ్రీనివాస్ తో ఉన్న అనుబంధాన్ని అతని మిత్రులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్, లింగన్న, రఘు, గంగారాం,ఆనంద్, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## భూమి కేటాయించాలంటూ ఎమ్మెల్యేకు వినతి



**మల్యాల ,ఆగస్టు 11 (నినాదం న్యూస్) :** మల్యాల మండల పద్మశాలి సంఘానికి భూమి కేటాయించాలని మల్యాల మండల పద్మశాలి సంఘం నాయకులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ఆదివారం వినతి పత్రం అందించారు. మల్యాల ఎక్స్ రోడ్ సమీపంలోని వరద కాలువ వద్ద ఉన్న భూమిని తమ సంఘానికి కేటాయిస్తే అక్కడ సామాజిక కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు, విద్యా సంబంధిత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులతో పాటు మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యపు శంకర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ అల్లూరి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# క్షణాల్లో తలనొప్పి తగ్గాలంటే

**తలనొప్పిగా ఉంది అనే మాట మనం చాలా కామన్‌గా వింటాం. ఈ సమస్య రాగానే కొంతమంది తగ్గాలని ట్యాబ్లెట్స్ వేసుకుం టారు. అయితే, అలా కాకుండా తలనొప్పిని సహజంగానే తగ్గిం చేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకుని తలనొప్పిని దూరం చేసుకోండి.**



**కారణాలు...**నిజానికీ తలనొప్పి రావడానికి చాలా కారణాలు ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి, సరిలేని ఆహారం, ఎక్కువగా ఆల్కహాల్ తీసుకోవడం, కళ్ళు అదే పనిగా చూడడం, హైబీపీ, మైగ్రేన్స్, సైనస్, జలుబు, ధూమపానం, కాలుష్యం.. ఇవన్నీ కూడా తలనొప్పికి కారణాలే. అయితే, ఈ తలనొప్పిని తగ్గించేందుకు కొన్ని సహజ మార్గాలున్నాయి. అవేంటో తెలుసుకోండి.

**నీరు తాగడం...** డీహైడ్రేషన్ వల్ల కూడా తలనొప్పిగా ఉంటుంది. కాబట్టి, ఆ సమస్యని తగ్గించేందుకు నీటిని తాగండి. వీటితతో పాటు హెర్బల్ డ్రింక్స్ తాగొచ్చు. అల్లం టీ, లెమన్ టీల వంటివి రక్తనాళాల వాపుని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. వికారాన్ని తగ్గిస్తాయి.

**నమలొద్దు...** కొంతమంది చూయింగ్ గమ్‌ని అదేపనిగా నములు తుంటారు. దీని వల్ల దవడ ప్రాంతం, బుగ్గల లోపలం భాగంలో నొప్పి ఉంటుంది. దీంతో తలనొప్పి తగ్గుతుంది. మెత్తని ఆహారాలు తినడం వల్ల తలనొప్పి తగ్గుతుంది.

**మసాజ్...** మనం జుట్టుని టైట్‌గా జడవేసిన తలనొప్పి వస్తుంది. కాబట్టి, జడని లూజ్‌గా వేసుకుని తలపై మెల్లిగా మసాజ్ చేయండి. దీని వల్ల చాలా వరకూ రిలాక్స్ అవుతారు. తలనొప్పి తగ్గుతుంది. నుదురు, మెడపై మెల్లిగా మసాజ్ చేస్తే ఒత్తిడితో వచ్చే టెన్షన్ తలనొప్పి తగ్గుతుంది. ఎసెన్షియల్ ఆయిల్‌తో కనుబొ మ్మలు, నుదుటిపై మసాజ్ చేస్తే రక్త ప్రసరణ పెరుగుతుంది. పుదీనా, తులసి, లావెండర్ నూనెలు కూడా వీటికి హెల్ప్ చేస్తాయి.

**రెస్ట్ తీసుకోవడం...** తలనొప్పిగా ఉన్నప్పుడు కాసేపు ఈ పని చేయకుండా రెస్ట్ తీసుకోండి. వీలైతే ఓ చీకటి గదిలో 1, 2 గంటలు పడుకోవడం, మొబైల్స్, గ్యాడ్జెట్స్ వాడకాన్ని తగ్గించడం, రెస్ట్ తీసుకోవడం వల్ల తలనొప్పి తగ్గుతుంది.

**కోల్డ్ ప్యాక్...** కొన్ని సార్లు అధిక వేడి కారణంగా కూడా తలనొప్పి పెరుగుతుంది. కాబట్టి, నుదుటిపై కోల్డ్ ప్యాక్‌ని అప్లై చేయండి. ఐస్ ప్యాక్స్‌ని మెత్తని గుడ్డలో పెట్టి నుదుటిపై అప్లై చేయండి. 15 నిమిషాల వరకూ ఇలానే చేస్తే తలనొప్పి తగ్గుతుంది. దీని వల్ల తలతిరగడం, మాట్లాడడంలో ఇబ్బంది, వంటి లక్షణాలు కూడా తగ్గుతాయి.

## రోజూ ఉదయాన్నే కాఫీ

# తాగుతున్నారా

**చాలా మందికి ఉదయం లేవగానే వేడివేడిగా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. పొరపాటున ఒక్కరోజు ఏదైనా కారణంవల్ల కాఫీ తాగలేక పోయారంటే ఏదో కోల్పోయామన్న భావనలో ఉంటారు. కానీ ఉదయాన్నే కాఫీ తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రోజూ ఖాళీ కడుపుతో కాఫీ తాగేవాళ్లు భవిష్యత్తులో అనేక ఆరోగ్యపరమైన దుష్ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. నిపుణులు వెల్లడించిన ప్రకారం ఆ దుష్ప్రభావాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం..**



**దుష్ప్రభావాలు...** ఉదయం లేవగానే కాఫీ తాగడంవల్ల కడుపులో యాసిడ్ రిఫ్లక్స్ పెరుగుతుంది. అదేవిధంగా కార్టిసాల్ స్థాయిలు పెరగడానికి కారణమవుతుంది. ఇది మానసిక ఒత్తిడిని పెంచుతుంది. ఆందోళన, భయం పెరుగుతాయి. అంతేగాక రోజూ ఉదయాన్నే కాఫీ తాగే అలవాటు రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తుంది. విశ్రాంతిని, ఏకాగ్రతను దెబ్బ తీస్తుంది.. కాఫీలో టానిన్లు అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఐరన్, కాల్షియం సహా కొన్ని పోషకాల శోషణకు ఆటంకం కలిగిస్తాయి. దీనివల్ల శరీరం త్వరగా రోగాలబారిన పడుతుంది. కెఫీన్, యాసిడ్ స్థాయిల కలయిక కడుపుని చికాకు పెడుతుంది. దాంతో కడుపులో నొప్పి, గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లెక్స్‌కు కారణమవుతుంది. అలాగే ఖాళీ కడుపుతో కాఫీని తీసుకుంటే అందులోని కెఫిన్ రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఏదైనా తిన్న తర్వాత కాఫీని తాగితే మాత్రం పెద్దగా ప్రమాదమేమీ ఉండదని పేర్కొన్నారు. ఖాళీ కడుపుతో తాగినప్పుడు మాత్రమే కాఫీ ప్రమాదమని హెచ్చరిస్తున్నారు.

## వర్షాకాలంలో ఈ కూరగాయలతో

# ఆరోగ్యానికి మేలు



వర్షాకాలం చిరుగాలులు, వర్షాలతో ఆహ్లాదం పంచినా ఇన్ఫెక్షన్లు, వైరస్‌ల ముప్పు ఈ సీజన్‌లో పొంచిఉంటుంది. వాతావరణ పరిస్థితులు మారడంతో జీర్ణ సమస్యలు, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వంటివీ తలెత్తుతుంటాయి. నిర్దిష్ట కూరగాయలను తీసుకోవడం ద్వారా వర్షాకాలంలో ఆరోగ్యాన్ని మెరుగుపరుచు కోవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పోషక విలువలతో కూడిన కూరగాయలను నిత్యం తీసుకోవడం ద్వారా వర్షాకాలంలో తలెత్తే అనారోగ్యాల ముప్పును నివారించవచ్చు. ఇక వర్షాకాలంలో కాకర కాయ శరీరానికి ఎంతో మంచిది. కాకర ఇమ్యూనిటీని బలోపేతం చేయడంతో పాటు కాలేయం శుభ్రపరిచి, రక్తాన్ని శుద్ధి చేస్తుంది. ఇక ఈ సీజన్‌లో సొరకాయ కూడా ఎంతో మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. సులభంగా జీర్ణం కావడంతో పాటు జీర్ణ సమస్యలు దరిచేరకుండా ఉంచడంతో పాటు ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. మరోవైపు సొరకాయ తరచూ తీసుకోవడంతో మలబద్ధకం నివారించి అజీర్తి, కడుపుబ్బరం వంటి సమస్యలు దరిచేరవు. ఇక వర్షాకాలంలో తీసుకోవాల్సిన కూరగాయలను పరిశీలిస్తే..

కాకరకాయ, సొరకాయ, బీరకాయ, పాలకూర, మెంతికూర, మునగ, క్యారట్, బీట్రూట్, గుమ్మడి కాయ, బెండకాయ

## అవని

# అందానికి ఆజ్యం

**భారతీయుల ఆహారంలో నెయ్యికి ఉన్న ప్రాధాన్యం తెలిసిందే. ఆరాధనలోనూ నెయ్యికి అగ్రాసనమే. ఆజ్యం, ఘృతం దీనికి పర్యాయపదాలు. మనం ఇష్టంగా ఆరగించే నెయ్యిలో ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ కారణంగానే దీన్ని వందల ఏండ్లుగా భారతీయ సంప్రదాయ సౌందర్య సాధనాల్లో విరివిగా ఉపయోగిస్తున్నారు. ఆజ్యం అందం పెరగడానికీ ఉపకరిస్తుందన్నమాట!**



మాయిశ్చరైజర్‌గా... నెయ్యి చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుంది. ఇందులో ఉన్న ఫ్యాటీ ఆమ్లాలు పొడిబారిన చర్మానికి పోషణనిస్తాయి. తేమనిస్తాయి. కొంచెం నెయ్యి తీసుకుని ముఖానికి, శరీరానికి సున్నితంగా మర్దనా చేస్తే సరి. పొడిబారిన చర్మం మళ్లీ హైడ్రేట్ అయిపోతుంది.

**పెదవులకు పూతగా...** మృదువైన పెదవుల కోసం నెయ్యిని పల్చటి పొరలా పూసుకోవాలి. ఇలా చేస్తే పొలుసులు బారిన పెదవులకు హైడ్రేషన్ లభించి తేమతో ఉంటాయి.

**హెయిర్ కండిషనర్....** నెయ్యిని కొద్ది పరిమాణంలో తీసుకోవాలి. దాన్ని గోరువెచ్చగా వేడిచేయాలి. మాడు, వెంట్రుకలకు పట్టించి ఓ గంటపాటు ఉండనివ్వాలి. తర్వాత షాంపూతో కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కురులకు, మాడుకు మంచి పోషణ లభిస్తుంది. వెంట్రుకలు మృదువుగా, మెరుస్తూ ఉంటాయి.

**వయసు పెరుగుదలకు అడ్డుకట్ట...** నెయ్యిలోని యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్య ఛాయలతో పోరాడతాయి. నెయ్యిని పూసుకొంటే ముఖం మీద ముడతలు, గీతలు తగ్గిపోతాయి.

**కంటికింద వలయాలు...** కండ్ల కింద ఏర్పడే నల్లటి వలయాలు, చర్మం సాగుదలను అరికట్టాలంటే కొద్ది మొత్తంలో నెయ్యిని పడుకునే ముందు కండ్ల కింద రుద్దుకోవాలి.

**చర్మం పైపొరకు రక్షణగా..** చర్మం పైపొర సంరక్షణలో, దాన్ని మృదువుగా ఉంచడంలోనూ నెయ్యి సహకరిస్తుంది.

**పాదాలకు మలాం....** పొడిబారిన, పగుళ్లిచ్చిన మడమలకు పడుకునే ముందు నెయ్యి రాసుకోవాలి. తర్వాత సాక్స్ వేసుకోవాలి. అలా రాత్రంతా ఉంచాలి. దీంతో మొండి చర్మం నుంచి ఉపశమనం లభిస్తుంది.

**మేకప్ రిమూవర్...** మేకప్ తొలగించుకోవడానికి నెయ్యి సహజమైన రిమూవర్‌గా పనికివస్తుంది. ముఖానికి నెయ్యిని అప్లై చేసి మేకప్ పోయేవరకు సున్నితంగా మర్దనా చేయాలి. తర్వాత గోరువెచ్చటి తడిగుడ్డతో తుడుచుకోవాలి. దీంతో చర్మం శుభ్రపడుతుంది. మాయిశ్చరైజ్ కూడా అవుతుంది.


## నినాదం మార్కెట్

## NINADAM MARKET

### భారత్ రిటైలర్ల కష్టాన్ని సొమ్ము చేసుకునేందుకే

# హిండెన్ బర్గ్ ఆరోపణలు..

### మహేశ్ జెఠ్మలానీ తీవ్ర ఆరోపణలు..!



యూఎస్ షార్ట్ షెల్లింగ్ కంపెనీ హిండెన్ బర్గ్ రీసెర్చ్‌పై సీనియర్ న్యాయవాది, బీజేపీ రాజ్యసభ సభ్యుడు మహేశ్ జెఠ్మలానీ సంచలన వ్యాఖ్యలు చేశారు. అదానీ గ్రూప్ సంస్థలపై చేసిన ఆరోపణలపై సమాధానం ఇవ్వాలని సెబీ జారీ చేసిన నోటీసులకు స్పందించడానికి బదులు 'సెబీ చైర్మన్ మాధాబి పురీ బుచ్'ను లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేయడాన్ని తప్పు బట్టారు. భారత స్టాక్ మార్కెట్లను అస్థిర పరిచేందుకే హిండెన్ బర్గ్ రీసెర్చ్ ఆరోపణలు చేసిందని ఆరోపించారు. అదానీ గ్రూప్ కు వ్యతిరేకంగా హిండెన్ బర్గ్ చేసిన ఆరోపణల్లో కొత్త దనమేమీ లేదని 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై సీరియస్ అటెన్షన్ పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. సెబీ జారీ చేసిన నోటీసులకు స్పందించక పోగా, యూఎస్ షార్ట్ షెల్లర్ 'హిండెన్ బర్గ్'.. సెబీ చైర్ పర్సన్‌ను అప్రతిష్ట పాల్జేసేందుకే ఆమెను లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేసిందన్నారు. తద్వారా భారత రిటైల్ ఇన్వెస్టర్ల కష్టాన్ని డాలర్లుగా సొమ్ము చేసుకునేందుకు యూఎస్ షార్ట్ షెల్లర్ ప్రయత్నిస్తోందని మహేశ్ జెఠ్మలానీ ఆరోపించారు. అదానీ గ్రూపునకు వ్యతిరేకంగా వస్తున్న నివేదికల వెనుక రాజకీయ హస్తంపైనా విచారణ జరిపించాలని గత నెల 19న డిమాండ్ చేశారు.

# 2,555 కార్లను వెనక్కి పిలిచిన మారుతీ సుజుకీ

**మీరు మారుతి సుజుకీ కార్లు వినియోగిస్తున్నారా? అయితే మీకో అలర్ట్. కొన్ని లోపాల కారణంగా మారుతి సుజుకీ ఆల్టో కే10 మోడల్ కార్ల పెద్ద సంఖ్యలో కార్లను రీకాల్ చేస్తున్నట్లు మారుతి సుజుకీ ప్రకటించింది. ఆ లోపభూయిష్ట భాగాలను భర్తీ చేయకుండా కార్లను డ్రైవ్ చేయొద్దని కూడా తన వినియోగదారులను మారుతీ సుజుకీ హెచ్చరించింది. అసలు కంపెనీ గుర్తించిన లోపాలేంటి? ఆ కార్లు వినియోగిస్తున్న కస్టమర్లు ఏం చేయాలి?**

లోపం ఏమిటంటే.. మారుతీ సుజుకీ ఆల్టో కే10 హ్యాచ్‌బ్యాక్లో కారు స్టీరింగ్, గేర్‌బాక్స్ అసెంబ్లింగ్‌లో లోపాన్ని గుర్తించినట్లు ఆ కంపెనీ ప్రకటించింది. దాదాపు 2555 కార్లలో ఈ లోపాలను గుర్తించినట్లు చెప్పారు. దీంతో మొత్తం 2555 మోడళ్లను రీకాల్ చేస్తున్నట్లు ప్రకటించింది. వాటిని సరి చేయకుండా వినియోగదారులు ఎవరూ కార్లను వాడవద్దని సూచించింది.

ఏం చేయాలంటే.. మారుతి ఆల్టో కే10ని కలిగి ఉన్న వినియోగదారులు తమ కారును అధీకృత మారుతి సుజుకీ డీలర్‌షిప్ వద్ద తనిఖీ చేసుకోవచ్చు. ఇది కాకుండా, వారు సమీపంలోని ఎంఎస్‌ఐ సేవా కేంద్రాన్ని కూడా సందర్శించవచ్చు. లోపాన్ని తనిఖీ చేయవచ్చు. కంపెనీ దెబ్బతిన్న భాగాలను భర్తీ చేస్తుంది. ఇది ఫ్రీగానే చేస్తుంది. కస్టమర్ల నుంచి ఎలాంటి ఛార్జీ వసూలు చేయదు. ఈ సమస్యలు కారు డ్రైవబిలిటీ, హ్యాండ్లింగ్‌కు దారితీస్తాయని కంపెనీ పేర్కొంది. ప్రభావితమైన కార్ల యజమానులు తమ వాహనాలను నడపవద్దని సూచించింది. ఇదిలా ఉంటే, మారుతి సుజుకీ లోపభూయిష్ట యూనిట్ల తయారీ తేదీని వెల్లడించలేదు.

మారుతీ ఆల్టో కే10 స్పెసిఫికేషన్లు.. చిన్న కార్లలో ప్రసిద్ధి చెందిన మారుతీ సుజుకీ ఆల్టో కే10లో 998సీసీ, 1.0 లీటర్, 3-సిలిండర్ డ్యూయల్ జెట్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఈ ఇంజిన్ 66.62పీఎస్, 89ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. మారుతి సుజుకి సెలెరియో కూడా అదే ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది కాకుండా, ఈ కారు సీఎన్జీ ఎంపికతో కూడా వస్తుంది. మారుతి సుజుకి ఆల్టో కే10 నాలుగు వేరియంట్లలో అందుబాటులో ఉంది. అవి ఎస్టీడీ, ఎల్ఎక్స్ఐ, వీఎక్స్ఐ, వీఎక్స్ఐ ప్లస్. ఈ వాహనం మెటాలిక్ సిజ్లింగ్ రెడ్, మెటాలిక్ సిల్కీ సిల్వర్, మెటాలిక్ గ్రానైట్ గ్రే, స్పీడీ బ్లూ, పెరల్ మిడ్‌నైట్ బ్లాక్, సాలిడ్ వైట్, ప్రీమియం ఎర్త్ గోల్డ్ వంటి కలర్ ఆప్షన్‌లలో కూడా వస్తుంది. తమ పెట్రోల్ మోడల్ లీటరుకు 24.90 కిమీ మైలేజీని ఇవ్వగలదని, సీఎన్జీ మోడల్ కిలోకు 33.85 కిమీ మైలేజీని ఇవ్వగలదని కంపెనీ తెలిపింది.

ఆల్టో కే10 ఫీచర్లు.. ఆల్టో కే10లో ఏడు-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, సెమీ-డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, కీలెస్ ఎంట్రీ, మాన్యువల్‌గా సర్దుబాటు చేయగల ఓఆర్వీఎంలు, డ్యూయల్ ఫ్రంట్ ఎయిర్‌బ్యాగ్‌లు ఉన్నాయి. ఈ కారు ప్రస్తుతం కంపెనీ నుంచి అందుబాటులో ఉన్న చవకైన కారు. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ. 3.99లక్షల నుంచి రూ. 5.96 లక్షల వరకు ఉంది. ఇది భారతీయ మార్కెట్లో రెనాల్ట్ క్విడ్, మారుతి ఎస్-ప్రెసోతో పోటీపడుతుంది.




## బాల్య మిత్రుడైనందు వల్లే ఐపీఈ ప్లస్ ఫండ్‌లో ధావల్ బుచి పెట్టుబడులు..!

గౌతం అదానీ సారధ్యంలోని అదానీ గ్రూప్ అనుబంధ విదేశీ సంస్థల్లో తమ కుటుంబ పెట్టుబడులపై సెబీ చైర్ పర్సన్ మాధాబి పూరీ బుచ్ పెదవి విప్పారు. పాఠశాల నుంచి ఐఐటీ ఢిల్లీలో విద్యాభ్యాసం వరకూ బాల్య స్నేహితుడైన అనిల్ అహుజా.. ఐపీఈ-ప్లస్ ఫండ్ చీఫ్ ఇన్వెస్ట్ మెంట్ ఆఫీసర్‌గా ఉన్నందున తన భర్త ధావల్ బుచి ఆ సంస్థలో పెట్టుబడులు పెట్టారని పేర్కొన్నారు. హిండెన్ బర్గ్ తన ప్రజా వేగు ఇచ్చిన విచారణ నివేదిక ఆధారంగా చేసిన ఆరోపణలపై మాధాబీ పురీ బుచ్ 15-పాయింట్ల క్లారిఫికేషన్ ఇచ్చారు. దశాబ్దాల పాటు స్ట్రాంగ్ ఇన్వెస్టింగ్ కెరీర్‌లో కొనసాగిన తన భర్త సిటీ బ్యాంక్, జేపీ మోర్గా, 3ఐ గ్రూప్ పీఎల్‌సీ ల్లో మాజీ ఉద్యోగిగా అనిల్ అహుజా ఉన్నందునే అదానీ గ్రూప్ అనుబంధ సంస్థల్లో తన భర్త పెట్టుబడులు పెట్టారని పేర్కొన్నారు. 2018లో ఐపీఈ-ప్లస్ ఫండ్'లో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించామని, ఈ ఫండ్ సీఐఓగా అనిల్ అహుజా వైదొలగగానే తమ పెట్టుబడులు ఉపసంహరించుకున్నట్లు బుచ్ ఫ్యామిలీ ఓ ప్రకటనలో వివరణ ఇచ్చింది. సింగపూర్‌లో తాము సాధారణ పౌరులుగా జీవిస్తున్నప్పుడు 2015లో ఐపీఈ-ప్లస్ ఫండ్'లో పెట్టుబడులు పెట్టామని సెబీ చీఫ్ మాదాబి పురీ బుచ్ తెలిపారు. సెబీలో పూర్తికాల సభ్యురాలిగా చేరడానికి రెండేండ్ల ముందు ఈ పెట్టుబడులు పెట్టినట్లు వివరణ ఇచ్చారు. బ్లాక్ స్టోన్ మద్దతుతో పని చేస్తున్న మైండ్ స్పేస్, నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ లకు చెందిన ఆర్ఈఐటీ ఐపీఓకు సెబీ ఆమోదం లభించడాన్ని హిండెన్ బర్గ్ రీసెర్చ్ ప్రశ్నించింది. అదే సమయంలో బ్లాక్ స్టోన్ సంస్థలో సీనియర్ అడ్వైజర్‌గా ధావల్ బుచి నియామకానికి ఆమోదం లభించిందని గుర్తు చేసింది. సెబీ చైర్ పర్సన్ గా నియామకం కావడానికి ముందే బ్లాక్ స్టోన్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ సీనియర్ అడ్వైజర్ గా ధావల్ బుచి నియమితులయ్యారని మాధాబీ పురి బుచ్ ఓ ప్రకటనలో తెలిపింది. బ్లాక్ స్టోన్ అనుబంధ రియల్ ఎస్టేట్ సంస్థలతో ధావల్ బుచి అనుబంధం కలిగి ఉండే అవకాశమే లేదని పేర్కొంది.




# యూఎస్‌లో మాంద్యం భయాలు..

### మార్కెట్ల నుంచి రూ. 13,400 కోట్ల నిధులు ఉపసంహరించుకున్న విదేశీ ఇన్వెస్టర్లు..!



గత రెండు నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టిన విదేశీ ఇన్వెస్టర్లు ఆగస్టులో నిధులు ఉపసంహరించు కున్నారు. ఈ నెలలో ఇప్పటి వరకూ దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్లు రూ. 13,400 కోట్ల పైచిలుకు వాటాలను విక్రయిం చారు. జపాన్ కరెన్సీ 'యెన్' క్యారీ ట్రేడ్ తోపాటు ఈ ఏడాది అమెరికాలో మాంద్యం ముప్పు పొంచి ఉందన్న భయాల మధ్య విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ).. దేశీయ స్టాక్ మార్కెట్లలో వాటాలు విక్రయిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ ఎఫ్?పీఐలు రూ. 22,134 కోట్ల విలువైన వాటాలు కొనుగోలు చేశారు. ఒకవేళ దేశీయ స్టాక్ మార్కెట్లలో వృద్ధి కొనసాగినట్ల యితే ఎఫ్‌పీఐలు మరింతగా తమ వాటాలను విక్రయించే అవకాశం ఉందని జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్‌వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వీకే విజయకుమార్ తెలిపారు. విదేశీ మార్కెట్లో పరిస్థితిని బట్టి ఎఫ్ పీఐల కదలికలు ఉంటాయన్నారు. దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ నెల తొమ్మిదో తేదీ వరకూ ఎఫ్‌పీఐలు రూ. 13,431 కోట్ల విలువైన షేర్లు ఉపసంహరించు కున్నారు. దేశీయంగా సంస్కరణలు కొనసాగుతాయన్న అంచనాలు, ఊహించినదాని కన్నా మెరుగ్గా కార్పొరేట్ సంస్థల ఆర్థిక ఫలితాలు ఉండటంతో పాటు సుస్థిరంగా భారత్ వృద్ధిరేటు సాగుతుందన్న అంచనాల మధ్య జూలైలో రూ. 32,365 కోట్ల విలువైన షేర్లు కొనుగోలు చేశారు. అంతకుముందు జాతీయ స్థాయిలో రాజకీయ సుస్థిరత నెలకొనడంతో మార్కెట్లు పుంజుకోవడంతో జూన్ నెలలో ఎఫ్ పీఐలు రూ. 26,565 కోట్ల విలువైన షేర్లు కొనుగోలు చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏప్రిల్ లో రూ. 8,700 కోట్లు, మేలో రూ. 25,586 కోట్ల విలువైన షేర్లను ఎఫ్ పీఐలు ఉపసంహరించుకున్నారు.

## బైకును ఢీకొన్న లారీ : ఇద్దరు దుర్మరణం

**గోదావరిఖని, ఆగస్టు 11 ( నినాదం న్యూస్ ):**



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని గంగానగర్ సమీపంలో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని షాపింగ్ మాల్ లో పనిచేసే ఉత్తరప్రదేశ్ చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై గోదావరిఖని వస్తుండగా వెనుకగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలాన్ని స్థానిక వన్ టౌన్ సి ఐ ఇంద్రసేనారెడ్డి పరిశీలించి కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్ కు చెందిన సత్యేంద్ర, రామ్ ఘాటుగా పోలీసులు వీరిని గుర్తించారు. ప్రమాదానికి కారణమైన లారీని గుర్తించడంలో వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి తో కలిసి బ్లూ కోట్స్ క్రైమ్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించారు. బసంత్ నగర్ సమీపంలోని టోల్గేట్ వద్ద ఉన్న సిసి ఫుటేజీ ఆధారంగా వరంగల్ రూట్లో ఆ లారీ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడి పోలీసులకు సమాచారం అందించి లారీని స్వాధీనం చేసుకున్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దు

### -ముత్తారం ఎస్ఐ నరేష్

మంథని ఆగస్టు 11 (నినాదం న్యూస్)



పౌరులు శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని బదిలీ పై వచ్చిన ముత్తారం ఎస్సై గోపతి నరేష్ తెలిపారు. ఆదివారం ఆయన బాధ్యతలు చేపట్టారు. చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని, పౌరులు, యువత బాధ్యతా యుతంగా మెలగాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలు క్రయ విక్రయాలు జరిపిన, వినియోగించిన సరఫరా చేసిన ఉపేక్షించేది లేదని ఆయన పేర్కొన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరు చేసినా సహించబమన్నారు. సామాన్య పౌరులకు సేవలంది దిశగా పనిచెయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సమాచారం అందించాలన్నారు.

## రజక సంఘం పట్టణ అధ్యక్షునిగా నిట్టూరి రాజేశం



**సుల్తానాబాద్, ఆగస్ట్ 11 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ పట్టణ రజక సంఘం అధ్యక్షుడిగా నిట్టూరి రాజేశం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామ ని మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్ తెలి యజేశారు.ఆదివారం రజక సంఘ సుల్తానాబా ద్ కమ్యూనిటీ హాల్ లో సర్వసభ్య సమావేశం మండలాధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్ ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ సమావేశంలో పట్టణ అ ధ్యక్షుడుగా నిట్టూరి రాజేశం ను ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కిం గ్ ప్రెసిడెంట్ నిట్టూరు ఆనంద్,మండల కోశాధి కారి కొత్తకొండ శ్రీనివాస్,పట్టణ మాజీ అధ్యక్షు డు నిట్టూరి మైసయ్య,నిట్టూరి అంజయ్య ,మై లారం మధురయ్య,నిట్టూరి అర్జున్,తోటపల్లి సంతోష్,నిట్టూరి స్వామి,అంజయ్య,ఓదెలు,రా జయ్య, శంకర్,ప్రశాంత్,మహేష్,అనిల్, రమేష్, సంతోష్,చాతల శివ,నిట్టూరు శ్రీనివాస్,నిట్టూరి గణేష్, నిట్టూరి రాజు,బూతుకూరి శంకర్,సాగర్ తోపాటు రజక సంఘం సభ్యులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

### -సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్

**సుల్తానాబాద్, ఆగస్ట్ 11(నినాదం న్యూస్):**



ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసు కను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సుల్తానా బాద్ సీఐ సుబ్బారెడ్డి,ఎస్సై శ్రావణ్ కుమార్ మా ఫియాను హెచ్చరించారు. ఆది వారం మండల కేంద్రంలోని పోలీస్స్టేషన్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇ సు క , అ క్ర మం గా తరలించడం చట్ట ప్రకారం నేర మని, అక్రమ తరలింపు నివారణకు ప్రజలంద రూ కృషి చేయాలనీ అన్నారు. మానేరు నది వ ద్ద ఇసుక తరలింపుకు ఎటువంటి అనుమతి లే దని,మానేరునది పరివాహక ప్రాంతం నుంచి అ క్రమంగా ఇసుకతరలించే వారిపై చట్ట ప్రకారం క ఠిన చర్యలుతీ సుకోవడం జరుగుతుందని హె చ్చరించారు,అలాగే అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాల యజమానులు,డ్రైవర్లు పై కేసు లు చేస్తామని సీఐ.సుబ్బారెడ్డి ,ఎస్సై శ్రావణ్ కు మార్ తెలిపారు.

## సదయ్య గౌడ్ కు ఘన సన్మానం



**సుల్తానాబాద్, ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
ఏగోలపు సదయ్య గౌడ్ ను భవన నిర్మాణ కార్మి క సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించా రు.ఆదివారం వేములవాడ భవన నిర్మాణ కార్మి క సంఘం ఆధ్వ ర్యంలో సదయ్య గౌడ్ 20 సం వత్సరాలుగా చేస్తున్న సేవలను గుర్తించి అభినం దించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ ఏ గోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తాను సంపాదించిన సంపాదనలో కొంత భాగం పేదలకు అందించి ఆదర్శంగా నిల వడంతో తమిళనాడు ఊటీ లో డాక్టరేట్ అందు కోవడం గర్వించదగ్గ విషయం అన్నారు.ఈ కా ర్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు సుంకపాక గంగారం,చంద్రగిరీ అంజి ,బండి శివ,కందూరి సత్యలింగం,ముల్కల భా స్కర్,కడపాల పరశురాం, లాల బాబు, కందూరి గణేష్, వద్దేటి రవి, కందూరి చంద్రలింగం, సుం కపాక శ్రీనివాస్, దొబ్బల కిరణ్, మేడిపల్లి రవి, ఆరింద సింటు,అరేపల్లి హరీష్, పండుగ శంకర్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# వరద ఉధృతితో కుంగిన వంతెన? పట్టింపు లేని ప్రజా ప్రతినిధులు







**మంచిర్యాల టౌన్ ఆగస్టు 11 (నినాదం న్యూస్ ):**
మంచిర్యాల పట్టణ ప్రాంతంలో గల రాళ్లవాగిపోయింది నిర్మించిన బ్రిడ్జి గత ఏడాది వరదలకు వంతెన కొంత కుంగుబాటుకు గురైంది. అప్పుడే అధికార యంత్రాంగం మరమత్తు చర్యలు చేసినట్లయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా కుంగుబాటుకు గురయ్యే ఆస్కారం ఉండేది కాదు. కానీ గత నెల జూలై మాసంలో ఏడతెరపు లేకుండా మోస్తారు వర్షాలు పడడం వలన రాళ్ల వాగు పై గల వంతెన పూర్తిగా కుంగుబాటుకు గురైంది. వంతెన కుంగడం వలన వంతెన అనుకోని ఉన్న రంగంపేట గ్రామ నివాసితులు వారితో పాటుగా ఆండాలమ్మ కాలనీ ప్రజలు రాళ్లపాగుపై గల వంతెన పై గల రహదారి గుండా మంచిర్యాల పట్టణానికి ఉపాధి నిమిత్తం వివిధ అవసరాల కోసం ప్రయాణం సాగిస్తుంటారు. వరదలతో వందన పూర్తిగా కుంగడం వలన వాహనాలు రహదారిపై ప్రయాణించే పరిస్థితి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది ప్రజలు చేసేదేమీ లేక వంతెన కుంగిన ఆ ప్రమాదం గుండానే రాకపోకలు సాగిస్తూ ప్రమాదానికి ఆస్కారిస్తున్నారు.వంతెన పూర్తిగా కుంగుబాటుకు గురై దాదాపుగా 30 రోజులు గడుస్తున్న స్థానిక ఎమ్మెల్యే వంతెన పునర్నిమాణానికి అలాగే మరమ్మతులకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. వంతెన కుంగుబాటు విషయమై మంచిర్యాల పురపాలక సంఘం కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు. పురపాలక కౌన్సిల్ చైర్ పర్సన్ సైతం పట్టింపు లేకుండా వ్యవహరించడం బాధాకరం. ఈ విషయమై పురపాలక సంఘం కమిషనర్ ని చరవని ద్వారా మా ప్రతినిధి పలుమార్లు సంప్రదించగా ఆయన స్పందించలేదు.



## గ్రామీణ ప్రాంతాల్లో వాలీబాల్ క్రీడలను బలోపేతం చేయడమే లక్ష్యం

**సుల్తానాబాద్, ఆగస్ట్ 11 (నినాదం న్యూస్):**
గ్రామీణ ప్రాంతాల్లో వాలీబాల్ క్రీడలను బలోపే తం చేయడమే లక్ష్యం అని 45ంసీనియర్ వాలీ బాల్ అసోసియేషన్ జిల్లా నూతన అధ్యక్షుడు జూపల్లి తిరుపతిరావు పిలుపునిచ్చారు.గ్రామ గ్రామాన వాలీబాల్అనే నినాదంతోగ్రామీణ యు వత లోని క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసి జాతీయ క్రీడాకారులుగా తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఆదివారం సుల్తానాబాద్ మండలం నరసయ్యపల్లె (గర్రెపల్లి)కళ్యాణ మండపంలో 45 ం సీనియర్ వాలీబాల్ అసోసియేషన్ కార్య వర్గ సమావేశం కన్న రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో అసంపల్లి శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షు డి అధ్యక్ష తన నిర్వహించారు.ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ వాలీబాల్ క్రీడా కారులు పాల్గొని పెద్ద పల్లి జిల్లా అధ్యక్షుడు గా జూపల్లి తిరుపతి రా వు,జాయింట్ సెక్రటరీగా దేవి రమణ,ఇతర కా ర్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా లో వాలీబాల్ క్రీడా కనుమరుగైందని అన్నారు. వాలీ బాల్ జాతీయ క్రీడాకారుడు కన్న రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మళ్ళీ తెరపైకి తీసుకొచ్చార ని,గ్రామ గ్రా మాన వాలీబాల్ అనే నినాదంతో వాలీబాల్ క్రీడను బలోపేతం చేస్తామని అన్నా రు.అలాగే గ్రామీణ యువత క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి,జిల్లా,రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ వాలీబాల్



క్రీడాకారులుగా తయారు చేస్తామని పేర్కొన్నారు.అదేవిధంగా మండల స్థాయి వాలీ బాల్ కార్యవర్గాన్ని ఎన్నుకొని జిల్లా,రాష్ట్రస్థాయి బలోపేతం చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని శాలువాతో ఘనంగా స త్కరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంన గర్ జిల్లా 45ం సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు లక్ష్మణ్,పంజాల శ్రీనివాస్ గౌడ్,వెంకటరమణ, సుదర్శన్ రెడ్డి,కొండపల్లి లింగన్న,నోముల సంప త్,బుచ్చిరెడ్డి,ఎండి ఆరిఫ్ తోపాటు సీనియర్ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వంజిరి రైల్వే అండర్ బ్రిడ్జిని సందర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు

**కాగజ్ నగర్ ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
కొమరం భీం జిల్లాకాగజ్ నగర్ మండలం వంజిరి గ్రామ పంచాయతీ తో కాగజ్ నగర్ పట్టణాన్ని అనుసందానించే ఒకే ఒక రహదారి వర్షాల కారణంగా రైల్వే అండర్ బ్రిడ్జి క్రింది తోవ మార్గం పూర్తిగా నీటితో నిండి పోయింది .స్థానిక వంజిరి గ్రామ ప్రజలు పలు మార్లు రాస్తారోకోలు ధర్నాలు చేసినా కూడా స్థానిక ఎమ్మెల్యే ,ప్రభుత్వ అధికారుల నుండి స్పందన కరువైందన్నారురెండు వేల కుటుంబాలు ఉన్న వంజిరి గ్రామ ప్రజలకు చిరు వ్యాపారులకు విద్యార్థినీ విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది కాగజ్ నగర్ పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న వంజిరి గ్రామమే ఈ దుస్థితి లో ఉంటే నియోజకవర్గం లోని మారుమూల ప్రాంతాల ప్రజల పరిస్థితి వర్ణణాతీతం అన్నారు.ఎమ్మెల్యే అసమర్థతే కి ఇది నిదర్శన మన్నారు. ఆయన వెంట వెంట ఆ పార్టీ నియోజక వర్గ కన్వీనర్ లెండ్గురే శ్యామ్ రావు, కో కన్వీనర్ కొండా రాంప్రసాద్, కాగజ్ నగర్ మండల కన్వీనర్ ఆవుల రాజ్ కుమార్, కో కన్వీనర్స్ ఆంబాల ఓదెలు,సలీం ,నియోజక వర్గ యూత్ కన్వీనర్



కాశిపాక రాజు,వంజిరి గ్రామ నాయకులు బాబాజీ,మలిసంఘ నాయకులు గౌత్రే గోపాల్,జాడి రవికుమార్, పిప్రే భీమ్ రావు, దుర్గం చందు, పిప్రె వినోద్, దొంగ్రే సిద్దార్థ లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేపు నిర్వహించే చలో సికింద్రాబాద్ ర్యాలీకి తరలి రావాలి

**బెల్లంపల్లి ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
30సంవత్సరాలుగా ఎబిసిడి వర్గీకరణ సాధన కోసం చేస్తున్న పోరాటానికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సుముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో మాదిగ ఉపకులాల ప్రజలు ఈనెల13న సికింద్రాబాద్ లోని జగ్జీవన్ రాం విగ్రహం వరకు నిర్వహించబోయే ర్యాలీకి అధిక సంఖ్యలో తరలి రావాలని ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య పిలుపునిచ్చారు.మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్సి వర్గీకరణ సాధన కోసం అనేక సంవత్సరాలుగా అలుపెరుగని కృషి చేసిన మందకృష్ణ మాదిగ డిల్లి నుండి సికింద్రాబాద్ రానున్న నేపథ్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు అధిక సంఖ్యలో దలిత ప్రజలందరు హాజరుకావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సి వర్గీకరణ అమలు చేసే విధంగా ఉద్యమిస్తామన్నారు.ఈ సమావేశంలో ఎమ్మార్పిఎస్ నాయకులు రాం అశోక్,గోగర్ల శేఖర్,కుష్నపల్లి



రాజలింగు,మెరుగు స్వామి,కొప్పర్తి రాజలింగు,తిరుపతి,మిట్టపల్లి మల్లయ్య,కలువల కేశవులు,కాంపెల్లి సతీష్,ఇరిగారాల ప్రశాంత్,కుష్నపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఇంటిపై జెండా ఎగుర వేయాలి

**మంచిర్యాల, ఆగస్టు 11 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట క్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టణంలోని స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు,పరిసరాలను పరిశుభ్రం చేశారు.పట్టణంలోని అంబేద్కర్,మహత్మ గాంధీ,పొట్టి శ్రీరాములు విగ్రహాలను పరిశుభ్రం చేసి విగ్రహలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు వెంకట కృష్ణ,సంతోష్ లు మాట్లాడుతు సుమారు 200సంవత్సరాల పాటు భారతదేశ ప్రజలను పట్టి పీడించిన బ్రిటిష్ వారిని తరిమికొట్టడానికి ఎంతో మంది త్యాగదనులు తమ విలువైన ప్రాణాలు బలిచ్చారని,ఆ త్యాగదనుల ఫలితమే నేడు భారతదేశ ప్రజలు 76సంవత్సరాలుగా స్వేచ్ఛాయుత స్వతంత్ర భారతదేశంలో జీవించడానికి కారణమయ్యిందని అన్నారు.అందుకే వారి విలువైన త్యాగాలను స్మరించుకునేందుకు బిజెపి అధిష్టానం పిలుపు మేరకు రాబోయే బావితరాలకు స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలు,అదేవిధంగా ప్రతి పౌరుడికి దేశం



పట్ల భక్తి,బాధ్యత,గౌరవం పెంపొందించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మద్దెర్ల శ్రీనివాస్,నర్సింగ్,కళ్యాణి,శంకర్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతిరూపం బత్తిని మొగిలయ్య

రామ కిష్టయ్య సంగన భట్ల...

బత్తిని మొగిలయ్య గౌడ్ ఓరుగల్లుకు చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు. రజాకార్లను ఎదిరించి పోరాడి అమరుడైన వీరుడు.బత్తిని మొగిలయ్య గౌడ్ వరంగల్ తూర్పు కోట నివాసి. తల్లిదండ్రులు బత్తిని చెన్నమ్మ, మల్లయ్యలు, అన్న బత్తిని రామస్వామి గౌడ్... చెన్నమ్మ, మల్లయ్య దంపతుల ఐదవ సంతానంగా ఆ కాలపు దీరుడిగా ఖిల్లా ఓరుగల్లులో పాఠాలు నేర్చుకున్నాడు. మొగిలయ్య కోట బడిలో 4వ తరగతి వరకు చదివాడు. బత్తిని మొగిలయ్య గౌడ్, బత్తిని రామస్వామి గౌడ్ లిద్దరు ఆర్యసమాజ్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారు.అన్న రామస్వామి, భూపతి కృష్ణమూర్తి, ఇతర కాంగ్రెస్ వాదులతో కలిసి కాంగ్రెస్, ఆర్యసమాజ్ సమావేశాలకు వెళ్లేవాడు, అన్నదమ్ములు అన్ని విషయాలలో తోడుగా ఉంటూ, గౌడ కుల వృత్తి అయిన తాళ్లు ఎక్కతూ వ్యవసాయం చేసేవారు. గౌడ్ ల పరిస్థితి చాల దుర్భరంగా ఉండే నాటి పరిస్థితులలో, నిజాం ప్రభువు కల్లు మీద, తాడిచెట్ల మీద పన్నులు వసూలు చేయడాన్ని, పన్నులు కట్టని గౌడులకు విధించే శిక్షలను ఆయన జీర్ణించుకునే వాడు కాదు. నిజాం పోలీసులన్నా, రజాకార్లన్నా ఆయనకు తీవ్ర వ్యతిరేకత ఉండేది.స్వతంత్ర అభిలాషను విస్తృత పరిచే దిశగా పన్నెండవ జాతీయాంధ్ర మహాసభలు 1946లో వరంగల్ లోని మడికొండలో జరిగాయి. రహస్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు జాతీయ జెండా ఎగుర వేయాలనేది సభల ఉద్దేశం. నిజాం రాష్ట్రంలో త్రివర్ణ పతాకావిష్కరణ అధికారికంగా నిషేధించ బడింది.

## స్వతంత్ర భారతదేశానికి సంబంధించి ఆసక్తికరమైన అంశాలు

### -రామకిష్టయ్య సంగనభట్ల...



భారత దేశ స్వాతంత్ర్యానికి సంబంధించి కొన్ని ఆసక్తికర అంశాలు ఇలా ఉన్నాయి. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం లభించిన రోజున ఢిల్లీకి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న బెంగాల్‌లోని నోవాఖలీలో ఉన్నారు. అక్కడ ఆయన హిందూ, ముస్లింల మధ్య మత ఘర్షణలను అడ్డుకోడానికి నిరాహారదీక్షలో నిమగ్నమై ఉన్నారు. దేశ విభజనతో ముఖ్యంగా పంజాబు, బెంగాలులలో పెద్దఎత్తున సంభవించిన వలసల వల్ల మత కలహాలు, మారణకాండలు ప్రజ్వరిల్లాయి. 1947లో కాశ్మీరు విషయమై భారత్ - పాకిస్తాన్ యు తరువాత ఇంటా, బయటా పరిస్థితి మరింత క్షీణించింది. ముస్లిములందరినీ పాకిస్తాను పంపాలనీ, కలసి బ్రతకడం అసాధ్యమనీ వాదనలు నాయకుల స్థాయిలోనే వినిపించ సాగాయి. ఈ పరిస్థితి గాంధీకి పిడుగు దెబ్బ వంటిది. దీనికి తోడు విభజన ఒప్పందం ప్రకారము పాకిస్తానుకు ఇవ్వవలసిన 55 కోట్లు రూపాయలను ఇవ్వడానికి భారత్ నిరాకరించింది. ఆ డబ్బు భారతదేశంపై యుద్ధానికి వాడ బడుతుందని పటేల్ వంటి నాయకుల అభిప్రాయం. కాని అలా కాకుంటే పాకిస్తాన్ మరింత ఆందోళన చెందుతుందనీ, దేశాల మధ్య విరోధాలు ప్రబలి మత విద్వేషాలు సరిహద్దులు దాటుతాయనీ, అంతర్యుద్ధానికి దారి తీస్తుందనీ గాంధీ అభిప్రాయం. ఈ విషయమై ఆయన ఢిల్లీలో తన చివరి ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించాడు. ఎవరెంతగా ప్రాధేయపడినా ఆయన తన దీక్ష మానలేదు. చివరకు ప్రభుత్వం దిగివచ్చి పాకిస్తానుకు డబ్బు ఇవ్వడానికి అంగీకరించింది. హిందూ, ముస్లిం, సిక్కు వర్గాల నాయకులు సఖ్యంగా ఉండటానికి కట్టుబడి ఉన్నామని ఆయనవద్ద ప్రమాణం చేశారు. అప్పుడే ఆయన నిరాహార దీక్ష విరమించారు. అయితే ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వస్తుందనే విషయం పక్కాగా తెలియగానే జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్ భాయి పటేల్ మహాత్మా గాంధీకి లేఖ రాశారు. అందులో "ఆగస్టు 15 మన మొదటి స్వాతంత్ర్య దినోత్సవం అవుతుంది. కనుక మీరు జాతిపిత. ఇందులో పాల్గొని మీ ఆశీస్సులు అందించండి" అని కోరారు. గాంధీజీ ఆ లేఖకు సమాధానం ఇస్తూ, అందులో "కలకత్తాలోని హిందూ-ముస్లింలు ఒకరి ప్రాణాలు ఒకరు తీసుకుంటున్నప్పుడు నేను సంబరాలు జరుపుకోడానికి ఎలా రాగలను. ఈ ఘర్షణలు ఆపడానికి నేను నా ప్రాణాలైనా ఇస్తా" అని పేర్కొన్నారు. జవహర్ లాల్ నెహ్రూ తన చారిత్రక ప్రసంగం 'ట్రస్ట్ విత్ డెస్టినీ'ని ఆగస్టు 14న అర్ధరాత్రి వైస్రాయ్ లాంజ్ (ప్రస్తుత రాష్ట్రపతి భవన్) నుంచి చేశారు. నెహ్రూ అప్పటికి ప్రధాన మంత్రి కాలేదు. ఆయన ప్రసంగాన్ని ప్రపంచమంతా విన్నది. కానీ, గాంధీ ఆరోజు 9 గంటలకే నిద్రపోయారు. లార్డ్ మౌంట్‌బాటన్ 1947 ఆగస్టు 15న తన ఆఫీసులో పనిచేశాడు. మధ్యాహ్నం నెహ్రూ ఆయనకు, తన మంత్రిమండలి సభ్యుల జాబితాను అందించాడు. తర్వాత ఇండియా గేట్ దగ్గర ప్రిన్సెస్ గార్డెన్‌లో ఒక బహిరంగ సభలో మాట్లాడాడు. ప్రతి స్వాతంత్ర్య దినోత్సవం రోజున భారత ప్రధాన మంత్రి ఎర్రకోటపై జెండా ఎగుర వేస్తారు. కానీ, 1947 ఆగస్టు 15న మాత్రం అలా జరగలేదు. లోక్‌సభ సెక్రటేరియట్ లోని పత్రాల ప్రకారం 1947 ఆగస్టు 16న నెహ్రూ ఎర్ర కోటపై భారత జెండాను ఎగుర వేశారు. భారత అప్పటి వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటన్ ప్రెస్ సెక్రటరీ కాంప్‌బెల్ జాన్సన్ వివరాల ప్రకారం మిత్ర దేశాల సేనల ముందు జపాన్ లొంగిపోయి, 1947 ఆగస్టుకు రెండేళ్లైన సందర్భంగా భారత దేశానికి స్వతంత్రం ఇవ్వాలని నిర్ణయించారు. ఆగస్టు 15 వరకూ భారత్, పాకిస్తాన్ మధ్య సరిహద్దు రేఖను నిర్ణయించ లేదు. దానిని ఆగస్టు 17న రాడ్‌క్లిఫ్ లైన్‌గా ప్రకటించారు. ఆగస్టు 15న భారత దేశానికి విముక్తి లభించింది. కానీ దేశానికి అప్పటివరకూ జాతీయ గీతం ఏదీ లేదు. జనగణమన గీతాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ 1911లోనే రాసి ఉంచారు. అయితే, అది 1950లో జాతీయగీతం గౌరవాన్ని పొందింది. ఆగస్టు 15న భారత్‌తో పాటు మరో మూడు దేశాలు కూడా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయి. దక్షిణకొరియా జపాన్ నుంచి 1945 ఆగస్టు 15న స్వతంత్రం పొందింది. బహరీన్‌కు 1971 ఆగస్టు 15న బ్రిటన్ నుంచి విముక్తి లభించింది. కాంగో 1960 ఆగస్టు 15న ఫ్రాన్స్ నుంచి స్వాతంత్రం పొందింది.



# గుండాయిపేటలో విష జ్వరాలు : ఇద్దరు మృతి





**సిర్పూర్,ఆగస్టు11(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలం గుండాయిపేట గ్రామంలో విష జ్వరాలతో గ్రామస్తులు అల్లాడిపోతున్నారు. గ్రామానికి చెందిన బోయర్ కాళిదాస్ (32), జాడే పూజ (16) జ్వరాలతో మృతి చెందినట్లు వారి బంధువులు తెలిపారు. బోయర్ కాళిదాసుకు జ్వరం సోకగా మొదటగా గ్రామంలో ఆర్ఎంపి వైద్యం అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల తరలించగా ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నాలుగు రోజుల తర్వాత మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన జాడే పూజ ఆసిఫాబాద్ గిరిజన సంక్షేమ పాఠశాలలో అనారోగ్యానికి గురై ఇంటికి రాగా గుండాయిపేటలో ఆర్ఎంపి వైద్యం చేశాడు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా పూజ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.

**మొక్కుబడిగా వైద్య శిబిరం...** నియోజకవర్గంలోని కౌటాల మండలం గుండాయిపేటలో గత వారం రోజులుగా జ్వరాలతో గ్రామస్తులు అల్లాడి పోతుండగా, ఇద్దరు మృతి చెందడంతో వైద్య సిబ్బంది ఆదివారం శిబిరం నిర్వహించారు. కేవలం మొక్కుబడిగా వైద్య శిబిరం నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కౌటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ వైద్యాధికారి లేరు. గ్రామాలలో ఇలాంటి విష జ్వరాలు సోకినప్పుడల్లా అధికారులు డాక్టర్ లేకుండా కేవలం ఏఎన్ఎం లతో వైద్య శిబిరం నిర్వహించి చేతులు దులుపు కుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో దాదాపు 200 మందికి పైగా జ్వరాలతో మంచాన పడి ఉన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి డాక్టర్లతో మెరుగైన వైద్యం అందించి గ్రామంలో జ్వరాలను అదుపు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ డైరెక్టర్ పర్యటన





**మంచిర్యాల టౌన్ ఆగష్టు 11 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ బి. రవీందర్ నాయక్ ఈరోజు మంచిర్యాల జిల్లాలో యూపీహెచ్ సి దీపక్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నస్పూర్‌లో సందర్శించి వైద్యులు వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిరు. ఈ కార్యక్రమంలో డా.హరీష్ రాజ్ జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి వారితో పాటుగా డా. సీతా రామరాజు, డా. అనిత, డా.ఫయాజ్, డా. సుచరిత, డా.శివ ప్రతాప్,డా.మానస ఇతర వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు విశ్వేశ్వర్ రెడ్డి సూపరండెంట్, బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి మరియు ఆరోగ్య సిబ్బంది ప్రశాంతి డిపిఎమ్ఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ వైద్యులు వైద్య సిబ్బంది వాతావరణ మార్పులతో వ్యాధులు ప్రబలుతున్నందున సమయ పాలన పాటించాలని అందుబాటులో ఉండాలని ప్రజలతో సత్సంబంధాలు పెంచుకో వాలని ప్రజలలో నమ్మకాన్ని కలిగించాలని అందరిని ప్రేమపూర్వకంగా వైద్య సేవలు అందించాలని మందులు అన్ని అందుబాటులో ఉంచుకోవాలని ప్రభావిత గ్రామాలలో ప్రాంతాలలో వైద్య శిబిరంలో ఏర్పాటు చేయాలని పంచాయతీ రాజ్ మున్సిపల్ ఐసిడిఎస్ ఇతర డిపార్టు మెంటులతో సత్సంబంధాలు పెంచుకోవాలని సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. సమయపాలన పాటిస్తూ ప్రజలలో నమ్మకం కలిగించాలని ప్రజలకు అందుతున్న వైద్య సేవలను గురించి తెలుసుకున్నారు. ల్యాబ్‌లలో పరీక్షలు ఫార్మసీ దగ్గర మందులు సూపర్వైజర్ సిబ్బంది ఆశా ఆరోగ్య కార్యకర్తలతో సమన్వయం చేస్తూ అన్ని కార్యక్రమాల్లో ముందంజలో ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా ఎలాంటి చిన్న చిన్న సమస్యలు ఉన్న జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని కోరారు.

ఈ రెండు ఆరోగ్య కేంద్రాలలో అందిస్తున్న సేవల పై డైరెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసారు. ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని దానికోసం ప్రజలతో కలిసి ఆరోగ్య కార్యక్రమాల గురించి తెలియజేయాలని ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా దోమల ద్వారా నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి పాఠశాలల్లో ఐకెపి గ్రూపులలో తెలియజేయాలని కోరారు.

## నినాదం ఎఫెక్ట్...

అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపు సీజ్ చేసిన తాహసిల్దార్...


నినాదం
తెలంగాణ ప్రాంతీయం
అధికారుల కనుసన్నల్లోనే ఇసుక దందా..?



**సుల్తానాబాద్, ఆగస్ట్ 11 (నినాదం న్యూస్):** ఆది వారం నినాదం పత్రికలో ప్రచురించిన అధికారుల కనుసన్నల్లోనే ఇసుక దందా..? అనే కథనంపై స్పందించిన తాహసిల్దార్ మధు సూదన్ రెడ్డి సుల్తా నాబాద్ మండలం కోమండ్ల పల్లె గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వచేసిన సుమా రు 25 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా అక్ర మంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




## మానేరు వంతెనకు మరమ్మతులు

### నినాదం' క్లిక్ క్లిక్'కు స్పందన




వంతెనపై జర పైలం



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 11 (నినాదం):** పెద్దపల్లి – జయశంకర్ భూపా లపల్లి జిల్లాల సరిహద్దుల్లోని మానేరు వంతెనకు ఆర్ అండ్ బి అధికారులు ఆదివారం మరమ్మతులు చేయించారు. నినాదం లో ఆదివారం 'వంతెన పై జర పైలం' శీర్షికన ప్రచురితమైన ' క్లిక్ క్లిక్'కు మంథని ఆర్ అండ్ బి అధికారులు స్పందించారు. వంతెనపై దెబ్బతిన్న రెండు చోట్ల తారుతో నింపి తాత్కాలిక మరమ్మతులు చేశారు. మరోవైపు వంతెన మరమ్మ తులతోపాటు సుందరీకరణకు రూ. 75 లక్షలతో అంచనాలు రూపొందించినట్లు ఆర్ అండ్ బి డీఈ జఫర్ తెలిపారు. ఇరువైపుల స్వాగత తోరణాలతోపాటు వంతెనకు పూర్తిస్థాయి మరమ్మత్తులు, రెయిలింగ్ తదితర పనులు చేయనున్నట్లు తెలిపారు. టెండర్లు పిలుస్తున్నామని తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**జమ్మికుంట, ఆగస్టు 11 (నినాదం న్యూస్):** నిరుపేదల కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని పేద ప్రజలకు అందకుండా అక్రమంగా కొనుగోలు చేసి ఇటు ప్రజలను అటు ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి. జమ్మికుంట మండలం బిజినెస్ షరీఫ్ గ్రామంలో ఆదివారం ఉదయం సుమారు 10:30 గంటల ప్రాంతంలో జమ్మికుంట టౌన్ పోలీస్ కానిస్టేబుల్ షణ్ముఖరావు హెూంగార్డు సతీష్‌లు బిజిగిరి షరీఫ్ గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులు తమ ద్విచక్ర వాహనంపై బియ్యం మూటలతో వెళ్తూ కనిపించగా వారిని పోలీసులు పట్టుకొని గట్టిగా నిలదీయగా రేషన్ బియ్యం కొనుగోలు చేసి అమ్ముతున్నామని వారు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన బుండారి స్వామి అనే వ్యక్తి ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందిన రేవెల్లి కుమార్‌తో కలిసి గ్రామాలలో రేషన్ బియ్యం కొనుగోలు చేసి బిజిగిరి షరీఫ్ గ్రామంలో ఒక ఖాళీ స్థలంలో నిలువ ఉంచగా పోలీసులు ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సుమారు 14 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ బియ్యాన్ని పట్టుకున్న కానిస్టేబుల్ షణ్ముఖరావు హెూంగార్డులు సతీష్ ఆనంద్‌లను ఎస్ఐ టి వివేక్ అభినందించారు.


# డీసెంట్ లుక్‌లో వాణీకపూర్



బాలీవుడ్ బ్యూటీ వాణీకపూర్ ఇన్ స్టాని హీటెక్కించడంలో తనదైన మార్క్ వేస్తుంది. ఎప్పటికప్పుడు సొగసైన ఫోటోలతో మంటలు రేపడం సొగసరి ప్రత్యేకత. అల్ట్రా మోడ్రన్ దుస్తుల్లోనూ అగ్గిరాజేస్తుంది. మార్కెట్ లో న్యూ ట్రెండ్స్ ని పరిచయం చేయడంలోనూ ముందుంటుంది. సినిమాల కన్నా అధిక ఆదాయాన్ని ఇన్ స్టా ద్వారానే సంపాదిస్తుంది. భామలందరకి కంటే వాణీ కపూర్ ఆ లిస్ట్ లో ముందు వరుసలో ఉందంటే? అతిశయోక్తి కాదు. ఎప్పటికప్పుడు వాణీలో వేడిని ఆవిష్కరిస్తూ ఇన్ స్టా ఫాలోవర్స్‌ని అంత కంతకు రెట్టింపు చేసుకుంటుంది. దీంతో ఆదాయం అంతే పెరుగుతుంది. తాజాగా అమ్మడు మరో ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా వాణీ డీసెంట్‌లో లుక్ కూల్‌గా కనిపిస్తుంది. పువ్వుల సారీపై నలుపురు రంగు రవి ధరించి ఆకర్షణీయంగా ముస్తాబైంది. నెక్‌ని క్లీన్‌గా ఉంచుతూ...చెవులకు అందమైన దిద్దులతో అలంకరించింది. సారీ ని మ్యాచ్ చేస్తూ పర్ఫెక్ట్ మ్యాకప్ తో లుక్ ఎంతో బ్యాలెన్సింగ్‌గా ఉంది. వాణీ అంటే హైట్...కలర్ గురించి చెప్పాల్సిన పనిలేదు.

కెమెరాకి ఎలాంటి భంగిమల్లో ఫోజులిచ్చినా? కెమెరా కన్ను వాటిని పట్టుకోకపోయినా? వాణీ ఐస్ మాత్రం సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతుంటాయి. కపూర్ బ్యూటీ మంచి హైట్ కావడంతో కెమెరా యాంగిల్స్ కి ఎంతో కంపర్ట్ బుల్ గా ఉంటుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్‌గా మారింది. కపూర్ బ్యూటీని అభిమానులు ఇలా చూసి చాలా రోజు లవుతుంది. దీంతో అమ్మడిపై అభిమానమంతా కామెంట్ల రూపంలోతెలియజేస్తున్నారు. ఇక అమ్మడి కెరీర్ సంగతి చూస్తే గత ఏడాది ఖాళీగానే ఉంది. ఈ ఏడాది మాత్రం ఖేల్ ఖేల్ మే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతుంది. అలాగే మరో చిత్రం రెయిడ్ -2 షూటింగ్ కూడా పూర్తి చేసింది. మరో సినిమా ఆన్ సెట్స్‌లో ఉంది.

# ఫారిన్ బ్యూటీలా మురిపిస్తోన్న సీతమ్మ!



గ్లామర్ వరల్డ్‌లో అందాల భామల మధ్య పోటీ ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. ఎవరైనా నిత్య నూతనంగా కనిపించాల్సిందే. అందులోనూ తాము సంథింగ్ స్పెషల్ అనిపించాలి. నలుగురి దారిలో వెళ్లడం కాదు. నలుగురు మన దారిలో నడిచేలా చేసినప్పుడే సక్సెస్ అవుతాం. భామల మధ్య పోటీని తట్టుకుని నిలబడాలంటే? ఎలివేషన్ పరంగా ఎంతో చేయాల్సి ఉంటుంది. ఆ విషయంలో కృతిసనన్ అలియాస్ సీతమ్మ ఏమాత్రం తగ్గదు. సక్సెస్ క్రేజ్ని తెలివిగా రెట్టింపు చేసు కుంటుంది. ఫ్యాషన్ వరల్డ్ లో తానో బ్రాండ్ అని ఇప్పటికే చాలా సందర్భాల్లో ప్రూవ్ చేసింది. డిఫరెంట్ డిజైనర్ కాస్ట్యూమ్స్ లో కృతికి పోటీ ఉంటుందా? అనిపించింది. తాజాగా అమ్మడు మరోసారి నెటి జనుల దృష్టిని ఆకర్షించే లుక్ తో వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా ఏకంగా విదేశీ మోడల్స్ నే తలపించింది. అమ్మడు కటౌట్ కి తగ్గ దుస్తులు ధరించి అచ్చంగా ఫారిన్ బ్యూటీ ఫీల్ తీసుకొచ్చింది. నడుం దగ్గర నుంచి కాళ్ల వరకూ ధరించిన పీస్..మ్యాచింగ్ టాప్ లో ధరించిన స్కిన్ టైట్ బ్లౌజ్ లో మోడ్రన్ బ్యూటీలా హైలైట్ అవుతుంది. ఇక అమ్మడి హెయిర్ స్టైల్ అయితే ఏకంగా రష్యన్ బ్యూటీనే తలపిస్తుంది. గోల్డ్ కలర్ సిల్కీ హెయిర్ స్టైల్ లో వావ్ అనిపిస్తుంది. బ్యాక్ గ్రౌండ్ ఎరుపు రంగు లొకేషన్ కృతిని మరింత ప్రకాశవంతంగా మలిచింది. కాళ్లకు హైహీల్స్ ధరించి..రెండు చేతులు చాచి వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది.

ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. కృతిని ఇలాంటి ఫోజులో అభిమానులు ఇంతవరకూ చూడలేదు. దీంతో ఆ ఫోటో సంథింగ్ స్పెషల్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇటీవలే ది క్రూతో అమ్మడు మరో సక్సెస్ ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే.

నినాదం సినిమా

### నేరుగా ఓటీటీలోకి క్రైమ్ థ్రిల్లర్

# 'రేప్ డీ' మూవీ



ఈ మధ్య కాలంలో చాలా సినిమాలు థియేటర్ కంటే ఓటీటీలోకే నేరుగా వచ్చేస్తున్నాయి. కొంతమంది వర్క్ టైం వల్ల మరికొంతమంది థియేటర్ కి వెళ్ళి చూడటం కన్నా ఇంటి దగ్గర చూడటం చాలా బెస్ట్ అని ఓటీటీలో వచ్చిన ఏ సినిమాని కూడా వదలకుండా చూస్తున్నారు. ప్రొడ్యూసర్స్ కూడా ఓటీటీ డిమాండ్ చూసి చిన్న సినిమాలు ఏమైనా ఉంటె డైరెక్ట్ ఓటీటీ లోకి రిలీజ్ చేస్తున్నారు. ఇక తాజాగా ఇదే దారిలో మరో మూవీ మన ముందుకు రాబోతుంది. విశ్వ కార్తికేయ, కారుణ్య చౌదరి హీరో హీరోయిన్లుగా టాలెంట్ కెఫె ప్రొడక్షన్ బ్యానర్ మీద దేవీ మేరెటీ నిర్మించిన చిత్రం 'రేప్ డీ'. సాధ్వి, ప్రణవి సమర్పణలో వైవీ. రమణ మూర్తి, యశ్వంత్ తోట సహ నిర్మాతలుగా తెరకెక్కిన ఈ చిత్రానికి రవి శర్మ దర్శకత్వం వహించారు. ఈ మూవీకి ప్రకాష్ వేద కథ, మాటలను అందించగా వికాస్ కురిమెల్ల సంగీతాన్ని సమకూర్చారు. క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ జానర్‌లో రేప్ డీ చిత్రం రాబోతోంది. ఈ మూవీని నేరుగా ఓటీటీలోకి రిలీజ్ చేయబోతోన్నారు. ఆగస్ట్ 10 నుంచి రెంటల్ బేస్డ్ మీద బీ సీనీ ఈటీ యాప్‌లో ఈ చిత్రం అందుబాటులో ఉంటుంది. యాన్యువల్ సబ్‌స్క్రిప్షన్‌కి 'రేప్ డీ' 100 కూపన్ కూడా ఇచ్చారు. ఇక ఈ చిత్రం ఆగస్ట్ 24 నుంచి ఇతర ఓటీటీ సంస్థలోనూ అందుబాటులోకి రానుంది. వంశీ ఆలూర్, నేహాల్ గంగావత్, రవి వర్మ అద్దూరి, అమిక్ష పవార్, వశిష్ట చౌదరి, కిరిటీ దామరాజు, అనుపమ స్వాతి తదితరలు కీలక పాత్రలు పోషిస్తుండగా.. మహేష్ కాసర్ల ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

### మాకు ఎంగేజ్‌మెంట్ అయిన 9 ఏండ్ల

# తర్వాత పెళ్లి చేసుకున్నాం: తాప్సీ



బాలీవుడ్ నటి తాప్సీ పన్ను రీసెంట్‌గా పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. డెన్మార్క్‌కు చెందిన మతియాస్ బో అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది. అయితే పెళ్లి అనంతరం తన భర్త గురించి కానీ.. తన గురించి కానీ ఎక్కడ న్యూస్ రాలేదు. తాప్సీ కూడా అతడితో ఉన్న ఫొటోలను పోస్ట్ చేయలేదు. అయితే తన తాజా చిత్రం ఫిర్ ఆయీ హసీన్ దిల్రుబా నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఆగష్టు 09న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రీసెంట్‌గా ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తన రిలేషన్‌షిప్ గురించి అడుగగా.. తాప్సీ సమాధానమిస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. తాప్సీ ఈ ఏడాది మార్చి 23న పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. అయితే తన ఎంగేజ్‌మెంట్ మాత్రం 9 ఏళ్ల క్రితమే అయినట్లు ప్రకటించింది. మతియాస్ బో ను నేను 11 ఏళ్ల ముందు కలిశాను. 1 ఇయర్ వరకు డేటింగ్‌లో ఉన్న తర్వాత మతియాస్ నాకు ప్రపోజ్ చేశాడు. అప్పు డే మేము ఎంగేజ్ మెంట్ చేసుకున్నాం అయితే ఇన్ని సంవత్సరాలు మేము విడిపోకుండా ఉన్నామంటే అది ఇద్దరి మధ్య ఉన్న ప్రేమ వల్లనే. అయితే మా ఫస్ట్ డేట్‌కి దుబాయ్ వెళ్లామని చెప్పుకొచ్చింది. ఇక తాప్సీ భర్త విషయానికి వస్తే.. మథియాస్ బో డెన్మార్క్‌కు చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు. ఇతడు 2012 సమ్మర్ ఒలింపిక్స్‌లో రజతం సాధించాడు. అలాగే 2015 యూరోపియన్ గేమ్స్‌లో బంగారు పతక విజేత, 2012 మరియు 2017లో రెండుసార్లు యూరోపియన్ ఛాంపియన్‌గా నిలిచాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741